ప్రజాహితమే మా అభిమతం
# సాక్ష్యం
తెలుగు దినపత్రిక
Telangana
హైదరాబాద్
శనివారం, 01 ఫిబ్రవరి 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.
సంపుటి: 16 | సంచిక: 31
పేజీలు: 08 | వెల: రూ.2:00
WWW.SAKSHYAM.COM



## ఫిరాయింపులపై చర్యలకు ఎంత సమయం కావాలి?

- మీ దృష్టిలో తగిన సమయం అంటే ఎంత?
- మహారాష్ట్ర తరహాలో శాసనసభ గడువు ముగిసేవరకా?'
- ఎమ్మెల్యే అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్,జనవరి31(సాక్ష్యం): తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వ్యవహారంపై సుప్రీంకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ జార్జి మైస్‌లతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది.

- మిగతా 2లో



## ఢిల్లీ ఎన్నికల ముందు ఆప్‌కు భారీ షాక్

పార్టీకి రాజీనామా చేసిన ఏడుగురు ఎమ్మెల్యేలు

న్యూఢిల్లీ,జనవరి31(సాక్ష్యం): మరో ఐదు రోజుల్లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరగనున్న వేళ దిల్లీలో కేజీవ్రాల్ కు గట్టి షాక్ తగిలింది. భాజపాతో నువ్వా నేనా అన్నట్లుగా పోటీ నెలకొన్న అత్యంత కీలక సమయంలో ఏడుగురు ఎమ్మెల్యేలు ఆమ్ ఆద్మీ పార్టీని వీడారు. పార్టీలో తమ ప్రాథమిక సభ్యత్వాలకు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు

- మిగతా 2లో

## ప్రపంచంలో మూడో ఆర్థికశక్తిగా
# భారత్

### సామాజిక, ఆర్థిక, రాజకీయ సుస్థిరతతో ఆదర్శం

- వికసిత భారత్ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం
- మూడో టర్మ్‌లో.. మూడురెట్ల వేగంతో అభివృద్ధి
- బడ్జెట్‌లో రైతులు, మహిళలు, పేదలు, యువతకు ప్రాధాన్యం
- స్వయంసమృద్ధి, స్వావలంబన దిశగా దేశం పురోగతి
- 370 ఆర్టికల్ రద్దుతో కాశ్మీర్‌లో ప్రశాంత పరిస్థితులు
- 25 కోట్ల మందిని దారిద్ర్యం నుంచి బయటకు తీసుకొచ్చాం
- 3కోట్ల మంది పేదలకు ఇల్లు నిర్మించబోతున్నాం
- కృత్రిమ మేధ రంగంలో 'భారత ఏఐ మిషన్'
- ప్రయాగ్‌రాజ్ తొక్కిసలాట ఘటన విచారకరం
- పార్లమెంట్ ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ముర్ము



న్యూఢిల్లీ,జనవరి31(సాక్ష్యం): సామాజిక, ఆర్థిక, రాజకీయ సుస్థిరతలో ఈ ప్రపంచానికి భారత్ ఆదర్శంగా నిలిచిందని, మన ముందున్న ఏకైక లక్ష్యం.. 'వికసిత్ భారత్' నిర్మాణమే..అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ప్రపంచంలోనే భారత్‌ను మూడో ఆర్థిక శక్తిగా నిలపనున్నట్లు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు. దేశాభివృద్ధి ఫలాలు అందరికీ అందాలన్నదే తమ ఉద్దేశమని చెప్పారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం సందర్భంగా

- మిగతా 2లో

## చెల్లని వేయినోటు
# కేసీఆర్

### తెలంగాణను అప్పులకుప్పగా చేసిన ఘనుడు
### పదేళ్లలో 7లక్షల కోట్లు అప్పు చేసి.. దనిక రాష్ట్రమని అబద్ధాలు
### ఫామ్‌హౌజ్ జీవితంతో ప్రజలకు సంబంధాలు తెగిపోయాయి

- ఎవరేం చేశారో లెక్కలు చెప్పడానికి నేను సిద్ధం
- అసెంబ్లీకి వస్తే లెక్కలు చెబుతా.. ఎవరేం చేశారో తేలుద్దాం
- టిక్‌టాక్ లైకులతో సంబరపడి పోతున్న కేసీఆర్
- విద్యారంగంపై ప్రత్యేక దృష్టి
- టీచర్ పోస్టులు భర్తీ చేసిన ఘనత మాదే
- యూనివర్సిటీలకు విసిలను నియమించి గాడిన పెట్టాం
- విద్యపై పెట్టుబడిని భవిష్యత్‌గా భావిస్తున్నాం
- మొగిలిగిద్ద సభలో నిప్పలు చెరిగిన సిఎం రేవంత్ రెడ్డి



రంగారెడ్డి,జనవరి31(సాక్ష్యం): ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చి, రాష్ట్రపై ఏడు లక్షల కోట్లు అప్పు పెట్టిన కెసిఆర్, చెల్లని వేయిరూపాయిల నోటు లాంటి వాడని సీఎం రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. కేసీఆర్ రద్దయిన వెయ్యి నోటు లాంటి వారు.. ఆయనకు విలువలేదు. ఫామ్‌హౌస్‌లో ఉన్న ఆయనకు ప్రజలతో సంబంధాలు తెగిపోయినట్లున్నాయి. ఇప్పుడు మెదడు కూడా సరిగా పనిచేయడం లేదని ఘాటు విమర్వలు చేశారు. ప్రజలు తిరస్కరించినా భారాస మారలేదు. రంగారెడ్డి జిల్లా మొగిలిగిద్ద లో ఏర్పాటు చేసిన ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా జరిగిన సభలో సీఎం ప్రసంగించారు. గట్టిగా కట్టె పట్టుకుని నిలబడలేడు...గంభీరంగా గమనిస్తున్నారట..ఆయన కొడుకును, అల్లుడిని అచ్చోసిన ఆంబోతుల్లా వదిలారు...అంటూ ఘాటు విమర్శలు చేశారు. రూ. 7లక్షల కోట్లు అప్పు చేసి 2023లో మాకు అప్పగించారు. గత ప్రభుత్వం రూ. 18వేల కోట్లే రుణమాఫీ చేసింది. గత ప్రభుత్వం చేసిన రుణమాఫీ వడ్డీలకే సరిపోయింది.

- మిగతా 2లో

# నేను కొడితే మామూలుగా ఉండదు

- **గట్టిగా కొట్టడం తనకు అలవాటు**
- కాంగ్రెస్ ఏడాది పాలనలోనే రాష్ట్రం దివాళా
- అప్పుడే కరెంట్ కోతలు.. నీటి సమస్యలు
- ప్రాజెక్టులను పూర్తిగా పండబెట్టారు
- గురుకులాల్లో పురుగుల అన్నం పెడుతున్నారు
- కాంగ్రెస్ వాళ్లు కనబడితే జనాలు కొట్టేలా ఉన్నారు
- నేను చెప్పినా వినకుండా కాంగ్రెస్‌కు ఓటేసి అనుభవిస్తున్నారు
- జహీరాబాద్ బిఆర్ఎస్ నేతల భేటీలో కేసీఆర్ ఘాటు వ్యాఖ్యలు



గజ్వెల్,జనవరి31(సాక్ష్యం): తాను కొడితే మామూలుగా ఉండదని.. గట్టిగా కొట్టడం తన అలవాటని బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ అన్నారు. ఈ మేరకు ఎర్రవల్లి ఫామ్‌హౌజ్‌లో బిఆర్ఎస్ నేతల సమావేశంలో బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు కీలక వ్యాఖ్యలు చేశారు. జహీరాబాద్ బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఏడాది పాలనలో ప్రజలు సంతోషంగా లేరన్నారు. గంభీరంగా, మౌనంగా ఈ ప్రభుత్వాన్ని

- మిగతా 3లో

# మందకొడిగా ఆర్థిక పరిస్థితులు


- దేశ జీడీపీ 6.3-6.8శాతంగా ఉండొచ్చని అంచనా
- ఆర్థిక పరిస్థితులు మరింత మందకొడిగా ఉండే అవకాశం
- తయారీరంగంలో మందగమనం..
- కార్పొరేట్ పెట్టుబడుల్లో తగ్గుదల

రబీపంటల దిగుబడిపైనే ఆర్థిక ఊతం ఆధారపడేలా పరిస్థితులు
పార్లమెంటు ముందుకు ఆర్థిక సర్వే

న్యూఢిల్లీ,జనవరి31(సాక్ష్యం): 2025-26 ఆర్థిక సంవత్సరానికి గానూ..దేశ జీడీపీ

- మిగతా 3లో



# సంపాదకీయం

## బడ్జెట్ అంటే.. ప్రజల నడ్డి విరచడమేనా ?

బడ్జెట్ అంటే పన్నులతో పీక్కు తినడం అన్న భావన రూఢీ అయ్యింది. ఎక్కడి నుంచి ఏ రూపంలో ఎంత వసూలు చేయవచ్చో అన్న లెక్కలు కట్టి..దానికి కొంత జోడించి...కొన్ని పనులను కొంత కేటాయింపులు చేసి చూపడమే బడ్జెట్. ఈ లెక్కల ప్రకారం వచ్చే ఆదాయానికి, చెల్లించే ఖర్చులకు లెక్కల పొంతన కుదరాలి. నిజానికి ప్రజల నుంచి పన్నుల రూపంలో వసూలు చేసిన మొత్తాన్ని దేశాన్ని నడపడానికి ఉపయోగించాలి. జీతాలు, ఆస్పత్రులు, విద్యా, రైలు, రోడ్డు తదితర అభివృద్ధి పనులకు వినియోగించాలి. అంతేగానీ ఉచితపథకాలతో దుబారా చేయరాదు. పన్నులు కూడా హేతుబద్ధంగా ఉండాలి. ప్రజల నడ్డి విరిచేలా పన్నులు ఉంటే...వారు పన్నులు కట్టలేని దుస్థితి ఏర్పడుతుంది. ఇకపోతే ప్రజలు సంపాదించు కున్న డబ్బుల్లో నేరుగా 30 శాతం ప్రభుత్వం లాగేసుకుంటుంది. ఉద్యోగుల నుంచి కూడా టిడిఎస్ ద్వారా నేరుగా లాగేసుకుంటుంది. అంటే మనం ఎంత సంపాదించినా ముందుగా 30శాతం బొక్క పెట్టుకోవాల్సిందే. అలాగే మనం పెట్టుకునే ఖర్చులకు లెక్కలు చెప్పుకోవాలి. ఇలా ఏటా మన సంపాదన నుంచి కాబూలీవాల వడ్డీలాగా చెల్లించుకోవాల్సిందే. తేడా వస్తే ప్రభుత్వం వారు దాడి చేసి, కేసులు పెట్టి వేధించే అవకాశాలు కూడా ఉన్నాయి. ఇలా మన ఆర్థిక చట్టం నిర్దేశించుకున్నాం. అందుకే ఇన్‌కమ్ ట్యాక్స్ అనగానే ఉద్యోగులు, వ్యాపారులు భయపడుతుంటారు. నిజానికి ఇలాంటి భయాలు లేని ఆదాయపు చట్టం రావాలి. పెరుగుతున్న ధరల నేపథ్యంలో వాటిని ఎలాగే కంట్రోల్ చేయడం లేదు. కనీసం పన్నుల భారం అయినా తగ్గుతుందా అంటే అదీ ఉండడం లేదు. కట్టిన డబ్బులతో అధికారంలో ఉన్న నేతలు వారి జల్సాలకు ఎక్కువగా వినయోగిస్తున్నారు. మంత్రులు, ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రి, రాష్ట్రపతి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపిలకు కూడా మనం చెల్లించే పన్నుల నుంచే జీతభత్యాలు చెల్లించాలి. ఉద్యోగులకు కూడా జీతాలు, పెన్షన్లు కూడా ఇందులో నుంచే ఇవ్వాలి. ఇవి గాకుండా దేశంలో ఏ పని చేపట్టాలన్నా ఇందులో నుంచే ఖర్చు చేయాలి. ఇవన్నీ సమతూకం పాటించేలా, లెక్కలు బేరీజు వేసుకుని బడ్జెట్ రూపొందిస్తారు. ఈ క్రమంలో దేశ ప్రజలు ఎంతగానో ఎదురుచూస్తున్న బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. శుక్రవారం రాష్ట్రపతి ప్రసంగంతో బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అయ్యాయి.ఫిబ్రవరి 1న అంటే శనివారం ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ వరసగా 8వ సారి బడ్జెట్ ప్రవేశపెట్టబోతున్నారు. ఈ సందర్భంగా ప్రతి ఏటాలాగానే పేద, మధ్యతరగతి ప్రజలు తమకు చేకూరే లబ్ది గురించి ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు. అయితే చాలా మందికి బడ్జెట్ లెక్కలు పెద్దగా అర్థం కావు. బడ్జెట్‌లో దేనికి పెంచారు..దేనికి తగ్గించారు అని చూస్తుంటారు. సిగరెట్లు, మద్యం వంటి వాటికి ఏటా పన్నుపోటు తప్పదు. ఎలక్ట్రానిక్స్ తదితర దిగుమతి వస్తువలపైనా సుంకాలు పెంచుతూనే ఉంటారు. ఇలా పత్రికల్లో వచ్చిన, లేదా టీవీల్లో వచ్చిన వార్తల ఆధారంగా ప్రజలు బడ్జెట్ గురించి బేరీజు వేసుకుంటారు. తమ జేబులకు ఎంత చిల్లు పడబోతున్నదో లేక్కలేసుకుంటారు. స్థూలంగా చెప్పాలంటే బడ్జెట్ ఇదే. కొన్ని ప్రధాన అంశాలపై దృష్టి పెట్టగలిగితే బ్జడెట్ గురించి తెలుసుకునే అవకాశం లభిస్తుంది. వాటిలోని గణాంకాలను అర్థం చేసుకోగలిగితే ఆర్థిక వ్యవస్థను ముందుకు తీసుకెళ్లేందు కు దేనిపై దృష్టి పెట్టాలో అర్థమవుతుంది. రుణాలు కాకుండా ప్రభుత్వ మొత్తం ఖర్చులు దాని ఆదాయాన్ని మించిపోయినప్పుడు ఆర్థికలోటు ఏర్పడుతుంది. అప్పులు తెచ్చి వాటిని భర్తీ చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుంటుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 2024 నుంచి మార్చి 2025 వరకూ ఉంటుంది. ఇందులో రాబడి ఎంత..ఖర్చులు ఎంత అన్నది లెక్కలు వేస్తారు.బడ్జెట్లో ఆర్థికలోటును జీడీపీలో 4.9 శాతంగా కేంద్ర ప్రభుత్వం అంచనా వేసింది. దీంతో వచ్చే ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆర్థిక లోటుపై కేంద్రం ఏం చెప్తుందోనని మార్కెట్ వర్గాలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి. అంవటే ఈ లోటు ఎలా పూర్తి చేస్తారన్నదే ఇక్కడ ప్రశ్న. అందుకు పన్నులు వేయడం వంటివి ప్రధానంగా ఉంటాయి. కేంద్ర ప్రభుత్వం తన ఆర్థిక లోటును తీర్చుకునేందుకు పలు రకాలుగా రుణాలు సేకరిస్తుంది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్రం స్థూల రుణ బడ్జెట్ రూ. 14.01 లక్షల కోట్లుగా ఉంది. కాగా, వచ్చే ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన స్థూల రుణ బ్జడెట్ గురించి మార్కెట్ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. కేంద్రం పన్నుల ద్వారా ప్రభుత్వ నిర్వహణకు అవసరమయ్యే ఆదాయం సమకూర్చుకుంటుంది. 2024-25 బ్జడెట్‌లో స్థూల పన్ను ఆదాయాన్ని రూ.38.40 లక్షల కోట్లుగా కేంద్ర ప్రభుత్వం అంచనా వేసింది. దీంట్లో ప్రత్యక్ష పన్నుల ద్వారా రూ.22.07 లక్షల కోట్లు, పరోక్ష పన్నుల ద్వారా రూ.16.33 లక్షల కోట్లు వస్తాయని అంచనా వేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మూలధన వ్యయం రూ.11.1 లక్షల కోట్లుగా కేంద్రం అంచనా వేసింది. అయితే లోక్‌సభ ఎన్నికల సందర్భంగా 2024 మొదట్లో ఖర్చులు బాగా నెమ్మదించాయి. దీనికి ఎన్నికల కోడ్ కారణమనే చెప్పొచ్చు. కాగా, 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బడ్జెట్లో మూలధన వ్యయం ప్రకటనపై ఉత్కంఠ నెలకొంది. ఈ ఏడాది కేంద్రం వివిధ పథకాలు, అభివృద్ధి పనుల కింద ఎంత ఖర్చు చేయనుందో బడ్జెట్ సమావేశాల్లో తెలియనుంది. 2024లో సాధారణ ప్రభుత్వ రుణం- జీడీపీ నిష్పత్తి 85 శాతం ఉండగా.. అందులో ఒక్క కేంద్ర ప్రభుత్వ రుణమే 57 శాతంగా ఉంది. నిర్మలా సీతారామన్ 2024-25 బడ్జెట్ ప్రసంగంలో 2026-27 నుంచి జీడీపీలో ద్రవ్యలోటు తగ్గించేందుకు నిరంతరం ప్రయత్ని స్తామని చెప్పిన విషయం తెలిసిందే. స్తు, సేవల పన్ను అంటే జీఎస్టీ 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.10.62 లక్షల కోట్లకు చేరుకుంటుందని అధికార వర్గాలు అంచనా వేశాయి. కావున 2025-26 ఆర్థిక సంవత్సరానికి జీఎస్టీ రాబడి భారీగానే ఉంటుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. భారతదేశ జీడీపీ వృద్ధి రేటును ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి 10.5 శాతంగా కేంద్రం అంచనా వేసింది. కాకపోతే వాస్తవ జీడీపీ వృద్ధి 6.4 శాతంగా ఉంటుందని ఆర్థిక పండితులు చెబుతున్నారు. అయితే జిఎస్టీ పన్నులు తలకు మించిన భారంగా ఉన్నాయి. హెల్త్ ఇన్సూరెన్స్, జనరల్ ఇన్సూరెన్స్ లాంటి వాటిపైనా 18శాతం జిఎస్టీ విధించడం వల్ల సామాన్యులు గగ్గోలు పెట్టినా కేంద్రం పట్టించుకోలేదు. మొత్తంగా పన్నుల హేతుబ్ధీకరణతో పాటు, ఖర్చులు తగ్గించుకునే ప్రయత్నం చేసినప్పుడే ప్రజలకు ఊరట కలుగుతుంది. అలాగే ధరల స్థిరీకరణకు చర్యలు కూడా అవసరం. ఈ రకమైన చర్యలు లేకుండా ఏ ప్రభుత్వం ఉన్నా ప్రజలకు ఒనగూరే ప్రయోజనం ఉండదు.

## దేశ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేలా బడ్జెట్

న్యూఢిల్లీ,జనవరి31(సాక్ష్యం): పార్లమెంటులో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టబోయే బడ్జెట్ దేశ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేలా ఉంటుందని ప్రధాని మోడీ అన్నారు. పార్లమెంటు సమావేశాలు ప్రారంభం అయిన సందర్భంగా ఉభయ సభలనుద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించారు. ఈ సమావేశాలు ప్రారంభమయ్యే ముందు పార్లమెంటు వెలుపల ప్రధాని మోడీ మీడియాతో మాట్లాడారు. 'పార్లమెంటు సమావేశాలు సజావుగా సాగేందుకు ప్రతిపక్షాలు సహకరిస్తాయని నేను భావిస్తున్నాను. మూడోసారి ఎన్డీయేకు ప్రజలు పట్టం కట్టారు. పార్లమెంటులో సంపూర్ణ బడ్జెట్ ప్రవేశపెట్టబోతున్నాం. ఈ బడ్జెట్ ప్రజల్లో కొత్త విశ్వాసం నింపుతుందని ఆశిస్తున్నాను. ఈ బడ్జెట్ వికసిత్ భారత్‌కు ఊతం ఇస్తుంది. ఇన్నేవేషన్, ఇన్‌క్లూజన్, ఇన్వెస్ట్‌మెంట్ లక్ష్యంతో దూసుకెళ్తున్నట్లు' మోడీ చెప్పారు. కొత్త విధానాలైనే ఆర్థిక ప్రగతి ఆధారపడి ఉంటుంది. ఈ సమావేశాల్లో కీలక బిల్లులను ప్రవేశపెట్టనున్నట్లు మోడీ తెలిప్పారు. ఇప్పుడు జరిగే పార్లమెంటు సమావేశాల్లో అన్ని అంశాలపై సమగ్ర చర్చ జరిపేందుకు ప్రతిపక్షాలు సహకరించాలని మోడీ విజ్ఞప్తి చేశారు. జనవరి 31 నుండి ఏప్రిల్ 4 వరకు రెండు విడతల్లో బడ్జెట్ సమావేశాలు జరగనున్నాయి. మొదటి విడత సమావేశాలు ఫిబ్రవరి 13న ముగుస్తాయి. ఈ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం 16 బిల్లులను ప్రవేశపెట్టాలని చూస్తోంది. వీటిల్లో వక్ఫ్ (సవరణ) బిల్లు, బ్యాంకింగ్ చట్టాల (సవరణ) బిల్లు, రైల్వే (సవరణ) బిల్లు, విపత్తు నిర్వహణ (సవరణ) బిల్లుతోపాటు పలు బిల్లులను ప్రభుత్వం పెట్టనుంది. బడ్జెట్ ప్రజల్లో కొత్త విశ్వాసం నింపుతుందని భరోసా ఇచ్చారు. అలాగే పదేళ్ల కాలంలో పార్లమెంట్ సెషన్‌కు ముందు ఈసారే విదేశీ జోక్యం కనిపించలేదని విపక్షాలకు చురకలు అంటించారు.

'పేదలు, సామాన్యులపై మహాలక్ష్మి కృప ఎప్పటికీ ఉండాలి. భారత శక్తిసామర్థ్యాలు మనకు విశేష గుర్తింపును ఇస్తాయి. మూడోసారి ఎన్డీయేకు ప్రజలు పట్టం కట్టారు. మూడోసారి పార్లమెంట్‌లో సంపూర్ణ బ్జడెట్ ప్రవేశపెడుతున్నాం. ఈ వార్షిక పద్దు ప్రజల్లో కొత్త విశ్వాసం నింపుతుంది. భారత్ అభివృద్ధి లక్ష్యంతో మిషన్ మోడ్‌లో ముందుకెళ్తున్నాం. ఇన్నోవేషన్, ఇన్‌క్లూజన్, ఇన్వెస్ట్‌మెంట్ లక్ష్యంతో దూసుకెళ్తున్నాం. కొత్త విధానాల పైనే ఆర్థిక ప్రగతి ఆధారపడి ఉంటుంది. పార్లమెంటులో చరిత్రాత్మక బిల్లులు ప్రవేశపెడుతున్నాం. పార్లమెంటు సమావేశాల్లో అన్ని అంశాలపై సమగ్ర చర్చ జరుగుతుందని, ఉభయ సభలు సజావుగా సాగేందుకు ప్రతిపక్షాలు సహకరిస్తాయని భావిస్తున్నాను' అని మోడీ ఆశాభావం వ్యక్తంచేశారు.

### ప్రపంచంలో మూడో ఆర్థికశక్తిగా
# భారత్

మొదటిపేజీ తరువాయి..

ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ముర్ము ప్రసంగించారు. భారత సామాజిక చేతనకు మహాకుంభమేళా నిదర్శంగా నిలుస్తోందన్నారు. దేశాభివృద్ధి కోసం వేగంగా నిర్ణయాలు తీసుకుంటున్నట్లు చెప్పారు. తమ ప్రభుత్వ మూడో టర్మ్‌లో మూడు రెట్ల వేగంతో అభివృద్ధి సాగుతోందని రాష్ట్రపతి తెలిపారు. ఆరంభంలో ప్రయాగ్‌రాజ్‌లోని మహా కుంభమేళాలో జరిగిన తొక్కిసలాట ఘటనపై రాష్ట్రపతి విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు సంతాపం ప్రకటించారు. ఇటీవలే తుదిశ్వాస విడిచిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు శ్రద్ధాంజలి ఘటించారు. 'మహా కుంభమేళా జరుగుతున్న సమయంలో పార్లమెంట్ సమావేశాలు ప్రారంభించుకుంటున్నాం. ఇటీవల గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నాం' అని రాష్ట్రపతి హర్షం వ్యక్తంచేశారు. బడ్జెట్‌లో రైతులు, మహిళలు, పేదలు, యువతకు ప్రాధాన్యం ఉంటుందని ఆమె తెలిపారు.



మూడోసారి అధికారంలోకి వచ్చిన ఎన్డీయే సర్కారు.. గత ప్రభుత్వాల పాలనతో పోలిస్తే మూడు రెట్లు వేగంతో పనిచేస్తోంది. త్వరలో ప్రపంచంలో మూడో ఆర్థికవ్యవస్థగా భారత్ మారనుందని విశ్వాసం వ్యక్తం చేశారు. పేదరిక నిర్మూలన కోసం అనేక పథకాలు అమలుచేస్తున్నాం. 25 కోట్ల మందిని దారిద్య్రం నుంచి బయటకు తీసుకొచ్చాం. అర్హులందరికీ లబ్ది చేకూరేలా సంక్షేమ పథకాలను వేగంగా అమలుచేస్తున్నాం అని అన్నారు. మధ్యతరగతి ప్రజల సొంతింటి కలను నెరవేరుస్తున్నాం. అదనంగా మూడు కోట్ల కుటుంబాలకు ఇళ్ల నిర్మాణం కోసం ప్రధానమంత్రి ఆవాస్ యోజనను పొడిగించాం అన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకం కింద.. 70 ఏళ్లు పైబడిన ఆరు కోట్ల మంది
వృద్ధులకు ఆరోగ్య బీమా అందిస్తోంది. అమృత్ భారత్, నమో భారత్ రైళ్లు ప్రవేశపెడుతున్నాం. విద్యారంగంపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారిస్తోంది. యువతకు నూతన ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాం. నూతన విద్యా విధానంతో ఆధునిక విద్యా వ్యవస్థను ఏర్పాటుచేశాం. సంస్కరణలు వేగవంతం చేశాం. ఒకే దేశం-ఒకే ఎన్నిక, వక్ఫ్ సవరణ బిల్లు అమలు దిశగా సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్నాం అని అన్నారు. దేశంలో కార్పొరేట్ సంస్థలకు మహిళలు నాయకత్వం వహిస్తున్నారు. ఒలింపిక్ పతకాలు సాధిస్తూ దేశం గర్వించేలా చేస్తున్నారు. వారి సాధికారకతకు కృషి చేస్తున్నాం. మారుమూల ప్రాంతాల్లో డిజిటల్ సేవల కల్పనలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు గొప్ప ముందడుగు. నేషనల్ రూరల్ లైవ్లీహుడ్ మిషన్ కింద 91 లక్షలకు పైగా స్వయం సహాయక బృందాలకు సాధికారికత కల్పిస్తున్నాం. 3 కోట్ల మందిని లక్‌పతీ దీదీగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నాం అన్నారు. భారత్‌ను గ్లోబల్ ఇన్నోవేషన్ పవర్‌హౌస్‌గా మార్చడమే మా లక్ష్యం. నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్‌ను ప్రారంభించాం. కృత్రిమ మేధ రంగంలో 'భారత ఏఐ మిషన్'ను మొదలుపెట్టాం. భారత్ తన సొంత మానవ సహిత అంతరిక్ష ప్రయోగం గగన్‌యాన్‌ను ప్రయోగించే రోజు ఎంతో దూరంలో లేదు. ఎంఎస్‌ఎంఈలకు క్రెడిట్ గ్యారెంటీ పథకాలు, ఇ-కామర్స్ ఎగుమతి కేంద్రాలు దేశంలో అన్ని రంగాల్లో వ్యాపారాలను ప్రోత్సహిస్తున్నాయి. సైబర్ సెక్యూరిటీలో సమర్థత కోసం నిరంతరం కృషి చేస్తున్నాం. డిజిటల్ మోసాలు, సైబర్ నేరాలు, డీప్‌ఫేక్ వంటివి సామాజిక, ఆర్థిక, దేశ భద్రతకు పెను సవాళ్లుగా మారాయి. ప్రపంచ వేదికపై డిజిటల్ టెక్నాలజీలో భారత్ కీలకపాత్ర పోషిస్తోంది. మన యూపీఐ లావాదేవీల వ్యవస్థ విజయాన్ని అభివృద్ధి చెందిన దేశాలు కూడా ప్రశంసించాయి. భారత మెట్రో నెట్‌వర్క్ 1000 కిలోమీటర్ల మైలురాయిని దాటింది. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద మెట్రో నెట్‌వర్క్‌గా నిలిచింది. ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం దేశవ్యాప్తంగా 1.75లక్షల ఆరోగ్య మందిర్‌లను ఏర్పాటుచేశాం. క్యాన్సర్ వ్యాధిగ్రస్తుల కోసం వారు ఉపయోగించే పలు ఔషధాలపై కస్టమ్ సుంకాన్ని రద్దు చేశాం. గర్భిణులు, పిల్లల వ్యాక్సినేషన్ కోసం యు-విన్ పోర్టల్‌ను ప్రారంభించాం. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసేందుకు సాగు ఉత్పత్తులకు గిట్టుబాటు ధర అందిస్తున్నాం. కచ్చితమైన వాతావరణ సమాచారాన్ని అందించేందుకు రూ.2000 కోట్లతో 'మిషన్ మౌసం'ను ప్రారంభించాం. సహకార రంగంలో అనేక ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాం అని వివరించారు. ఆర్టికల్ 370 తర్వాత జమ్మూకశ్మీర్‌లో పరిస్థితులు మెరుగయ్యాయి. సంస్కరణలు, పనితీరు, పరివర్తన అనేవి ప్రభుత్వ పాలనకు బలమైన స్తంభాలుగా మారాయన్నారు. సరిహద్దుల రక్షణ, అంతర్గత భద్రత కోసం ప్రభుత్వం చరిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంది. వామపక్ష అతివాదానికి వ్యతిరేకంగా పోరాటం చివరిదశకు చేరింది. నక్సల్స్ ప్రభావిత జిల్లాల సంఖ్య 38కు తగ్గింది. రక్షణ రంగంలో స్వావలంబన దిశగా కీలక అడుగులు వేస్తున్నాం అని రాష్ట్రపతి అన్నారు. బడ్జెట్-2025లో రైతులు, మహిళలు, పేదలు, యువతకు ప్రాధాన్యం ఇస్తున్నాం. రూ.70 వేల కోట్లతో గ్రామీణ రహదారులను అభివృద్ధి చేస్తున్నాం. దేశాభివృద్ధి ఫలాలు అందరికీ అందాలన్నదే మా లక్ష్యం. పేద, మధ్యతరగతి ప్రజలకు హోమ్ లోన్ సబ్సిడీ ఇస్తున్నాం. ఉద్యోగుల కోసం 8వ వేతన సంఘాన్ని నియమించాం. 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తెచ్చాం. వన్ నేషన్ ? వన్ ఎలక్షన్ దిశగా అడుగులు వేస్తున్నాం. ట్యాక్స్ విధానాలను సరళీకరించాం. భారత్ త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుంది. చట్ట సభల్లో మహిళలకు రిజర్వేషన్లతో గొప్ప ముందడుగు వేస్తున్నాం. 70 ఏళ్లు దాటిన 6 కోట్లమందికి ఆరోగ్య బీమా కల్పిస్తున్నాం. యువతకు ఉద్యోగాల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాం.
దేశంలో లక్షా 15 వేల మంది మహిళలు లక్‌పతీ దీదీలుగా మారారు. మూడు లక్షలమంది మహిళలను లక్‌పతీ దీదీగా మార్చాలన్నదే మా ప్రభుత్వ సంకల్పం' అని రాష్ట్రపతిముర్ము తన ప్రసంగంలో వివరించారు. రాజ్యాంగం ముందునాటి చట్టాలను సమీక్షిస్తున్నాం..ప్రస్తుత కాలానికి తగినట్లు ఆ చట్టాలను మారుస్తున్నాం. అటల్ టన్నెల్, సోన్‌మార్గ్ టన్నెల్ వంటివి నిర్మించాం. భారత మెట్రో నెట్‌వర్క్ 1000 కిలోమీటర్ల మైలురాయిని దాటింది. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద మెట్రో నెట్‌వర్క్‌గా నిలిచింది భావితరాలను దృష్టిలో పెట్టుకొని నిర్ణయాలు తీసుకుంటున్నాం. చ్చితమైన వాతావరణ సమాచారాన్ని అందించేందుకు రూ.2000 కోట్లతో మిషన్ మౌసంను ప్రారంభించాం అని వివరించారు. ఆమె ప్రసంగిస్తున్నంత సేపు ప్రధాని మోడీ సహా అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు. అంతకుముందు రాష్ట్రపతి సంప్రదాయ పద్ధతిలో పార్లమెంట్‌కు చేరుకోగానే ఉప రాష్ట్రపతి ధన్‌కడ్, స్పీకర్ ఓంబిర్లాలు స్వాగతం పలికారు.

### చెల్లని వేయినోటు
# కేసీఆర్



మొదటిపేజీ తరువాయి..

మేం అధికారంలోకి వచ్చిన 60 రోజుల్లోనే రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేశాం. రుణమాఫీ చేయలేదంటున్న కేసీఆర్ అసెంబ్లీకి వస్తే లెక్కలు చెబుతాం. ఫామ్‌హౌస్‌లో ఉండి సోది చెప్పటం కాదు.. అసెంబ్లీకి రండి.. లెక్కలు చెబుతాం. ఏ గ్రామంలో ఏ రైతుకు ఎంత రుణమాఫీ చేశామో శాసనసభలో పెడతాం. కేసీఆర్‌కు చిత్తశుద్ధి,



నిజాయతీ ఉంటే అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలి. రైతు భరోసా ఎగ్గొడతారని కేసీఆర్ చెబుతున్నారు. మీలాగా మాట తప్పే వ్యక్తిని కాదు. దళితులకు 3 ఎకరాల భూమి, దళిత ముఖ్యమంత్రి, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు అని అనేక హామీలు ఇచ్చి మాట తప్పిన చరిత్ర కేసీఆర్‌ది. పదేళ్లు పాలించి ప్రజల దగ్గరకు వెళ్తే పార్లమెంట్ ఎన్నికల్లో డిపాజిట్లు కోల్పోయారు. పాలమూరు ప్రాజెక్టులు పూర్తి చేస్తానని హామీ ఇచ్చి.. ఇక్కడి ప్రాజెక్టులను పండబెట్టారని విమర్శలు గుప్పించారు. భారాస పదేళ్లలో ఇవ్వలేని ఉద్యోగాలను ఏడాదిలో ఇచ్చాం. సోషల్ మీడియాలో నాకంటే ఎక్కువ లైక్‌లు వచ్చాయంటు న్నారు. కేంద్రమంత్రి, సీఎంగా చేసిన కేసీఆర్ సోషల్ మీడియాలో లైక్‌లు చూసి సంబరపడుతున్నారు. అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొంటే. మీరో.. నేనో తేల్చుకుందాం. ప్రజలు బాధపడుతున్నారని కేసీఆర్ అంటున్నారు. ఎవరూ బాధపడటం లేదు. రూ.2లక్షల రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఫీజు రీయింబర్స్ మెంట్, ఆరోగ్యశ్రీ రూ.10లక్షలు, రైతు భరోసా పథకాలు అమలు చేస్తున్నాం' అని సీఎం వివరించారు. తెలంగాణను ధనిక రాష్ట్రంగా మార్చినట్లు ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి, గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన నిర్ణయాలను విమర్శించారు. తెలంగాణను అప్పుల గండం నుంచి గట్టెక్కించినట్లు ధ్వజమెత్తారు. 2023లో మా వద్దకి రూ.7 లక్షల కోట్లు అప్పు చేయడంతో వచ్చిన తెలంగాణ ప్రభుత్వం, గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం రూ.18వేల కోట్ల రుణమాఫీ మాత్రమే చేసింది. ఈ రుణమాఫీ వడ్డీలకే సరిపోయింది. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 60 రోజుల్లోనే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయడం జరిగిందని అన్నారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి లెక్కలు చెబుతారని నమ్ముతుంటే, ఆయన ఫామ్‌హౌస్‌లో ఉండి సోది మాట్లాడటం కాదు, నిజం చెప్పాలి. అసెంబ్లీకి రమ్మని, రైతులకు ఎన్ని రుణమాఫీలు చేశామో అసెంబ్లీ ముందు వివరంగా చెప్పాలని అన్నారు. కేసీఆర్ కు చిత్తశుద్ధి ఉంటే, అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలి. దళితుల కోసం 3 ఎకరాల భూమి, దళిత సీఎం, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు వంటి హామీలను ఇచ్చి మాట తప్పిన చరిత్ర కేసీఆర్ కు ఉంటే, అది ప్రజల్ని మోసం చేయడమే అని రేవంత్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. పదేళ్ల పాటు పాలించిన కేసీఆర్, ప్రజల నుంచి తప్పించి పార్లమెంట్ ఎన్నికల్లో డిపాజిట్ కోల్పోయారు. పాలమూరు ప్రాజెక్టుల గురించి హామీ ఇచ్చి, స్వంత ప్రాజెక్టులలో రుణాలు చెయ్యడమే అన్యాయంగా ఉందన్నారు. అంతేకాకుండా..'అసెంబ్లీ ఎన్నికలను అడ్డ పెట్టుకుని రైతు బంధు ఎగ్గొట్టిన చరిత్ర కేసీఆర్‌ది. ఆయన ఎగ్గొట్టిన రైతు భరోసా నిధులను మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతుల ఖాతాలో వేశాం. 2014 నుంచి 2023 డిసెంబర్ వరకు కేసీఆర్ చేసిన రైతు రుణమాఫీ కేవలం రూ.18వేల కోట్లు మాత్రమే. ఇందులో మిత్తికి పోగా నికరంగా ఆయన చేసిన రుణమాఫీ కేవలం రూ.3 వేల కోట్లు మాత్రమే. కానీ మేం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 21వేల కోట్లు రుణమాఫీ చేశాం. మేం రుణమాఫీ చేయలేదంటున్న కేసీఆర్ ఫాం హౌస్ కు వచ్చినోళ్లకు చోద్యం చెప్పుడు కాదు.. అసెంబ్లీకి రా లెక్కలు చెబుతాం.. రైతుల జాబితాతో సహా మేం చేసిన రుణమాఫీ లెక్కలు చూపిస్తాం.. నీకు చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీకి రా.. నీలా ఇచ్చిన హామీలను ఎగ్గొట్టి పంగనామాలు పెట్టిన చరిత్ర నాది కాదు.. ఆయన గంభీరంగా చూస్తున్నడట.. ఎవరిని చూస్తున్నావ్? అచ్చోసిన ఆబోతుల్లా కొడుకు, అల్లుడిని ఊరిమీదకు వదిలిండు. జహంగీర్ పీర్ దర్గాకు, వేములవాడ రాజన్నకు నిధులు ఇస్తానని మోసం చేసినవ్.. పాలమూరును ఎరవేసి ఎండబెట్టిన దుర్మార్గుడు కేసీఆర్.. మాప్రభుత్వంలో రైతులకు రుణమాఫీ జరిగింది, రైతు భరోసానూ ఇస్తున్నం.. మార్చి 31 లోగా రూ.10 వేల కోట్లు రైతు భరోసా వేస్తాం.. భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబానికి ఏడాదికి రూ.12 వేలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందిస్తాం.. మొదటి ఏడాదిలోనే 55142 ఉద్యోగ నియామకాలు పూర్తి చేసిన ఘనత మా ప్రభుత్వానిది.. నీ నాయకత్వంపై నీకు నమ్మకం ఉంటే అసెంబ్లీకి రా.. కొడితే బలంగా కొట్టడం సంగతి పక్కకు పెడితే సరిగ్గా నిలబడటం నేర్చుకో.. ట్విట్టర్ లో ఈయనకు లైకులు ఎక్కువ వచ్చాయని చెప్పుకుంటుండు.. పదేళ్లు ముఖ్యమంత్రిగా చేసిన ఆయన సోషల్ మీడియాలో లైకులు వచ్చాయని చెప్పుకుంటుండు అంటే ఆయన మానసిక స్థితి ఎట్లుందో అర్థం చేసుకోండి.. కేసీఆర్ ముందు నీ కొడుకును, అల్లుడిని దారిలో పెట్టుకో.. బీసీ కులగణన, మాదిగ వర్గీకరణపై ఫిబ్రవరి మొదటి వారంలో అసెంబ్లీ పెడుతున్నాం.. పొంకనాలు కొట్టుడు కాదు.. దమ్ముంటే అసెంబ్లీకి రా మాట్లాడుకుందాం.. ఫాం హౌస్ లో ఉన్న కేసీఆర్ కు ప్రజలతో బంధం తెగిపోయింది.. కేసీఆర్ కాలం చెల్లిన వెయ్యి నోటు.. కేసీఆర్ మమ్మల్ని అభినందించడానికి నీకు మనసు రాకపోతే ఫామ్ హౌస్ లోనే పడుకో' అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలోని యూనివర్సిటీలను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, బీఆర్ఎస్ హయాంలో యూనివర్సిటీలు పునరావాస కేంద్రాలుగా మారాయని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే యూనివర్సిటీల ప్రక్షాళన చేపట్టి, వీసీలను నియమించామని ఆయన గుర్తు చేశారు. రంగారెడ్డి జిల్లాలోని మొగిలిగిద్ద ప్రభుత్వ ఉన్నత పాఠశాల 150 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా నిర్వహించిన పాఠశాల వార్షికోత్సవాలలో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొగిలిగిద్దలో నూతనంగా నిర్మించనున్న పాఠశాల భవనానికి సీఎం భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, విద్యపై ఖర్చు చేయడం అంటే... భవిష్యత్తుపై పెట్టుబడి పెట్టడం అని చెప్పారు. విద్యాశాఖను తన దగ్గర పెట్టుకుని నిత్యం పర్యవేక్షిస్తు న్నానని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాస్మోటిక్, డైట్ చార్జీలను పెంచలేదని, మేం అధికారంలోకి రాగానే విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని చార్జీలను పెంచామన్నారు. డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్ ఛార్జీలు 200 శాతం పెంచామని తెలిపారు. విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాలు పెంచడానికి 'యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ' ఏర్పాటు చేస్తామని చెప్పారు. దేశంలో 140 కోట్ల జనాభా ఉన్నప్పటికీ ఒక్క గోల్డ్ మెడల్ రాలేదని, కానీ ఉత్తర కొరియా 30 గోల్డ్ మెడల్స్ సాధించిందని పేర్కొన్నారు. అందువల్ల, మట్టిలో మాణిక్యాలను వెలికి తీయడానికి స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. క్రీడాకారులకు ఉద్యోగాలు, నగదు ప్రోత్సాహకాలు అందించబడతాయని చెప్పారు.మొగిలిగిద్ద పాఠశాల గత ప్రభుత్వ హయాంలో పట్టించుకోకపోవడాన్ని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. మొగిలిగిద్ద పాఠశాల అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించాలని అధికారులను ఆదేశించారు. 16 కోట్లు కేటాయించి, కొత్త భవనం నిర్మాణం ప్రారంభించారన్నారు. మొగిలిగిద్దలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ స్థాపన చేస్తున్నట్లు ప్రకటించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో టీచర్ పోస్టుల భర్తీ జరగలేదని, మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే 11 వేల ఉపాధ్యాయ నియామకాలు చేపట్టామని తెలిపారు. గతంలో నోటిఫికేషన్లు ఇచ్చినా, నియామక పక్రియ సంవత్సరాల తరబడి జరుగుతున్నాయని విమర్శించారు. మేము 55 రోజుల్లోనే డీఎస్సీ నియామక పక్రియను పూర్తి చేశామని చెప్పారు. ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్, ప్రొఫెసర్ హరగోపాల్, స్థానిక ఎమ్మెల్యే తదితరులు పాల్గొన్నారు.

## ఫిరాయింపులపై చర్యలకు ఎంత సమయం కావాలి?

మొదటిపేజీ తరువాయి..

హైకోర్టు నాలుగు నెలల్లో ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవాలని గత ఏడాది మార్చిలో చెప్పినా ఇంత వరకు నిర్ణయం తీసుకోలేదని కౌషిక్ రెడ్డి తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. తగిన సమయంలో స్పీకర్ నిర్ణయం తీసుకోవడం లేదని న్యాయవాది తెలిపారు. ఈ వ్యవహారంలో ఇప్పటికే ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చామని అసెంబ్లీ కార్యదర్శి తరపు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి.. కోర్టుకు చెప్పారు. నిర్ణయం తీసుకోవడానికి స్పీకర్ ఎమ్మెల్యేలకు తగిన సమయం ఇవ్వాలని గతంలో సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చిందని రోహత్గి గుర్తు చేశారు. "బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపులపై నిర్ణయం తీసుకోవడానికి... మీ దృష్టిలో తగిన సమయం అంటే ఎంత? రీజనబుల్ టైమ్ అంటే.. మహారాష్ట్ర తరహాలో శాసనసభ గడువు ముగిసేవరకా?" అంటూ తెలంగాణ స్పీకర్‌ను సుప్రీం ధర్మాసనం సూటిగా ప్రశ్నించింది. స్పీకర్‌ను అడిగి నిర్ణయం చెపుతామని సీనియర్ న్యాయవాది ముకుల్



రోహత్గి తెలిపారు. ఎంత సమయం కావాలో మీరే స్పీకర్‌ను కనుక్కొని చెప్పాలని రోహత్గికి జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం సూచించింది. తదుపరి విచారణను వచ్చే వారానికి సుప్రీం కోర్టు వాయిదా వేసింది. సుప్రీంకోర్టులో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దానం నాగేందర్ , తెల్ల వెంకటరావుపై అనర్హత వేటు వేయాలనే పిటిషన్‌పై కోర్టు విచారణ జరిపింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, వివేకానంద ఈ పిటిషన్ దాఖలు చేశారు. బీఆర్ఎస్ పై గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి కడియం, దానం నాగేందర్ , తెల్ల వెంకటరావు సహా పదిమంది ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించారు. దీనిపై జస్టిస్ బి ఆర్ గవాయి, జస్టిస్ అగస్టీన్ జార్జ్ ధర్మాసనం విచారణ జరిపింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు తెల్లం, కడియం, దానంపై స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేశారు. పార్టీ ఫిరాయింపులపై నాలుగు వారాల్లోగా స్పీకర్ నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని పిటిషన్ వేశారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలకు తెలంగాణ స్పీకర్ కనీసం నోటీసు ఇవ్వలేదని పిటిషన్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పేర్కొన్నారు.

## ఢిల్లీ ఎన్నికల ముందు ఆప్‌కు భారీ షాక్

మొదటిపేజీ తరువాయి..

ఎమ్మెల్యేలు భావనా గౌర్, మదన్‌లాల్ కేజ్రీవాల్‌పైనా, పార్టీపైన విశ్వాసం కోల్పోయినట్లు తెలిపారు. ఈ మేరకు ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌కు లేఖలు పంపారు. 'మీ పట్ల, పార్టీ పట్ల విశ్వాసం కోల్పోయాను. అందువల్లే ఈ నిర్ణయం తీసుకున్నా. దయచేసి నా రాజీనామాను ఆమోదించండి' అని భావనా గౌర్ తన లేఖలో పేర్కొన్నారు. మరోవైపు, త్రిలోక్‌పురి ఎమ్మెల్యే రోహిత్ మెహ్రాలియా, జనక్‌పురి ఎమ్మెల్యే రాజేశ్ రిషి, కస్తూర్బానగర్ ఎమ్మెల్యే మదన్‌లాల్, మెహ్రౌలి ఎమ్మెల్యే నరేశ్ యాదవ్‌తో పాటు పవన్ శర్మ (ఆదర్శ్‌నగర్) బీఎస్ జూన్ (బిజ్వాసన్) ఆప్‌నకు రాజీనామా చేశారు. అయితే, ఈసారి ఎన్నికల్లో తిరిగి పోటీ చేసేందుకు వీరెవరికీ అవకాశం రాకపోవడం గమనార్హం.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆసక్తికర మలుపు

హైదరాబాద్,జనవరి31(సాక్ష్యం): సంచలనం రేపుతున్న ఫోన్ల అక్రమ ట్యాపింగ్ కేసు దర్యాప్తు ఆసక్తికర మలుపులు తిరుగుతోంది. తప్పించుకు తిరుగుతున్న నిందితులపై ఒత్తిడి పెంచేందుకు పోలీసులు మరో ప్రయత్నం ప్రారంభించారు. ప్రొక్లెయిమ్డ్ అఫెండర్ అంటే ప్రకటిత నేరస్థుడు అస్త్రాన్ని ప్రయోగించే దిశగా కార్యాచరణను ఆరంభించారు. న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దర్యాప్తును ముందుకు సాగనీయకుండా తప్పించుకు తిరుగుతున్న స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్(ఎస్‌ఐబీ) మాజీ ఓఎస్డీ ప్రభాకర్‌రావుతోపాటు మరో కీలక నిందితుడు శ్రవణ్‌రావును ప్రకటిత నేరస్థులుగా నిర్ధారించే దిశగా కసరత్తు చేపట్టారు. గతేడాది మార్చి 10న పంజాగుట్ట ఠాణాలో కేసు నమోదైన వెంటనే విదేశాలకు పారిపోయిన వారిద్దరు విచారణను ఎదుర్కోకుండా తప్పించుకు తిరుగుతున్నారు. వారిపై రెడ్‌కార్నర్ నోటీస్ జారీ చేయించే దిశగా పోలీసులు ప్రారంభించిన పక్రియను అడ్డుకునేందుకు శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. తమ పాస్‌పోర్టులను రద్దు చేయొద్దంటూ విదేశీ వ్యవహారాల శాఖ వద్ద దరఖాస్తు చేసినట్లు తెలుస్తోంది. దర్యాప్తు ముందుకు సాగాలన్నా.. ఈ దందాలో రాజకీయ నేతల ప్రమేయంపై ఆధారాలు బహిర్గతం కావాలన్నా వారిని విచారించాల్సిన అవసరమేర్పడిందని పోలీసులు పేర్కొంటున్నారు. వారిని ఎప్పటిలోగా అరెస్ట్ చేస్తారంటూ న్యాయస్థానం ప్రశ్నించిన నేపథ్యంలో అందుబాటులో ఉన్న అన్ని మార్గాలపై పోలీసులు దృష్టి సారించారు.
విచారణకు హాజరుకాకుండా తప్పించుకుంటున్న ఎవరినైనా ప్రొక్లెయిమ్డ్ అఫెండర్లుగా గుర్తించేందుకు పోలీసులు ముందుగా న్యాయస్థానం అనుమతి పొందాలి. పోలీసులది సరైన చర్యగా న్యాయస్థానం భావిస్తే తొలుత ఒక ఉత్తర్వు జారీ చేస్తుంది. దాని ప్రతులను నిందితుడి నివాసప్రాంతంతోపాటు బహిరంగ ప్రదేశాల్లో అతికిస్తారు. కొన్ని సందర్భాల్లో దినపత్రికల్లోనూ ప్రకటన ఇస్తారు. ఆ ఉత్తర్వు వెలువరించిన 30 రోజుల్లోగా నిందితుడు న్యాయస్థానం ఎదుట హాజరు కావాలి. రాకపోతే అప్పుడు ఆ నిందితుడిని ప్రొ÷-లకెయిమ్డ్ అఫెండర్‌గా న్యాయస్థానం గుర్తిస్తుంది. అలాంటి వారిని సాధారణ పౌరులెవరైనా సరే పట్టుకొచ్చి పోలీసులకు అప్పగించొచ్చు. అలాంటి నిందితుల ఆస్తుల్ని బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 85 కింద పోలీసులు జప్తు చేసే అవకాశముంటుంది.

## నీళ్లమీద రేవంత్‌రెడ్డి నీచ రాజకీయం

### రాజకీయాలకు అతీతంగా ప్రజలకు మేలు చేయాలి
### బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత
### కేసీఆర్ పథకాలను కొనసాగించాలని డిమాండ్

హైదరాబాద్,జనవరి31(సాక్ష్యం): నీళ్ళ మీద రేవంత్ రెడ్డి ప్రభుత్వం నీచ రాజకీయం చేస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో "నీళ్లు – నిజాలు"పై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. నీటి విషయాల్లో రాజకీయం చేయడం మానేసి నిజాలు చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ బురద రాజకీయానికి గోదావరి వరదను కూడా తట్టుకొని మేడిగడ్డ బ్యారేజీ మేరునగధీరుడిలా నిలబడిందన్నారు. కేసీఆర్ పూర్తి చేసిన ప్రధాన ప్రాజెక్టుల్లో మిగిలి ఉన్న చిన్న చిన్న పనులను ప్రభుత్వం పూర్తి చేయాలన్నారు. రాజకీయాలకు అతీయంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజనీతజ్ఞతను ప్రదర్శించాలన్నారు. వైఎస్ఆర్ ప్రారంభించిన ఆరోగ్య శ్రీని కేసీఆర్ కొనసాగించారని.. కాంగ్రెస్ ప్రారంభించిన ఉపాధి హామీ పథకాన్ని బీజేపీ కొనసాగిస్తోందని గుర్తుచేశారు. అదే తరహాలో కేసీఆర్ ప్రారంభించిన పనులను సీఎం రేవంత్ రెడ్డి కొనసాగించాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మిస్ గైడెడ్ మిస్సైల్‌లా పనిచేస్తున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. "కేసీఆర్ శత్రువు అని రేవంత్ రెడ్డి అనుకుంటున్నారని.. కానీ మన జలాలను తరలిస్తున్న ఆంధ్రా పాలకులు మన శత్రువులని ఆయన గమనించాలి. ఆంధ్ర కేడర్‌లో పనిచేసిన




ఆదిత్యానాథ్ దాస్‌ను బాధ్యతల నుంచి తొలగించాలి. కృష్ణ ట్రైబ్యునల్‌లో రాష్ట్రం తరపున బలంగా వాదనలు వినిపించాలి" అని అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో అవిశ్రాంతంగా పని చేస్తేనే కోటి ఎకరాల మాగాణంగా మారిందని చెప్పుకొచ్చారు. ఎంతో మంది మేధావుల, ఇంజనీర్ల కృషి ఫలితమే అనేక ప్రాజెక్టుల నిర్మాణమన్నారు. తెలంగాణ సమగ్రాభివృద్ధిలో నీటి వనరులు ఒక ప్రధాన అంశంగా పెట్టుకొని ముందుకెళ్లామని.. కానీ ఈ ప్రభుత్వం జలవనరుల రంగాన్ని విర్మిస్తోందని మండిపడ్డారు. ఉమ్మడి రాష్ట్రంలో 60 ఏళ్లలో కేవలం 50 లక్షల ఎకరాలకు నీళ్లందించారని.. కానీ తెలంగాణ ఏర్పడిన తర్వాత పదేళ్లలో కోటి ఎకరాలకుపైగా నీళ్లందించామని వెల్లడించారు. కాలంతో పోటీ పడి ప్రపంచంలోనే అత్యద్భుతమైన కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ నిర్మించారన్నారు. కోటి 24 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేలా ప్రాజెక్టులను పూర్తి చేశామని ఎమ్మెల్సీ తెలిపారు. ఇన్నాళ్లు కాంగ్రెస్, టీడీపీలే అన్యాయం చేశాయనుకుంటే... ఇప్పుడు వాటికి బీజేపీ తోడయ్యిందని విరుచుకుపడ్డారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు వద్ద కేంద్ర బలగాలను మోహరింపజేశారని.. కేసులు వేసి ప్రాజెక్టులను అడ్డుకున్న నీచమైన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అంటూ విమర్శించారు. జలవనరుల విషయాల్లో ఇతర రాష్ట్రాల్లో పార్టీలకు అతీతంగా ఒక్కటవుతారని.. కానీ తెలంగాణ మాత్రం కాంగ్రెస్, బీజేపీ పార్టీలు రాజకీయం చేస్తున్నాయని ఆరోపించారు. కేసీఆర్ నిర్మించిన ప్రాజెక్టులు పనికిరావని దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. నీళ్లు ఇవ్వక రైతుల పొట్టకొడుతున్నారని విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రి సొంత జిల్లా, ఇరిగేషన్ శాఖ మంత్రి సొంత జిల్లాలో పంటను ఎండగొట్టారన్నారు. బీఆర్ఎస్ హయాంలోనే సీతారామ ఎత్తిపోతల పథకం పనులు దాదాపు పూర్తి అయ్యిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని ఆర్భాటంగా ప్రారంభించినా ఆ ప్రాజెక్టు ద్వారా చుక్క నీరు కూడా ఇవ్వలేదని ఎమ్మెల్సీ కవిత విమర్శలు గుప్పించారు.

## అధిక పనిగంటలో ఆరోగ్య సమస్యలు

### మానసిక రుగ్మతలకు దారితీసే ప్రమాదం
### స్పష్టం చేసిన ఆర్థిక సర్వే

న్యూఢిల్లీ,జనవరి31(సాక్ష్యం): ఉద్యోగుల పని గంటల పెంపు అంశంపై దేశ వ్యాప్తంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో ఆర్థిక సర్వే కీలక వివరాలు వెల్లడించింది. వారానికి 60 అంతకంటే ఎక్కువ గంటలు పని చేయడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశముందని తెలిపింది. ఆఫీసులో రోజుకు 12 గంటలు లేదా అంతకంటే ఎక్కువ సమయం గడుపుతున్న ఉద్యోగుల్లో మానసిక రుగ్మతలు ఏర్పడే అవకాశమున్నట్లు ఆర్థిక సర్వే పేర్కొంది. ఉద్యోగులు వారానికి 90 గంటలు పనిచేయాలని ఎల్ అండ్ టీ ఛైర్మన్ ఎస్.ఎన్.సుబ్రహ్మణ్యన్ చేసిన



వ్యాఖ్యలతో దేశ వ్యాప్తంగా 'పని గంటలపై' చర్చ మొదలైంది. పలువురు ఉద్యోగులు, పారిశ్రామిక వేత్తలు, సినీనటులు దీనిపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అక్కడికి కొన్ని రోజుల తర్వాత ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి కూడా పలుమార్లు ఇదే తరహా వ్యాఖ్యలు చేశారు. అభివృద్ధి చెందిన దేశాల సరసన భారత్ చేరాలంటే దేశ యువత వారానికి 70 గంటల చొప్పున పని చేయాలన్నారు. పారిశ్రామికవేత్తలు, టెక్ సీఈవోలు కూడా దీనిపై స్పందిస్తూ భిన్నమైన అభిప్రాయాలను వ్యక్తపర్చారు. అప్పుడప్పుడూ ఈ తరహా వాదనలు వినిపిస్తూనే ఉన్నాయి. తాజాగా ఆర్థిక సర్వే వారి వ్యాఖ్యలను తప్పుబట్టినట్లయింది.సాధారణంగా ఉత్పాదకతకు పని గంటలనే కొలమానంగా పరిగణిస్తుం టారు. అంటే ఎంత ఎక్కువ సమయం పని చేస్తే.. రిజల్ట్ అంత ఎక్కువగా వస్తుందని భావిస్తుంటారు. అయితే, డబ్ల్యూహెచ్‌వో, ఐఎల్‌ఓ సంస్థల అధ్యయనాల ప్రకారం.. వారానికి 55 నుంచి 60 పని గంటలు దాటితే సదరు ఉద్యోగి ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుంది. మానసికంగా కుంగిపోయే అవకాశముంది. ఇదే విషయాన్ని 2024–25 ఆర్థిక సర్వే కూడా స్పష్టం చేసింది. ఈ సందర్భంగా మానవుడి మెదడు, మనసుపై సపియన్ ల్యాబ్స్ సంస్థ చేసిన పరిశోధనను ఆర్థిక సర్వే ఉటంకించింది. ఎవరైతే కార్యాలయాల్లో రోజుకు 12 గంటలు లేదా అంతకంటే ఎక్కువ సమయం పని చేస్తారో వారి మానసిక స్థితి, సాధారణ సమయం పని చేసేవారి కన్నా 100 పాయింట్లు తక్కువగా ఉంటుందట. మరోవైపు ఆఫీసు వాతావరణం, సహోద్యోగులతో సత్సంబంధాలు కూడా ఉత్పాదకతను ప్రభావితం చేస్తాయని ఆర్థిక సర్వే తెలిపింది. నెలకు కనీసం రెండు, మూడు రోజులు కుటుంబ సభ్యులు, బంధువులతో గడపడం వల్ల ఉద్యోగుల్లో ఒత్తిడి, మానసిక సమస్యలు తొలగి.. మెరుగైన జీవనశైలి సాధ్యపడుతుందని ఆర్థిక సర్వే పేర్కొంది. డబ్ల్యూహెచ్‌వో వెల్లడించిన వివరాల ప్రకారం.. ప్రపంచ వ్యాప్తంగా ఉద్యోగులపై ఒత్తిడి, ఆందోళ కారణంగా భారీ నష్టం వాటిల్లే ప్రమాదాన్ని ఆర్థిక సర్వే ప్రస్తావించింది.

# నేను కొడితే మామూలుగా ఉండదు

మొదటిపేజీ తరువాయి..

చూస్తున్నానని అన్నారు. తాను ఎన్నో ప్రభుత్వాలను చూశానని.. ఇలాంటి ప్రభుత్వాన్ని మాత్రం చూడలేదన్నారు. ఏడాదిలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చిందని, కాంగ్రెస్ వాళ్లు కనబడితే జనాలు కొట్టేలా ఉన్నారన్నారు. తాను చెప్పినా ప్రజలు వినలేదని.. అత్యాశకు పోయి కాంగ్రెస్‌కు ఓటేశారన్నారు. రైతుబంధుకు రాం రాం.. దళితబంధుకు జై భీం చెబుతారని తాను ఎన్నికల సమయంలోనే చెప్పానని గుర్తు చేశారు. ఏ ప్రభుత్వం కావాలని కాంగ్రెస్ సోషల్ మీడియాలో ఓటింగ్ పెట్టారన్నారు. ఇప్పుడే మన ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వమే కావాలని ఓట్లు వేశారన్నారు. కాంగ్రెస్ పాలకులు రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళా తీయించారని ఆరోపించారు. గురుకులాల్లో చదువు అగమ్యగోచరమైందని.. పురుగుల అన్నం పెడుతున్నారని మండిపడ్డారు. తులం బంగారానికి ఆశపడి కాంగ్రెస్‌కు ఓటు వేశారన్నారు. రాబోయే రోజుల్లో విజయం మనదేనన్నారు. మన విజయం తెలంగాణ ప్రజల విజయం కావాలన్నారు. ప్రత్యక్ష పోరాటాలకు బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పోరాటం చేస్తే తప్ప ఈ ప్రభుత్వం దిగిరాదన్నారు. ఫిబ్రవరి నెలాఖరులో భారీ సభ పెడుతామని.. బీఆర్ఎస్ శ్రేణులు తరలిరావాలని కోరారు. కాంగ్రెస్ పాలనలో భూముల ధరలు అమాంతం పడిపోయాయని.. రాష్ట్రంలో ప్రాజెక్టులు అక్కడే ఆగిపోయాయని మండిపడ్డారు. సంగమేశ్వర, బసవేశ్వర, కాళేశ్వరం ప్రాజెక్టులను ఎండబెడుతున్నారంటూ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని మబ్బులు ఇప్పుడే తొలగిపోయి నిజాలు బయటకు వస్తున్నాయన్నారు. మంచేదో చెడు ఏదో ప్రజలకు తెలుస్తుందన్నారు. మాట్లాడితే ఫామ్ హౌస్.. ఫామ్ హౌస్ అని బద్నాం చేస్తున్నారన్న కేసీఆర్.. ఫామ్ హౌస్‌లో పంటలు తప్ప ఏముంటాయని ప్రశ్నించారు. ఓట్ల కోసం కాంగ్రెస్ ముస్లింలను వాడుకుంటుందన్నారు. సంగమేశ్వర, బసవేశ్వర ఎత్తిపోతల టెండర్లు ఎందుకు పిలువలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనపై అంతా అసంతృప్తే ఉందన్నారు. అన్ని వర్గాలను కాంగ్రెస్ ముంచిందన్నారు. పాలనా వైఫల్యాలను నిలదీస్తే కేసులు పెడుతున్నారని ఆరోపించారు.



ప్రాజెక్టులకు సంబంధించి ఎలాంటి పురోగతి లేదని దుయ్యబట్టారు. 'రాష్ట్రాన్ని కైలాసంలో పెద్దపాము మింగినట్లైంది. తెలంగాణకు ఇదో మంచి గుణపాఠం. కొందరు అత్యాశకు పోయి చెప్పుడు మాటలు విని మోసపోయారు. రైతు భరోసా ఇస్తారో.. లేదో. ఇచ్చినా కూడా మోసమే.. ఎన్నికల కోసమే ఇస్తారు. రాష్ట్ర ఆదాయం భారీగా పడిపోయింది. భారాస హయాంలో ఆదాయం ఏటా పెరిగితే ఇప్పుడు పడిపోయింది. రూ.13 వేల కోట్ల ఆదాయం పడిపోయిందని కాగ్ నివేదిక స్పష్టం చేసింది. పరిస్థితులు ఇంకా దారుణంగా తయారవుతాయి. మరో నాలుగు నెలల గడిస్తే జీతాలు ఇవ్వలేని పరిస్థితి వస్తుంది. భూముల ధరలు బాగా పడిపోయాయి, రియల్ ఎస్టేట్ రంగం దెబ్బతింది. గురుకులాల్లో పురుగుల అన్నం పెడుతున్నారని తల్లిదండ్రులు పిల్లల్ని తీసుకెళ్తున్నారు. మళ్లీ పాత కాంగ్రెస్ మోపైంది. విద్యుత్ కోతలు ఉన్నాయి, తాగునీరు సరిగా రావడం లేదు. సాగునీటి ప్రాజెక్టులను పండపెట్టారు. సంగమేశ్వర, బసవేశ్వర ఎత్తిపోతల పథకాల కోసం పోరాడదాం. ఇప్పుడే కరెంటు కోతలు ఉంటే.. ఏప్రిల్, మే లో ఎలా ఉంటుందో? రాజ్యం అంటే ఇలానే ఉంటుందా? ఏడాది పూర్తయింది.. ఎండగట్టాలని మన వాళ్లు అంటున్నారు. ఫిబ్రవరి నెలాఖరులో భారీ బహిరంగసభ పెట్టి ప్రభుత్వాన్ని ఎండగడదాం. నేను గంభీరంగా, మౌనంగా ఈ ప్రభుత్వాన్ని చూస్తున్నాను. కొడితే మామూలుగా కాదు.. గట్టిగా కొట్టడం నాకున్న అలవాటు. నేను ఎన్నో ప్రభుత్వాలను చూశాను కానీ, ఇలాంటి ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూడలేదు. ఏడాదిలోనే ఇంత వ్యతిరేకత కాంగ్రెస్ ప్రభుత్వంపై వచ్చింది. కాంగ్రెస్ వాళ్లు కనిపిస్తే జనాలు కొట్టేలా ఉన్నారు. ఏ ప్రభుత్వం కావాలని కాంగ్రెస్ సోషల్ మీడియాలో ఓటింగ్ పెడితే.. భారాస ప్రభుత్వం కావాలని ఓట్లు వేశారు. తెలంగాణ శక్తి ఏమిటో చూపించి కాంగ్రెస్ మెడలు వంచుదాం. ఫాం హౌస్... ఫాం హౌస్ అని అంటారు. ఇక్కడ అల్లం, ఉల్లిపాయ తప్ప ఏమున్నాయి? కాంగ్రెస్ వాళ్లు ఇక్కడకు వస్తే తలో పార ఇచ్చి తవ్వకోమందాం. కచ్చితంగా రాబోయేది మన ప్రభుత్వమే. అందులో అనుమానం ఏమీ లేదు' అని కేసీఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో హరీస్ రావు, ఎమ్మెల్యేలు సునీతా మహేందర్ రెడ్డి, కొత్త ప్రభాకర్ రెడ్డి, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మందకొడిగా ఆర్థిక పరిస్థితులు

మొదటిపేజీ తరువాయి..

6.3–6.8శాతంగా ఉండొచ్చని, ప్రైవేటు రంగ వినియోగం స్థిరంగా ఉంటుందని ఆర్థిక సర్వే అంచనా వేసింది. వచ్చే ఏడాది ఆర్థిక పరిస్థితులు మందకొడిగా ఉంటాయని అంచనా వేసింది. ఆర్థిక సర్వే ప్రకారం, 2024–25లో దేశీయ ఆర్థిక వ్యవస్థ మందకొడిగా కొనసాగే అవకాశం ఉంది. తయారీ రంగం బలహీనపడటం, కార్పొరేట్ పెట్టుబడులు తగ్గడం వృద్ధి రేటును ప్రభావితం చేస్తోంది. 2024ఆర్థిక సంవత్సరంలో భారతదేశ జీడిపి 8.2శాతంగా ఉంటే, కొత్త ఆర్థిక సంవత్సరంలో ఇది 6.4శాతం స్థాయికి తగ్గొచ్చని అంచనా వేసింది. రబీ పంట దిగుబడి బాగుంటే.. 2026 తొలి అర్ధభాగంలో ఆహార పదార్థాల ధరలు తగ్గే అవకాశం ఉంటుందని అంటున్నారు. ఖరీఫ్ పంట రావడంతో ఆహార పదార్థాల ధరలు తగ్గాయి. దీంతో 2024–25 నాలుగో త్రైమాసికంలో ఆహార ద్రవ్యోల్బణం తగ్గొచ్చని భావిస్తున్నారు. బడ్జెట్ సమావేశాల్లో భాగంగా 2024–25 ఆర్థిక సర్వేను కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ శుక్రవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. పార్లమెంట్ ఉభయ సభలనుద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగం పూర్తయిన తర్వాత ఆమె ఆర్థిక సర్వేను సభ ముందు ఉంచారు. అనంతరం స్పీకర్ ఓం బిర్లా సభను శనివారానికి వాయిదా వేశారు. ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్‌ను నిర్మలమ్మ సభకు సమర్పించనున్నారు. కేంద్ర బడ్జెట్ సమర్పణకు ముందు ఆర్థిక సర్వేను ప్రవేశపెట్టడం ఆనవాయితీగా వస్తోంది. గత సంవత్సర కాలంలో దేశ ఆర్థిక పనితీరును.. రాబోయే సంవత్సరంలో ఆర్థికంగా ఎదురయ్యే సవాళ్లను ముందుగానే అంచనా వేసి చెప్పేదే ఈ ఎకనామిక్ సర్వే. ఆర్థిక మంత్రిత్వశాఖకు చెందిన ఎకనామిక్ అఫ్లై÷ర్స్ డిపార్ట్‌మెంట్‌లోని ఎకనామిక్ డివిజన్ ఈ సర్వేను రూపొందిస్తుంది. తొలుత 1950–51 సంవత్సరం నుంచి ఆర్థిక సర్వేను బడ్జెట్‌తో పాటే ప్రవేశపెట్టేవారు. 1960




తర్వాత బడ్జెట్‌కు ఒకరోజు ముందు ప్రవేశపెట్టే సంప్రదాయం మొదలైంది. 2025–26 ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యోల్బణ భయాలు కాస్త తగ్గుముఖం పట్టొచ్చు. అయితే, భౌగోళిక రాజకీయ అనిశ్చితుల రూపంలో ఇంకా ముప్పు పొంచే ఉంది. ప్రభుత్వ మూలధనం పెరగడం, వ్యాపార అంచనాలు మెరుగుపడటంతో పెట్టుబడులు పుంజుకుంటాయని అంచనా వేస్తున్నారు. దేశీయంగా నెలకొన్న వాతావరణ పరిస్థితులు, అంతర్జాతీయంగా బలహీన డిమాండ్ నేపథ్యంలో గతేడాది తయారీ రంగం ఒత్తిడికి గురైంది. తయారీ రంగం నెమ్మదించడం, కార్పొరేట్ పెట్టుబడులు తగ్గడంతో 2024–25లో భారత వృద్ధి రేటు 6.4శాతానికి పరిమితం కావొచ్చు. గత నాలుగేళ్లలో ఇదే అత్యల్పం. 2023–24లో వృద్ధి రేటు 8.2శాతంగా ఉండగా.. 2022–23లో 7.2శాతం, 2021–22లో 8.7శాతంగా ఉంది. గత ఆర్థిక సంవత్సరంలో దేశంలో ఐపీఓ లిస్టింగ్‌లు గణనీయంగా నమోదయ్యాయి. ప్రపంచవ్యాప్తంగా ఐపీఓ లిస్టింగ్‌ల్లో మన వాటా 30శాతంగా ఉంది. 2023తో పోలిస్తే ఇది 17శాతం ఎక్కువ. గత ఐదేళ్లలో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. దీని వల్ల భారీ మౌలికవసతుల రంగాల్లో కేంద్ర మూలధన వ్యయం 2020 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 38.8శాతం పెరిగింది. 2024–25 ఆర్థిక సంవత్సరంలో 5853 కిలోమీటర్ల జాతీయ రహదారులను నిర్మాణం పూర్తి చేశారు. జల్ జీవన్ మిషన్ కింద ఇప్పటివరకు 12 కోట్లకు పైగా కుటుంబాలకు కొళాయిల ద్వారా తాగు నీరు సదుపాయం లభించింది. 2023–24లో నమోదైన 8.2శాతం వృద్ధి రేటితో పోలిస్తే గణనీయంగా తక్కువని చెప్పొచ్చు. ఆర్థిక సర్వే ప్రకారం, దేశీయ ఆర్థిక వ్యవస్థకు కొన్ని బలమైన అంశాలు కూడా ఉన్నాయి. బలమైన బాహ్య ఖాతాలు, సమతుల్య ఆర్థిక ఏకీకరణ, స్థిరమైన ప్రైవేట్ వినియోగం భారత ఆర్థిక వ్యవస్థను నిలబెడతాయని పేర్కొంది. ఆర్థిక సర్వేలో కీలక అంశాలు గమనిస్తే.. తయారీ రంగం బలహీనత, పెట్టుబడుల తగ్గుదల ప్రధాన ప్రతికూలతలుగా మారనున్నాయి. బలమైన బాహ్య ఖాతాలు, స్థిరమైన ప్రైవేట్ వినియోగం వృద్ధికి సహాయపడతాయి. ఇది ప్రస్తుతం దేశ ఆర్థిక పరిస్థితిని, ఎదురవుతున్న సవాళ్లను విశ్లేషిస్తుంది. అలాగే, సంస్కరణలు, అభివృద్ధికి సంబంధించిన మార్గదర్శకాలను అందిస్తుంది. కేంద్ర బ్జడెట్‌ను శనివారం ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టనున్నారు. పెట్టుబడి దారులు, వ్యాపార వర్గాలు, ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ బడ్జెట్‌లో ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో చూడాలి!

## పేదల బాధలను పట్టించుకోని ఆప్


### అందరికీ ఇల్లు ఉండాలన్నదే నా కల
### ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,జనవరి31(సాక్ష్యం): ప్రతి పేద కుటుంబానికి సొంతిల్లు ఉండాలన్నదే తన కల అని ప్రధాని మోడీ అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ద్వారకా ప్రాంతంలో మోడీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బహిరంగ సభలో మోడీ మాట్లాడుతూ ఆమ్ ఆద్మీ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. తనకు సొంతిల్లు లేదని.. పేదోడికి మాత్రం ఇల్లు ఉండాలన్నది తన కల అని చెప్పారు. ఢిల్లీలో పేదల కోసం కేంద్రం నిర్మించిన ఇళ్లను ఆప్ కేటాయించడం లేదని కోట్ల రూపాయలతో శీష్‌మహల్‌ను నిర్మించుకున్నవారికి పేదల బాధ అర్థంకాదని ధ్వజమెత్తారు. పేదల సొంతింటి కల నెరవేరాలంటే ఢిల్లీలో బీజేపీ ప్రభుత్వం రావాలని ఆకాంక్షించారు. తమ రాజకీయ ప్రయోజనాలు నెరవేర్చుకోవడానికి దేశ రాజధాని ఆప్‌కు ఏటీఎంలా మారిందని విమర్శించారు. ఢిల్లీలో ఉన్న మహిళలంతా బ్యాంక్ ఖాతాతో ఫోన్ నెంబర్ లింక్ చేయాలని కోరారు. బీజేపీ ప్రభుత్వం ఏర్పడగానే ఖాతాలో డబ్బు జమ అయిన సందేశాన్ని అందుకుంటారన్నారు. బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలి మంత్రివర్గ సమావేశంలో మహిళల బ్యాంక్ ఖాతాల్లో రూ.2,500 పథకంపై నిర్ణయం ఉంటుందని మోడీ స్పష్టం చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న ఎన్నికల పోరు తుది అంకానికి చేరుకుంది. మరో మూడు రోజుల్లో ప్రచారం ముగియనుంది. ఫిబ్రవరి 5న పోలింగ్ జరగనుంది. ఎన్నికల ఫలితాలు మాత్రం ఫిబ్రవరి 8న విడుదల కానున్నాయి. ప్రధానంగా ఆప్, బీజేపీ, కాంగ్రెస్ మధ్య ప్రధాన పోటీ నెలకొంది.

## ఫామ్‌హౌజ్‌లో కేసీఆర్ కుంభకర్ణ నిద్ర

### అసెంబ్లీకి రావాలంటేనే భయపడుతున్న నేత
### మంత్రి కోమటిరెడ్డి ఘాటు వ్యాఖ్యలు

హైదరాబాద్,జనవరి31(సాక్ష్యం): అసెంబ్లీకి వచ్చి ప్రజాసమస్యలపై చర్చించాల్సిన ప్రతిపక్ష నేత కేసీఆర్ ఫాంహౌస్ లో కుంభకర్ణుడిలా నిద్రపోతున్నాడని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. అసెంబ్లీకి రావాలంటే భయపడుతున్నాడంటూ.... బిచ్చగాళ్లు అవగాహన లేకుండా మాట్లాడుతుంటే సమాధానం చెప్పాల్సిన అవసరంలేదన్నారు. కాంగ్రెస్ ఎంపీలు కొట్లాడితేనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్న మంత్రి కోమటిరెడ్డి... తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ పాత్ర శూన్యమన్నారు. అప్పట్లో రాజీనామా చేయడం.. బైఎలక్షన్ నిర్వహించడం.. ఆంధ్రనేతల దగ్గర డబ్బులు తీసుకోవడం కేసీఆర్‌కు అలవాటుగా మారిందన్నారు. మ్మడి నల్గొండ జిల్లా, పాలమూరుకు నీళ్లు అందించే ఎస్ ఎల్‌బీసీ ప్రాజెక్టు లపై కక్షగట్టి కేసీఆర్ పూర్తి చేయలేదన్నారు. అందుకే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పారంటూ... ఇప్పుడు బయటకు వచ్చిన కేసీఆర్?.. దెబ్బ కొడితే లేవలేరు అంటున్నారు ... మేము తిరగబడితే కేసీఆర్, కేసీఆర్ పార్టీ ఉండదని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. కొంతమంది బీఆర్?ఎస్? నేతలు ఫోన్ టాపింగ్ కేసులో తప్పించుకొని తిరుగుతున్నారు ... అమెరికా నుంచి ఇండియాకు రావాలంటే భయపడుతున్నారని .. కేసిఆర్ కుటుంబంపై అవినీతి.. అక్రమాలపై అనేక కేసులు ఉన్నాయి . పదేళ్లలో పేదలకు ఇల్లు ఇవ్వకపోగా.. కనీసం ఎన్నికల్లో హామీ ఇచ్చిన పథకాలు అమలు చేయలేదని విమర్శించారు మంత్రి కోమటిరెడ్డి.



## రాష్ట్రంలో గులియన్ బారే సింద్రోమ్ కేసు

హైదరాబాద్,జనవరి31(సాక్ష్యం): దేశంలో గులియన్ బారే సింద్రోమ్ కలకలం సృష్టిస్తోంది. ఈ కేసులు పెరుగుతుండడం భయాందోళనలను రేకెత్తిస్తోంది రాష్ట్రంలో తొలి గులియన్ బారే సింద్రోమ్(జీబీఎస్) కేసు నమోదైంది. హైదరాబాద్‌లో జీబీఎస్ కేసును వైద్యులు గుర్తించారు. సిద్దిపేటకు చెందిన మహిళకు జీబీఎస్ లక్షణాలు ఉండడంతో హైదరాబాద్ కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. బాధిత మహిళ వెంటిలేటర్ పై చికిత్స పొందుతోంది. పొరుగు రాష్ట్రమైన మహారాష్ట్రలో ఇదివరకే దాదాపు 100కు పైగా జీబీఎస్ కేసులు నమోదు కావడం ఆందోళనకు గురి చేస్తోంది. బ్యాక్టీరియా, వైరల్ ఇన్ఫెక్షన్ కారణంగా ఇమ్యూనిటీ తక్కువగా ఉన్నవారు ఈ జీబీఎస్ బారిన పడే అవకాశాలు ఉన్నాయని వైద్యులు వెల్లడించారు. శరీరానికి సోకిన ఇన్ ఫెక్షన్ కు ప్రతిస్పందించే రోగ నిరోధక వ్యవస్థ పొరపాటున నరాలపై దాడి చేసే అరుదైన పరిస్థితే ఈ జీబీఎస్. మోడీకి ట్రంప్ తాజా ఆఫర్..! సై అంటే మీ వాళ్ల జోలికి రాం..? ఈ వ్యాధి బారిన పడిన వారికి ఒళ్లంతా తిమ్మిరిగా



మారుతుంది. కండరాలు బలహీనంగా మారిపోతాయి. డయేరియా, పొత్తికడుపులో నొప్పి, వాంతులు వంటి లక్షణాలు కనిపిస్తాయి. జలుబు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటివి కూడా కనిపిస్తాయి. కలుషిత ఆహారం, నీటి ద్వారా ఈ బ్యాక్టీరియా సోకుతుందని డాక్టర్లు చెబుతున్నారు. అయితే జీబీఎస్ అంటువ్యాధి కాదని.. ఎవరూ భయాందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేస్తున్నారు. బాధితులకు సరైన చికిత్స అందిస్తే కోలుకుంటారని చెబుతున్నారు. అయితే దీని చికిత్స చాలా ఖరీదైనదని.. రోగికి ఇచ్చే ఇమ్యునోగ్లోబిన్ ఇంజెక్షన్ ధర ఒక్కొక్కటి వేలల్లో ఉంటుందని చెబుతున్నారు. ఈ వ్యాధి బారిన పడకుండా ఉండాలంటే రోగ నిరోధక శక్తి అధికంగా ఉండాలి. ఎందుకంటే రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారికి ఈ వ్యాధి సోకే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ వ్యాధి ప్రభావం వల్ల రోగనిరోధక శక్తి పూర్తిగా దెబ్బతిని నరాల వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుంది.


**CHANGE OF NAME**

I, KASUKURTHI PUSHPA LATHA, D/o. KASUKURTHI KOTESWARA RAO, R/o. F.No.101, Gnapika Residency, Road No. 3/2, Matrusree Nagar, Miyapur. Have changed my name From BOBAADI PUSHPALATHA to KASUKURTHI PUSHPA LATHA for all purposes.

**ప్రుడెన్షియల్ షుగర్ కార్పొరేషన్ లిమిటెడ్**
CIN: L15432TG1990PLC032731
నమోదిత కార్యాలయం చిరునామా: "ఆకాష్ గంగ", ప్లాట్ నెం.144, శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్ - 500 073, తెలంగాణ రాష్ట్రం, ఇండియా

**బోర్డు సమావేశం నోటీసు**

సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 47కు అనుగుణంగా, కంపెనీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల సమావేశం సోమవారం, ఫిబ్రవరి 10, 2025 న కంపెనీ రిజిస్టర్డ్ కార్యాలయం "ఆకాష్ గంగ', ప్లాట్ నెం.144, శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్ - 500 073, తెలంగాణ రాష్ట్రం, ఇండియా వద్ద నిర్వహించబడుతుందని, అంతర్లీనంగా చట్టబద్ధమైన ఆడిటర్ల పరిమిత సమీక్ష నివేదికతో పాటు డిసెంబర్ 31, 2024తో ముగిసిన మూడవ త్రైమాసిక మరియు తొమ్మిది నెలల ఆడిట్ చేయని స్టాండ్‌అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఫైనాన్షియల్ రిజల్ట్స్ ఫలితాల ఆమోదం నిమిత్తం నోటీసు ఇవ్వబడింది. పేర్కొన్న నోటీసు కంపెనీ వెబ్‌సైట్ http://www.prudentialsugar.comలో మరియు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ BSE లిమిటెడ్ (www.bseindia.com) మరియు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ లిమిటెడ్ వెబ్‌సైట్ (www.nseindia.com)లో కూడా అందుబాటులో ఉంది.

ప్రుడెన్షియల్ షుగర్ కార్పొరేషన్ లిమిటెడ్ కోసం
సం/-
వినోద్ బైద్,
ఛైర్మన్ & డైరెక్టర్

స్థలం: హైదరాబాద్
తేది: 31/01/2025

MANAPPURAM HOME FINANCE LTD.

**మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
ఇంతకుముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ యూనిట్ 301-315, 3వ అంతస్తు, ఎ వింగ్, కనకియా వాల్ స్ట్రీట్, అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబాయి-400093, కాంటాక్ట్ నం. 022-68194000/022-66211000, బ్రాంచ్: విజయవాడ

**అమ్మకం కమ్ వేలం ప్రకటన**

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 కింద క్ర.సం. 1లో పేర్కొన్న రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులకు మేము ఈ సేల్ నోటీసును జారీ చేస్తున్నాము. ఈ తేదీ నుండి 30 రోజులలోపు క్రింద పేర్కొనబడిన బకాయిలను చెల్లించాలని కోరడం జరుగుతుంది లేనిపక్షంలో దిగువ వివరణలో పేర్కొన్న సెక్యూర్డ్ ప్రాపర్టీ సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(4) యొక్క సబ్ రూల్ 6 ఆఫ్ రూల్ 8 ప్రకారం పబ్లిక్ వేలం ద్వారా విక్రయించబడుతుంది. అలాగే పేర్కొన్న చట్టం కింద క్ర.సం. 1లో పేర్కొన్న రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులకు వేలం నోటీసు ఇవ్వడం జరిగింది.

| క్ర. సం. | లోన్ అకౌంట్ నంబర్ | రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీత/లు & గ్యారంటర్/లు పేరు | స్థిరాస్తి వివరాలు | స్వాధీనతా తేది | బకాయి మొత్తం అమౌంట్ రూ. | రిజర్వ్ ధర మరియు ఇఎండి అమౌంట్ రూ. | ప్రాపర్టీ తనిఖీ తేది | వేలం తేదీ & సమయం |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | MHL003 10003543 | బంక గోపమ్మ & బంక శంకర్‌రావు | డోర్ నం. 12/33, (ఆర్ ఎస్ నం.363/5) ఎన్.సి. కాలనీ, మొగులూరు పంచాయతీ, కంచికచర్ల మండలం, జిల్లా- కృష్ణా, అంబేద్కర్ నగర్ దగ్గర, కంచికచర్ల, పి.ఓ. మొగులూరు, కృష్ణా, ఆంధ్రప్రదేశ్, పిన్: 521180 | 30-12-2024 | 810925 | 1345410 & 336353 | 06-02-2025 | 03-03-2025 till 03:00PM |

**వేలం జరుగు ప్రదేశం:** మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్. 27-1-139, 1వ అంతస్తు, ఏలూరు రోడ్, చల్లపల్లి బంగ్లా దగ్గర, ధనలక్ష్మి బ్యాంక్ పై అంతస్తు, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520002 పిన్ - 530 016. **నిబంధనలు & షరతులు:** (1) వేలంలో పాల్గొనేందుకు, ఉద్దేశించిన బిడ్డర్లు "మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్"కు అనుకూలంగా DD ద్వారా డబ్బును డిపాజిట్ చేయాలి. (2) విజయవంతమైన బిడ్డర్ తన/ఆమెకు అనుకూలంగా నిర్ణయించబడిన సేల్‌పై తక్షణమే బిడ్ మొత్తంలో 25% చెల్లించాలి, జమ చేసిన డబ్బును మినహాయించి బ్యాలెన్స్ సేల్ ధరను సేల్ కమ్యూనికేషన్ తేదీ నుండి 15 రోజులలోపు చెల్లించాలి. (3) విజయవంతమైన బిడ్డర్ చెల్లింపులను అమలు చేయడంలో డిఫాల్ట్ అయితే లేదా ఏదైనా పద్ధతిలో విక్రయ నిబంధనలకు కట్టుబడి ఉండకపోతే, ఇప్పటికే ఉన్న మొత్తం డిపాజిట్ జప్తు చేయబడుతుంది మరియు అతను / ఆమెకు అటువంటి జప్తు చేసిన మొత్తంపై ఎటువంటి క్లెయిమ్ ఉండదు. (4) ఏదైనా కారణం చేత, పబ్లిక్ వేలం రోజున, రిజర్వ్ ధర కార్యరూపం దాల్చకపోతే, రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీత/కి ఎలాంటి తదుపరి నోటీసు ఇవ్వకుండా టెండర్/ప్రైవేట్ ఒప్పందం కోసం పిలిచే హక్కు అధీకృత అధికారికి ఉంది. గ్యారెంటర్/లు మరియు సాధారణ ప్రజలు, సంబంధిత ఆస్తిని ఆ తర్వాత అనుకూలమైన తేదీలో ఎదుర్కోవడానికి. (5) విక్రయం "ఎక్కడ ఎలా ఉన్నదో అక్కడ అలాగే" మరియు "ఏదయితే ఉందో అది" ప్రాతిపదికన, ఆసక్తి గల వ్యక్తులు ఆస్తి యొక్క టైటిల్ మరియు ప్రభుత్వం నుండి / సెమీ గవర్నమెంట్ శాఖ ఏదైనా ఉంటే, క్లెయిమ్‌లు/బకాయిల గురించి ఆస్తిని ప్రభావితం చేసే ఏదైనా వారి స్వంత స్వతంత్ర విచారణలు చేయాలి. ఈ ఆస్తులపై చెల్లించాల్సిన మరియు బకాయిలు ఏవైనా చట్టబద్ధమైన లేదా ఇతర బకాయిలు కొనుగోలుదారులు/బిడ్డర్లు మాత్రమే భరించవలసి ఉంటుంది. ఆస్తిని బదిలీ చేయడానికి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలు, బదిలీ రుసుము మొదలైన వాటితో సహా అన్ని రకాల ఖర్చులు కొనుగోలుదారు మాత్రమే భరించాలి మరియు కంపెనీ ఏ విధంగానూ బాధ్యత వహించదు. (6) అధీకృత అధికారి ఎటువంటి నోటీసు లేకుండా ఈ ప్రకటన/అమ్మకం యొక్క నిబంధనలు మరియు షరతులను జోడించడం లేదా తొలగించడం వంటి వాటికి ఎలాంటి కారణం చెప్పకుండానే అన్ని లేదా ఏవైనా బిడ్‌లను అంగీకరించడానికి లేదా తిరస్కరించడానికి లేదా వేలాన్ని వాయిదా వేయడానికి / రద్దు చేయడానికి హక్కును కలిగి ఉంటారు. (7) EMD మొత్తాన్ని చెల్లించడానికి ఉద్దేశించిన బిడ్డర్ వేలం తేదీకి ముందు కార్యాలయ సమయంలో కంపెనీ వద్ద ఉన్న ఆస్తి పత్రాల కాపీలను ధృవీకరించవచ్చు. (8) ఇది పైన వివరించిన ఆస్తిని విక్రయించే ఆఫర్ కాదని, వేలం/బిడ్డింగ్‌లో పాల్గొనడం ద్వారా కొనుగోలు చేయడానికి ఆఫర్ చేయడానికి ప్రజలకు ఆహ్వానం మాత్రమేనని దయచేసి గమనించండి.

తేది: 01/02/2025, ప్రదేశం: విజయవాడ — సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

## ఫోరమ్ ఆఫ్ ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో వారే విజేతలు



**సాక్ష్యంన్యూస్ జనవరి31(దంతాలపల్లి ప్రతినిధి జెల్ల శ్రీనివాస్)** ఫోరమ్ ఆఫ్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ మహబూబాద్ వారి ఆధ్వర్యంలో జడ్.పి.హెచ్.ఎస్ దంతాలపల్లి పాఠశాలలో మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ లు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల నుండి పదవతరగతి విద్యార్థులు పాల్గొన్నారు,ఈ సైన్స్ టాలెంట్ టెస్ట్ మండలస్థాయిలో విజేతలుగా నిలిచిన వారికి ప్రథమ,ద్వితీయ,తృతీయ స్థానాలలో ఎంపికచేసి వారికి మండల విద్యాశాఖ అధికారి ఎం శ్రీదేవి మెమొంటోలు అందజేశారు ఇందులో ప్రథమ స్థానంలో జడ్.పి.హెచ్.ఎస్ దాట్ల విద్యార్థి సిహెచ్ రాము, ద్వితీయ స్థానంలో డి ఉదయ్ కుమార్ ఎంజెపి దంతాలపల్లి తృతీయ స్థానంలో జోత్స్న జడ్.పి.హెచ్.ఎస్ దంతాలపల్లి విజేతలుగా నిలిచారు.విజేతలుగా నిలిచిన ఈ ముగ్గురు విద్యార్థులకు పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి మరియు ఫోరమ్ ఆఫ్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ దంతాలపల్లి వారు అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా విజేతలుగా నిలిచిన విద్యార్థులను జిల్లాస్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు అందజేత



**చిట్యాల జనవరి 31(సాక్ష్యం);** ఫోరం ఫర్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ (ఎఫ్ పీ ఎస్ టి) జిల్లా శాఖ ఆధ్వర్యంలో చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నాడు విద్యార్థులకు మండల స్థాయి ప్రతిభ పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన నేరడ గ్రామానికి చెందిన కే శృతి,వడ్డేపల్లి మహాలక్ష్మి,పాలకూరి అభినయశ్రీ లు విజేతలుగా నిలిచారు విజేతలకు మెమొంటోలను అందజేయడం జరిగింది అనంతరము పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ఏ పద్మజా మాట్లాడుతూ విద్యార్థులలో అంతర్లీనంగా దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి ప్రతిభ పరీక్షలు ఎంతో దోహదపడతాయన్నారు తొలిసారిగా మండల స్థాయిలో ఆన్లైన్ విధానంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పరీక్ష నిర్వహించడం అభినందనీయమని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎఫ్ పి ఎస్ టి చిట్యాల మండల కోఆర్డినేటర్ జూలకంటి బిక్షం రెడ్డి, ఫోరం బాధ్యులు ఏశమల్ల నాగయ్య,కోణం శ్రీనివాస్,బీలుకేందర్ రెడ్డి,సిహెచ్ ప్రసన్న, వెంకటరమణ,రేణుక తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రీడమ్ ఫైటర్ మృతి



**నల్గొండ సాక్ష్యం 31** నల్గొండ పట్టణ కేంద్రంలో శివాజీ నగర్ కాలనీలో నివాసం ఉంటున్న ఉపేందర్ స్వామి టీంలో ఏఎస్ఐ తల్లి గారైన సుగుణమ్మ 96 ఫ్రీడమ్ ఫైటర్ చనిపోయిన కాలం నుండి ఎలాంటి అనారోగ్య సమస్య లేకుండా బీపీ షుగర్ సంతానం ముగ్గురు కుమార్తెలు ఇద్దరు కుమారులు నేటి వరకు కూడా ఎవరితోని వారు రాత్రి 9 గంటలకు పరమాపదించారు చిన్న కుమారుడు ఉపేందర్ స్వామి నలగొండ సిటీలో ఏఎస్ఐ గా పని చేస్తున్నారు కుమారుడు హైదరాబాదులో నివాసం ఉంటున్నారు నీ పరామర్శించడానికి నల్లగొండ మహిళ పోలీస్ స్టేషన్ సీఐ కరుణాకర్ ఏఎస్ఐ రేణుక హెడ్ కానిస్టేబుల్స్ శ్రీనివాస్ షరీఫ్ ఉద్దీన్ శంకరయ్య రమేష్ తదితర పోలీస్ సిబ్బంది వారిని పరామర్శించారు. అలాగే వారిని బీసీ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మురళీధర్ స్వామి మరియు శ్రీరంగం శ్రీనివాస్ వారిని పరామర్శించారు. శ్రీరంగం మధుసూదన్ శ్రీరంగం శశికుమార్ శ్రీరంగం సాయి కుమార్ మరియు ప్రమీల సుజాత నిర్మల గీత ఇతర కుటుంబ సభ్యులు వారికి నివాళులర్పించారు.

## నూతన ఉస్మానియా హాస్పిటల్‌కు శంకుస్థాపన




*** కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి**

హైదరాబాద్ పట్టణంలోని గోషామహల్ నియోజకవర్గంలో శుక్రవారం తెలంగాణ ప్రభుత్వం వందేళ్ళ చరిత్రను తిరగరాస్తు పేదల పెద్దాసుపత్రి నయా ఉస్మానియా దావకానను గోషామహల్ లో 26 ఎకరాల విస్తీర్ణంలో,2000 పడకల సామర్థ్యంతో, అత్యాధునిక వైద్య సాంకేతికతో, కార్పొరేట్ ఆసుపత్రిని తలదన్నే కొత్త ఆసుపత్రి నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఏనుముల రేవంత్ రెడ్డి గారు, మరియు తెలంగాణ రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహ,మన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ శ్రీ పట్లోళ్ల సంజీవరెడ్డి,సహచర ఎమ్మెల్యేల బృందం తదితరులు పాల్గొన్నారు.

## మన్యం కొండ బ్రహ్మోత్సవాలకు సియంకు ఆహ్వానం





**మహబూబ్ నగర్ ప్రతినిది సాక్ష్యం జనవరి 31:** ఉమ్మడి పాలమూరు జిల్లాలో ప్రసిద్ధి చెందిన మన్యంకొండ బ్రహ్మోత్సవాల కు హాజరు కావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మన్యం కొండ దేవస్థానం పాలకమండలి చైర్మన్, సభ్యులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో శుక్రవారం కలిసి శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి బ్ర హ్మోత్సవాలకు ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సం దర్భంగా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి, బ్రహ్మో త్సవాలకు వచ్చే తేదిని ఎమ్మెల్యేతో సంప్రదించి త్వరలో ఖరారు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరు ధ్ రెడ్డి, మన్యం కొండ దేవస్థానం పాలకమండలి చైర్మన్ అలహరి మధుసూదన్ చారి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరా జ్ ఖాద్రీ, సభ్యులు పాల్గొన్నారు.

# పశు పోషకులకు బహుమతులు



**సాక్ష్యం ( పాపన్నపేట)** లక్ష్మీ నగర్ గ్రామంలో జిల్లా పశు ఘనభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో పశు సంవర్ధక శాఖ సహకారంతో ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది.ఈపశు వైద్య శిబిరంలో 21 పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్సలు,23 దూడలకు నట్టల నివారణ మందులు త్రాగించడం,11 పశువులకు సాధారణ చికిత్సలు నిర్వహించడం జరిగింది.పాడి రైతుల పశువులకు పాల పోటీలు నిర్వహించి అత్యధికంగా పాల ఉత్పత్తి సాధించిన పశువుల యజమానులకు ప్రోత్సాహకంగా బహుమతులుగా పాల సేకరణకు బకెట్స్,కాల్షియం టానిక్స్,మినరల్ మిక్సర్‌ను అందజేశారు.ఈసందర్భంగా పాపన్నపేట పశు వైద్య అధికారి డాక్టర్ సౌమ్య,కొడపాక పశువైద్యాధికారి ప్రవీణ్ మాట్లాడారు.పాడి పశువులకు గర్భకోశ వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే పశువుల ఎద లక్షణాలు గుర్తించి చుడి కట్టే విధంగా చూడాలని సూచించారు.లేగ దూడల్లో నటల నివారణ మందులు తాగించడం వల్ల లేగ దూడలు ఎదుగుతాయన్నారు. గోపాల మిత్రుల ద్వారా ఏద సూది వేయించడం వలన మేలు జాతి దూడలు జన్మిస్తాయని పశు గణాభివృద్ధి నందు నూతన సాంకేతికను తక్కువ ఖర్చుతో రైతు ముంగిట చేర్చి 90 శాతం మేలు జాతి ఆడ దూడలు పుట్టించి పాడి రైతుల ఆదాయం పెంచడానికి తక్కువ సమయంలో గ్రామాలు మేలు జాతి పశువుల అభివృద్ధి చేయడం లింగ నిర్ధారణ వీరి నాలిక వినియోగం వలన 90 శాతం కంటే మేలు జాతి ఆడ దూడలు మందలో ఆవు గేద సంఖ్య పెరిగి పోషణ మరో లాభసాటి మారుతుంది. రైతులు గేద జాతిలో ముర్రా ఆవు జాతిలో సాయివాల్యా, హెచ్ఎఫ్, జెర్సీ ఉన్నాయి. ఒక లింగ ఎదలో లింగ నిర్ధారణ కృత్రిమ గర్భదాన చేసినప్పటికీ చూలు కట్టకపోతే రైతుకు రెండు సార్లు చెల్లించిన వాట ధనం రూపాయలు 500 తిరిగి రైతు అకౌంట్లో తెలంగాణ పశుగణాభివృద్ధి సంస్థ జమ చేస్తుంది.లక్ష్మీ నగర్ గ్రామంలో పాడి రైతులు పాల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.ఈకార్యక్రమంలో జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ సతీష్ కుమార్, సలావుద్దీన్ శివాజీ సురేష్ మెదక్ జిల్లా గోపాలమిత్ర సూపర్ వైజర్ శ్రీనివాస్ రెడ్డి,గోపాల మిత్రులు సరిపోద్దిన్,బాలరాజ్ సిబ్బంది ఆడియప్పా,పాడి రైతులు పాల్గొన్నారు.

## ప్రధాన ఉపాధ్యాయులు పదవి విరమణ





**దేవరకొండ. కొమ్మపల్లి: సాక్ష్యం న్యూస్:** జనవరి 31 విద్యార్థుల జీవితాలను రూపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం - ఎమ్మెల్యే బాలు నాయక్విద్యార్థుల వ్యక్తిగత మరియు సామాజిక జీవితాలను రూపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్ అన్నారు. నేడు దేవరకొండ మండలం కొమ్మేపల్లి గిరిజన గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏకుల రఘుపతి పదవి విరమణ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, సుమారు ముప్పై నాలుగు సంవత్సరాలుగా అంకిత భావంతో పనిచేస్తూ వేలాది మంది విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో ఆయన చూపిన చొరవను అభినందించారు. అనంతరం వారికి జ్ఞాపికను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఉపాధ్యాయులు విద్యార్థుల వ్యక్తిగత ఎదుగుదల, అదే విధంగా జీవితంలో ఉన్నతమైన నిర్ణయాలు తీసుకోవడంలో గొప్పగా మార్గనిర్దేశం చేస్తారని అన్నారు.ఉపాధ్యాయుల ప్రవర్తన, విలువలు, పనితీరుతో విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలు ఏర్పరచుకోవడంలో ప్రేరేపిస్తాయని గుర్తు చేశారు. ఒక మంచి ఉపాధ్యాయుడు నిరంతరం నేర్చుకుంటాడని, జీవితాంతం విద్యకు విలువ ఇవ్వడానికి విద్యార్థులకు ఒక ఉదాహరణగా నిలుస్తాడని అన్నారు.గొప్ప ఉపాధ్యాయుడు కేవలం సబ్జెక్టులను బోధించడమే కాదు విద్యార్థుల భవిష్యత్తును నిర్మించడంలో ప్రధానపాత్ర పోషిస్తాడని అన్నారు.ఈ కార్యక్రమంలో.. గురుకుల ఆర్.సి.ఓ. బలరాం నాయక్, నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ షిరాజ్ ఖాన్, టీపీసీసీ సభ్యులు దూదిపాల వేణుందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు లోకసాని శ్రీధర్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## సెయింట్ మార్టిన్ ఇంజినీరింగ్ కళాశాలలో సివిల్ సర్వీసెస్ పైన అవగాహన సదస్సు





**హైదరాబాద్, జనవరి 30:** 21st సెంచరీ ఐఏఎస్ అకాడమీ సహకారంతో వింగ్స్ మీడియా, జి5 మీడియా గ్రూప్‌ల ఆధ్వర్యంలో కొంపల్లిలోని సెయింట్ మార్టిన్స్ ఇంజినీరింగ్ కళాశాలలో "మొదటి ప్రయత్నంలోనే సివిల్ సర్వీసెస్‌ను ఎలా ఛేదించాలి" అనే అంశంపై సెమినార్‌ను గురువారం విజయవంతంగా నిర్వహించారు.21st సెంచరీ ఐఏఎస్ అకాడమీ చైర్మన్ శ్రీ పి. కృష్ణ ప్రదీప్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ" , ఒకరి చిరునామా అవసరమైన వారికి మనం కేర్-ఆఫ్ అడ్రస్ గా నిలిచే స్థితిలో ఉండాలని", అది మనకి గౌరవాన్ని అందిస్తుందని అన్నారు .దబాంగ్ ఆఫీసర్ గా ప్రసిద్ధి చెందిన ఐఏఎస్ అధికారి అమిత్ కటారియా గురించి చెబుతూతన భార్య ఆదాయం ద్వారా తన కుటుంబాన్ని పోషిస్తూ కేవలం ఒక రూపాయిని తన జీతంగాతీసుకొని దేశం కోసం నిస్వార్థ సేవ చేస్తున్నారని , విద్యార్థులు కూడా ఇలా ప్రిపేర్ అవాలని చెప్పారు. 21st సెంచరీ ఐఏఎస్ అకాడమీ చీఫ్ మెంటర్ మరియు డైరెక్టర్ డాక్టర్ భవానీ శంకర్ మాట్లాడుతూ ఐఐటీలు మరియు ఐఐఎంల వంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు మాత్రమే సివిల్ సర్వీసెస్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించగలరనే అపోహను కొట్టిపారేశారు. 6వ తరగతి పాఠ్యాంశాల్లోని అనేక యుపిఎస్సీ ప్రశ్నలు కాన్సెప్ట్‌ల ఆధారంగానే ఉంటాయి కాబట్టి సాధారణ డిగ్రీ కళాశాలల విద్యార్థులు కూడా విజయం సాధించవచ్చని ఆయన హైలైట్ చేశారు. ఈ కార్యక్రమంలో సెయింట్ మార్టిన్ ఇంజినీరింగ్ కళాశాల గ్రూప్ డైరెక్టర్ డాక్టర్ పి. సంతోష్ కుమార్ పాత్ర ,ప్లేస్‌మెంట్ ఆఫీసర్ గార్ల రమేష్, వింగ్స్ మీడియా డైరెక్టర్ శ్రీ గిరి ప్రకాష్ , ఎడిటర్ శ్రీ గణేష్ , మేనేజర్. ప్రసాద్ -మేనేజర్ , అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవంగా సమ్మక్క- సారలమ్మ గద్దెల ప్రతిష్టాపన మహోత్సవం




దేశ గురువు సంజీవకుమార్ సిద్ధాంతి

**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో మల్లేష్ (సాక్ష్యంన్యూస్):** వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణ పరిధిలోని రాజుపేట గ్రామం వద్ద దేశ గురువు సంజీవ కుమార్ సిద్ధాంతి తన గృహం వద్ద శుక్రవారం సమ్మక్క - సారలమ్మ గద్దెలు , కాళీమాత విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా వేద పండితులు (కమ్మపల్లి) కారంపూడి క్రిష్ణమూర్తి అద్వర్యంలో శాస్త్రోత్తంగా విఘ్నేశ్వర పూజ , వనం పూజ , చండిహోమం , భైరవ హోమం , నవగ్రహ పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం సిర్రమల్ల సమ్మక్కఆలయ పూజారి చంద వీరయ్య చేతుల మీదుగా సమ్మక్క - సారలమ్మ గద్దెలు , కాళీమాత విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు.ఈకార్యక్రమానికి రాజుపేట ,గార్లగడ్డ తండా గ్రామ పెద్దలు నర్సయ్య , భుంజంగరావు ,సురేష్ ,శ్రీను ,మాజీ సర్పంచ్ లు ,మాజీ ఎంపీటీసీలు,నర్సంపేట పరిసర ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి వనదేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు.నర్సంపేట ప్రాంతంలో సమ్మక్క - సారలమ్మ దేవాలయం : నర్సంపేట -రాజుపేట వద్ధ సమ్మక్క - సారలమ్మ ఆలయ నిర్మాణకర్త ఆలయపూజారి , దేశ గురువు సంజీవ కుమార్ సిద్ధాంతి మాట్లాడుతూ..వన దేవతలైన ఆదిపరాశక్తి సమ్మక్క-సారలమ్మ దేవతలు మా పూర్వీకుల నుండి ఇంటి ఇలవేల్పుగా వెలుగొందుతుంది. మానవులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై మాపూర్వీకుల నుంచి నేర్చుకున్న సకల దోష నివారణ పూజలు అనుసరిస్తున్నట్లు తెలిపారు. ఏవరైన ఎదైనా సమస్యపై దోష నివారణకు గాను 8801803636 , 9989583007 నెంబర్ లకు ఫోన్ చేసి సంప్రదించగలరన్నారు. మేడారం ,ఖమ్మం పరిసర ప్రాంత గ్రామాలలో నూటపదికి పైగా గామ దేవతలు (బొడ్రాయి ) ప్రతిష్ట కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. ఈక్రమంలోనే కొట్లపెల్లి గ్రామం నందు బొడ్రాయి ప్రతిష్టించడం జరిగింది. నాలుగేళ్ళ క్రితం అమ్మవారి ఆజ్ఞ మేరకు కొట్లపెల్లి - ఏల్లాపూర్ వద్ద షెడ్డు ఏర్పాటు చేసి పులి ఆకారం గల రక్త సారలమ్మ విగ్రహం ప్రతిష్టించినట్లు తెలిపారు. అలా దేవుళ్ళ కార్యక్రమాలు చేపడుతున్న నాకు మీఇంటి వద్ధ దేవాలయం ఏర్పాటు చేస్తే నీకు అన్నీ విధాల సహకరిస్తానని వన దేవతలు కళలో కనించినట్లు తెలిపారు. ఈమేరకు నర్సంపేట ప్రాంత వాసులకు అందుబాటులో రాజుపేట వద్ధ సమ్మక్క -సారలమ్మ గద్దెలతో పాటు కాళీమాత విగ్రహాన్ని ప్రతిష్టించి సమ్మక్క-సారలమ్మ దేవాలయంను నిర్మించడం జరిగిందన్నారు. జిల్లా నలుమూలల నుంచి భక్తులు దేవాలయాన్ని సందర్శించుకుని వనదేవతల అనుగ్రహం పొందవచ్చునన్నారు.

## రఘునందన్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అభినవ్‌రెడ్డి

**బాధిత కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు**



**సాక్ష్యంన్యూస్ జనవరి31 (దంతాలపల్లి ప్రతినిధి జెల్ల శ్రీనివాస్):** దంతాలపల్లి మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్,సీనియర్ నాయకులు నాయిని రఘునందన్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా శుక్రవారం డోర్నకల్ నియోజక వర్గ కాంగ్రెస్ యువ నాయకుడు నూకల అభినవ్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.రఘునందన్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి,కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.వారి వెంట మండల కేంద్రానికి చెందిన సామాజిక విద్యావేత్త సేను రాజేష్,నాయకులు రాంలాల్, మార్త శ్రీనివాస్,ఆంధ్రప్రభ రిపోర్టర్ కారుపోతుల రాములు గౌడ్ తదితరులు ఉన్నారు.

## కాకతీయ విశ్వవిద్యాలయ నూతన రిజిస్ట్రార్ గా ఆచార్య వి. రామచంద్రం



**వరంగల్ - జనవరి 31 (సాక్ష్యం)** కాకతీయ విశ్వవి ద్యాలయ నూ తన రిజిస్ట్రార్ గా ఆచార్య వి. రామ చంద్రం ను నియమిస్తూ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు, అడ్మినిస్ట్రేషన్ విభాగ సహాయ రిజిస్ట్రార్ సీహెచ్. ప్రణయ కుమార్ ఉత్తర్వులు జారీచేసారు.

## కోదాడ వాసి మామిడి రామారావుకి డాక్టరేట్


**సామాజిక సేవ ,విద్య లో డాక్టరేట్ ప్రధానం**




**కోదాడ జనవరి 31(సాక్ష్యం)** కోదాడవాసి మామిడి రామారావు కి సామాజిక సేవ విద్యలో చేసిన కృషికి గుర్తింపుగా వెల్ ఎడ్యుకేషనల్ ఎండ్ పీస్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఢిల్లీలోని కానిస్ట్యూషనల్ క్లబ్ లో జరిగిన కార్యక్రమంలో డాక్టరేట్ అందించినట్లు ఆయన ఓ ప్రకటనలో శుక్రవారం తెలిపారు. కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని కొమరబండ గ్రామంలోని కుమ్మరి కులానికి చెందిన మామిడి రామారావు సామాజిక సేవ విద్యలు డాక్టరేట్ అందడంతో కుల బంధువులు, స్థానిక నాయకులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఎన్ ఏ ఎఫ్ ఈ డి డైరెక్టర్, ఎంపీ అశోక్ తాకూర్, పాల్గొన్నారని తెలిపారు.

## ఎన్‌హెచ్‌ఆర్‌సి క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్

**ములుగు ప్రతినిధి జనవరి 31** జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) తెలంగాణ రాష్ట్ర కమిటీ క్యాలెండర్ను ములుగు జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర ఆవిష్కరించారు. ఎన్ హెచ్ ఆర్ సి నేషనల్ జనరల్ సెక్రటరీ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఆదేశాల మేరకు ములుగు జిల్లా అధ్యక్షులు పెట్టేం రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి సన్నగుండ్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర మాట్లాడుతూ భారత రాజ్యాంగ చట్టాలను అనుసరించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం అభినందనీయమని అయన అన్నారు. అవినీతి, అక్రమాలకు తావులేని సమాజం కోసం జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) సంస్థ చేస్తున్న కార్యక్రమాలను కమిటీ నాయకుల ద్వారా తెలుసుకొని అభినందించారు. సామాజిక సేవలు అందిస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉండేందుకు ఎన్ హెచ్ ఆర్ సి సంస్థ ముందుకు రావడం సంతోషకరమని ఆయన అన్నారు. అనంతరం జిల్లా రవాణా శాఖ అధికారి (ఆర్టీవో) శ్రీనివాసులకు క్యాలెండర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ పోరిక రవీందర్, గోగులమూడి హరికృష్ణ, స్టేట్ సోషల్ మీడియా కో కన్వీనర్ కోడిపాక రవి, జిల్లా అధికార ప్రతినిధి కట్టయ్య యాదవ్, మల్లంపల్లి, ములుగు వెంకటాపూర్, గోవిందరావుపేట, కన్నాయిగూడెం మండలాల అధ్యక్షులు గట్ల రవి, రాము, ఎనబోతుల రాజు, కొండి రమేష్, చునార్కని శ్యామ్, ములుగు పట్టణ అధ్యక్షులు ఉప్పుల కోమల, ములుగు మండల ఉపాధ్యక్షులు బుద్దె మల్లయ్య, వెంకటాపూర్ మండల ప్రధాన కార్యదర్శి వెలిశోజు లత ప్రేమ్ సాగర్, ములుగు పట్టణ ప్రధాన కార్యదర్శి జలుగుల జనార్దన్ తదితరులు పాల్గొని జిల్లా కేంద్రం లో ఘనంగా క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు.



# పిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే..!



పెరిగే పిల్లలకు పోషకాహారం తప్పనిసరి. శారీరక ఎదుగుదలతోపాటు పిల్లల మానసిక వికాసానికి నిపుణులు సూచిస్తున్న ఆహార పదార్థాలు ఇవే...పిల్లలు బడికి వెళ్లే ముందు ఉడికించిన గుడ్డు తినిపించాలి. కేరట్, బీట్‌రూట్ ముక్కలు జత చేసిన ఆమ్లెట్ కూడా మంచిదే. దీనివల్ల శరీర పెరుగుదలకు కావాల్సిన ప్రోటీన్ అందుతుంది.ఓట్స్‌ను ఉడికించి దానికి దానిమ్మ గింజలు, స్ట్రాబెరీ ముక్కలు చేర్చి తినిపించవచ్చు. వీటివల్ల మెదడు చురుకుగా పనిచేస్తుంది.ఉదయం లేదా సాయంత్రం సమయాల్లో బాదం, కాజు, పిస్తా, వాల్‌నట్, డ్రై అంజూర్, ఖర్జూరం లాంటివి తినిపించడం వల్ల పిల్లలు పొడవుగా పెరుగుతారు. రోగనిరోధక శక్తి కూడా లభిస్తుంది.బడి నుంచి ఇంటికి రాగానే రాగి జావ పెట్టడం మంచిది. దీనివల్ల నీరసం, అలసట తగ్గి పిల్లలు ఉత్సాహంగా ఉంటారు.ఫ ప్రతిరోజూ మధ్యాహ్న భోజనంలో ఆకు కూరలు, పప్పు దినుసులు, నెయ్యి చేర్చి తినిపించాలి. వీటివల్ల కాల్షియం, ఇతర పోషకాలు అంది ఆరోగ్యంగా పెరుగుతారు.ఇడ్లీ, దోశ, శాండ్‌విచ్, పన్నీర్‌తో తయారుచేసిన వంటకాలు తినిపించడంవల్ల తక్షణ శక్తి లభిస్తుంది.ప్రతిరోజూ ఉదయాన్నే ఒక గ్లాసు పాలు తాగించాలి. భోజనంలో మజ్జిగను చేర్చాలి. వాతావరణం చల్లగా ఉన్నప్పుడు కూరగాయయలు ఉడికించి తయారుచేసిన సూప్ తాగించవచ్చు. వీటివల్ల పిల్లల శరీరంలో నిర్జలీకరణ ఏర్పడదు.కాలానుగుణంగా లభించే యాపిల్, అరటి, జామ, ద్రాక్ష, మామిడి పండ్లను పిల్లలచేత తినిపించాలి. అప్పుడే వారికి కావాల్సిన విటమిన్లు, ఖనిజాలు, ఇతర పోషకాలు అందుతాయి. తరచూ పల్లీలు, బెల్లం, నువ్వులు పెడితే రక్తహీనత లాంటి సమస్యలు రావు.చిక్కుళ్లు, బఠానీలు, మొలకలను తినడం అలవాటు చేయాలి. బ్రకోలీ, క్యాబేజీ, క్యాలీఫ్లవర్, టమాటా, దోస, కీర లాంటి కూరగాయలను ఆహారంలో చేర్చి పిల్లలకు పెట్టడం మంచిది.



# మాయలో మైమరచిపోవద్దు

**మనం బాగా చదువుకుంటే పెద్దయ్యాక బాగా డబ్బు సంపాదించవచ్చని ఎంతో మంది పెద్దలు మనకు చిన్నతనం నుంచి బాగా నూరిపోస్తారు. ఆ ధోరణితోనే మనం పెరిగి పెద్దవుతాం. అదే మనకు మహామంత్రంలా మారిపోతుంది. 'ఇది చేయాలి, అది చేయాలి, ఏదో చేయాలి'మనం బాగా చదువుకుంటే పెద్దయ్యాక బాగా డబ్బు సంపాదించవచ్చని ఎంతో మంది పెద్దలు మనకు చిన్నతనం నుంచి బాగా నూరిపోస్తారు. ఆ ధోరణితోనే మనం పెరిగి పెద్దవుతాం. అదే మనకు మహామంత్రంలా మారిపోతుంది. 'ఇది చేయాలి, అది చేయాలి, ఏదో చేయాలి' అని పరితపిస్తూ ఉంటాం.**


కానీ మనం తప్పనిసరిగా నెరవేర్చుకోవాల్సిన కల ఏమిటి? మనం గమనించినట్టయితే... వాస్తవానికి మన అందరి కలా ఒక్కటే. జీవితం సుఖ సంతోషాలతో సాగిపోవాలన్నదే మనందరికీ ఉన్న అతి సరళమైన వాంఛ. కానీ ఈ చిన్న విషయాన్ని అందరూ ఎంతో సులువుగా మరచిపోతున్నారు.

**శాంతి కొరవడితే...** అన్నిటికన్నా ముఖ్యమైన విషయం ఏమిటంటే - మనం లోలోపల సంతృప్తిగా ఉన్నట్టయితే, ఏ విషయంలోనూ గొడవపడం. అంటే, మనిషికి మౌలిక అవసరాలు తీరడం ముఖ్యం. అవే తీరని స్థితిలో ఉంటే మనిషికి తాను పేదవాణ్ణనే భావన కలుగుతుంది. ఆఫ్రికాలో నేనొక విషయం గమనించాను. అక్కడ కొంతమంది చిన్న పిల్లలు... వాళ్ళ కాళ్ళకు చెప్పులు ఉండవు. చిరిగిన దుస్తులతో, చింపిరి జుత్తుతో కనిపిస్తారు. కానీ ఒక సైకిల్ చక్రం తీసుకొని, దానితో హాయిగా నవ్వుతూ ఆడుకుంటున్నప్పుడు... వాళ్ళ ముఖాలలో కనిపించే చిరునవ్వు చూస్తుంటే ఎంతో ముచ్చటేస్తుంది. మనిషి మౌలిక అవసరాలు తీరితే ఆనందంగా ఉండగలడు. అదే కడుపులో ఆకలి వేధిస్తూ ఉంటే చిరునవ్వు కనిపించదు. కేవలం కన్నీళ్ళు మాత్రమే కనిపిస్తాయి. మనం చూస్తున్నవన్నీ కేవలం మనం సృష్టించుకున్నవే. ఎవరైనా తమనితాము నిరుపేదలుగా భావించుకుంటూ ఉంటే... అందుకు కారణం కూడా మనిషేనని గుర్తించాలి. ఈ విషయాలను మనం అర్థం చేసుకోకపోతే ముందుకి సాగలేం. సమాజం అనే అమరిక విచ్ఛిన్నమవుతుంది. ఈనాడు జరుగుతున్నది అదే కదా! దాన్ని ఏకం చేసి పట్టి ఉంచగలిగేది కేవలం శాంతి మాత్రమే. మన జీవితాల్లో శాంతి కొరవడితే... ప్రతిదీ ఛిన్నాభిన్నం అవుతుంది. కుటుంబాలు, మనుషులు ఛిన్నాభిన్నం అవుతారు.

**వాటి విలువ గుర్తించండి...** 'తనని తాను తెలుసుకోవడం' అనేది ఎంతో ప్రధానం. ఎలా తెలుసుకున్నప్పుడు మాత్రమే మీలో దయాగుణం కూడా నిండి ఉందని గుర్తిస్తారు. మనల్ని మనం తెలుసుకోలేనప్పుడు... మన దగ్గర ఉన్న వాటి గురించి కూడా తెలుసుకోలేం. మీలో జ్ఞానం ఉంది, చీకటిని పారద్రోలగలిగే ప్రకాశం మీ హృదయంలో ఉంది. మీకు కావలసినవన్నీ మీలోనే ఉన్నాయి. కానీ ఒకవేళ మిమ్మల్ని మీరు తెలుసుకోలేకపోతే... మీ దగ్గర ఉన్నవాటిని కూడా మీరు తెలుసుకోలేరు. కాబట్టి అన్నిటికన్నా ముందు 'నిన్ను నువ్వు తెలుసుకో'! మీలో ఉన్న సద్గుణాలను గుర్తించి, మీ జీవితాల్లో ముందడుగు వేయండి. ఏది ఏమైనా ఈ ప్రాపంచిక మాయలో పడి మైమరచిపోవద్దు. మీలోంచి వస్తున్న శ్వాస వేరెవరిదో కాదు... అది మీదే. అందులో దాగి ఉన్న ఆనందం కూడా వేరెవరిదో కాదు, మీ ఆనందమే. వీటన్నిటి విలువను గుర్తించండి.

# చలికాలం.. గుండె గజగజా!

చలి వాతావరణం మనిషినే కాదు.. గుండెను కూడా గజగజా వణికిస్తుంది. ఎందుకంటే..ఈ సమయంలో గుండెపోటు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. చలికాలంలో గుండెపోటు కేసులు 30 శాతం పెరుగుతాయని అమెరికన్ హార్ట్ అసోసియేషన్ అధ్యయనం తేల్చింది. ఇక మనదేశంలోనూ.. శీతకాలంలో గుండెపోటు కేసులు 25 శాతం ఎక్కువగా సంభవిస్తాయని ఢిల్లీలోని ఎయిమ్స్ పరిశోధన వెల్లడించింది.ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం.. ఏటా ప్రపంచవ్యాప్తంగా 17.9 మిలియన్ల మంది గుండె సంబంధ సమస్యలతో మరణిస్తున్నారు. అందులోనూ, ఇతర కాలాలతో పోలిస్తే, చలికాలంలోనే ఎక్కువ హృదయ సంబంధ సమస్యలు తలెత్తుతున్నాయట. గతేడాది వారు నిర్వహించిన అధ్యయనం సందర్భంగా ఈ విషయాలను వెల్లడించారు. చలికాలంలో గుండెపోటు మరణాలకు గల కారణాలను వివరిస్తున్నారు.చలి వాతావరణంలో శరీరం వెచ్చగా ఉండేందుకు ప్రయత్నిస్తుంది. దీనివల్ల రక్తనాళాలు సంకోచించి.. గుండెకు రక్తసరఫరా తగ్గిపోతుంది. ఫలితంగా, గుండెపై ఒత్తిడి పెరుగుతుంది. అలా.. గుండెపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. ఈకాలంలో రక్తపోటు పెరగడం కూడా.. గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతుంది. ఉష్ణోగ్రతలు పడిపోవడం వల్ల ధమనులు కుంచించుకుపోయి.. ఇరుకుగా తయారవుతాయి. దాంతో, రక్తపోటు పెరిగి గుండెపై ఒత్తిడి పడుతుంది.ఇతర కాలాలతో పోలిస్తే.. చలికాలంలో మాంసాహారం ఎక్కువగా తినడం కూడా గుండెకు చేటు చేస్తుంది. శరీరంలో పెరిగే కొలెస్ట్రాల్‌రక్తనాళాల్లో పేరుకుపోయి గుండెపోటు వచ్చేలా చేస్తుంది.డయాబెటిస్, అధిక రక్తపోటు, ఊబకాయం వంటి ఆరోగ్య సమస్యలు ఉన్నవారిలో ప్రమాదం మరింత ఎక్కువ.




# స్పెషల్ టెస్టులు అవసరమా?



మా పాపకు తొమ్మిది నెలలు. వారం క్రితం బాగా జ్వరం వచ్చింది. డాక్టర్ దగ్గరికి తీసుకుపోతే మందులు రాశారు. తగ్గలేదు. జ్వరం తప్ప జలుబు, దగ్గు వంటి వేరే ఇబ్బందులేవీ లేవు. మూత్రపరీక్ష చేయిస్తే యూరిన్ ఇన్ఫెక్షన్ ఉందని రిపోర్ట్ వచ్చింది. డాక్టర్ యాంటిబయాటిక్ మందులు ఇచ్చారు. అవి వాడిన తర్వాత జ్వరం పూర్తిగా తగ్గింది. పాప హుషారుగానే ఉంది. డాక్టర్‌కి చూపించినప్పుడు యూరిన్ ఇన్ఫెక్షన్ ఉంది కాబట్టి అల్ట్రా సౌండ్ స్కానింగ్ చేయించమన్నారు. అది కూడా చేయించాం. ఆ తర్వాత మూత్రం వెనక్కి పోతుందనే సందేహం ఉంది.. కాబట్టి మరో స్కాన్ చేయాలంటున్నారు. నిజంగా అది అవసరమా?మీరు చెప్పిన వివరాల ప్రకారం మీ బిడ్డకు యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్ (యూటీఐ) ఉంది. చిన్నపిల్లల్లో ఇలాంటి సమస్య ఉంటే ఇన్ఫెక్షన్ ఎక్కడ ఉందో తెలుసుకోవడానికి అల్ట్రా సౌండ్ స్కాన్ చేస్తారు. ఈ స్కాన్ ద్వారా ఇన్ఫెక్షన్ కిడ్నీల్లో ఉందా? మూత్రనాళాల్లో ఉందా? కేవలం మూత్రాశయంలో ఉందా? అనేది తెలుస్తుంది. కొంతమందిలో అరుదుగా పుట్టుకతోనే మూత్ర విసర్జక వ్యవస్థ నిర్మాణంలో లోపాలు ఉంటాయి. అలాంటి సమస్యలు ఏవైనా ఉంటే అల్ట్రా సౌండ్ పరీక్షలో తెలుస్తాయి. ఈ పరీక్ష చేశారు. కాబట్టి మీ బిడ్డకు ఇన్ఫెక్షన్ ఎక్కడ ఉందో డాక్టర్‌కు తెలిసే ఉంటుంది.కానీ, ఆ ఇన్ఫెక్షన్‌కు కచ్చితమైన కారణం కూడా తెలియాలి. సాధారణంగా కిడ్నీలు రక్తాన్ని శుద్ధి చేసి నీరు, వ్యర్థాలను వడపోస్తాయి. కిడ్నీల్లో మూత్రం నాళాల ద్వారా కిందికి వచ్చి మూత్రాశయానికి చేరుతుంది. ఆ మూత్రాశయం నుంచి జననాంగంలోని మూత్రనాళం ద్వారా బయటికి పోతుంది. కొంతమంది పిల్లల్లో పుట్టుకతోనే మూత్ర విసర్జన సమస్య ఉంటుంది. మూత్రాశయం నుంచి వ్యతిరేక దిశలో మూత్రం ప్రయాణిస్తుంది. వెసికో యూరెటెరిక్ రిఫ్లక్స్ అంటాం.ఈ సమస్య ఉన్నట్టయితే బిడ్డకు యూరిన్ ఇన్ఫెక్షన్ తగ్గినా తర్వాత రాకుండా ఉండేందుకు కూడా కొద్ది మోతాదులో యాంటిబయాటిక్ మందులు వాడాల్సి ఉంటుంది. దాదాపు రెండు సంవత్సరాల వయసు వరకు వాడాలి. రెండేళ్ల వయసు దాటిన తర్వాత సమస్య ఉన్నదీ, లేనిదీ మెచ్యురేటింగ్ సిస్టో యురెథ్రోగ్రామ్ (ఎంసీయూజీ) పరీక్ష ద్వారా తెలుసుకుంటారు. మూత్రం వచ్చే మార్గంలో ట్యూబ్ పెట్టి, రంగు నీటిని అందులోకి పంపుతారు.

ఆ నీరు మూత్రనాళంలో దిగువకు కాకుండా పైకి ప్రయాణిస్తే ఎంసీయూజీ పరీక్షలో గుర్తించవచ్చు.మీ పాపకు బహుశా ఎంసీ యూజీ పరీక్ష చేయాలని వైద్యులు సూచించి ఉండవచ్చు. ముందు బిడ్డకు వెసికో యురెటెరిక్ రిఫ్లక్స్ సమస్య ఉందా? లేదా? తెలుసుకోవాలి. ఉంటే యాంటి బయాటిక్ మందులు వాడి సమస్యను తగ్గించుకోవచ్చు. యూరిన్ ఇన్ఫెక్షన్ రాకుం డా బిడ్డకు నీళ్లు బాగా తాగించాలి. న్యాపీ వాడుతున్నట్లయితే సమయానికి మార్చాలి. న్యాపీ తీసిన తర్వాత వెనక భాగం తర్వాత ముందు భాగం శుభ్రం చేయకుండా, ముందు భాగం నుంచి వెనక్కి శుభ్రం చేయాలి.

# గ్రీన్ టీ తాగుతున్నారా..!



బ్లాక్ టీ కంటే గ్రీన్ టీ తాగడమే మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఒక కప్పు వేడినీళ్లలో ఓ గ్రీన్ టీ బ్యాగ్ లేదా కొన్ని గ్రీన్ టీ ఆకులు, రెండు పుదీనా లేదా తులసి ఆకులు వేసి మూతపెట్టి రెండు నిమిషాలు అలాగే ఉంచాలి. తరవాత ఒక చెంచా నిమ్మరసం, ఒక చెంచా తేనె కలిపితే గ్రీన్ టీ తయారవుతుంది. దీనిని తాగడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి తెలుసుకుందాం!పని ఒత్తిడితో అలసిపోయినపుడు ఓ కప్పు గ్రీన్ టీ తాగితే దానిలోని థయమిన్ సమ్మేళనం ప్రభావవంతంగా పనిచేసి ఆందోళనను తగ్గిస్తుంది. మధుమేహం, రక్తపోటు సమస్యలను నివారిస్తుంది.తరచూ గ్రీన్ టీ తాగడం వల్ల మెదడు చురుకుగా పనిచేస్తుంది. న్యూరోడీజెనరేటివ్ సమస్యలు రావు. జ్ఞాపకశక్తి, ఏకాగ్రతలను పెంచి అల్జీమర్స్, పార్కిన్సన్స్ వ్యాధులను అరికడుతుంది.ప్రతిరోజూ ఉదయాన్నే గ్రీన్ టీ తాగుతూ ఉంటే ఎముకలు, కీళ్లు బలోపేతమవుతాయి. ఆస్టియోపొరాసిస్ వ్యాధి రాదు.గ్రీన్ టీలోని పాలి ఫెనాల్స్, యాంటీ ఆక్సిడెంట్లు... చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ నుంచి రక్షిస్తాయి. కళ్ల కింద, చర్మం మీద ముడతలు రాకుండా చేస్తాయి. శిరోజాల కుదుళ్లు గట్టిపడేలా సహకరిస్తాయి. చెడు కొలెస్ట్రాల్‌ను కరిగించి గుండె జబ్బుల నుంచి రక్షిస్తాయి.రోజుకు రెండుసార్లు గ్రీన్ టీ తాగుతూ ఉంటే దానిలోని కెటాచిన్లు... శరీరంలోని అదనపు కేలరీలను వేగంగా కరిగిస్తాయి. దీంతో శరీర బరువు క్రమంగా తగ్గుతుంది.తేనె, పంచదార కలుపుకోకుండా గ్రీన్ టీ తాగితే అందులోని యాంటీ బ్యాక్టీరియల్స్.... దంతక్షయం, చిగుళ్ల వ్యాధులు, నోటి దుర్వాసన, నోటి క్యాన్సర్ లాంటి సమస్యలను నివారిస్తాయి.


# మేకప్.. ప్యాకప్!

**అందంగా కనిపించాలని అందరూ కోరుకుంటారు. అందుకోసం 'మేకప్'ను ఆశ్రయిస్తుంటారు. రకరకాల క్రీములు, పౌడర్లతో ముఖానికి మెరుగులు దిద్దుకుంటారు. పెద్దల మాటేమో గానీ, ఇప్పుడు చిన్నారులు కూడా 'మేకప్' రాగం ఎత్తుకుంటున్నారు. అయితే, ఇందుకోసం వాడే ఉత్పత్తుల్లో ఉండే రసాయనాలు.. పిల్లలకు ఇబ్బందులు తెచ్చిపెడతాయని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అందుకే, పిల్లలకు మేకప్ వేసేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.సాధ్యమైనంత వరకూ పిల్లలకు మేకప్ వేయకపోవడమే మంచిది. ఒకవేళ పిల్లల నృత్య ప్రదర్శనలు, స్కూల్‌డే లాంటి కార్యక్రమాల్లో తప్పనిసరిగా మేకప్ వేయాల్సి వచ్చినప్పుడు.. పూర్తిగా సహజసిద్ధమైన ఉత్పత్తులనే ఎంచుకోవాలి.**

వాటిని కూడా తక్కువ మోతాదులోనే వాడుకోవాలి. ఏమైనా సైడ్ ఎఫెక్ట్స్‌ను గుర్తిస్తే.. వెంటనే మేకప్ తొలగించాలి.పిల్లలు అడుగుతున్నారని ఫౌండేషన్ దగ్గర్నుంచీ మొదలుపెట్టాల్సిన అవసరం లేదు. ఏదో పైపైన వేస్తే చాలు.మేకప్ వేయడంతోనే కాదు.. దాన్ని సరైన సమయంలో తుడిచేయడంపైనా శ్రద్ధపెట్టాలి. పిల్లలు పడుకున్నారనో.. బిజీగా ఉన్నారనో అశ్రద్ధ చేయొద్దు.'ఒకటి – రెండు సార్లే కదా!' అని.. పిల్లల కోసం నాసిరకం ఉత్పత్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ కొనుగోలు చేయవద్దు. పేరున్న బ్రాండ్లకే ప్రాధాన్యం ఇవ్వాలి.వాడాలనుకున్న ఉత్పత్తులను ముందుగా వారి చేతులు, కాళ్ల చర్మంపై పరీక్షించాలి. క్రీములు, పౌడర్లు అప్లయి చేసినప్పుడు దద్దుర్లు రావడం, చర్మం ఎర్రబడటం గమనిస్తే.. వెంటనే కడిగేయాలి.ఇక పిల్లలకు ఐలైనర్, మస్కారా, లిప్‌స్టిక్స్ లాంటివి అస్సలు పెట్టొద్దు.గడువు తీరిన ఉత్పత్తులపైనా ఓ కన్నేసి ఉంచాలి. రెండుమూడు నెలల సమయం ఉన్నా.. వాటిని వాడకపోవడమే మంచిది.కొందరు పిల్లల చర్మం మరీ సెన్సిటివ్‌గా ఉంటుంది. అలాంటివారికి మేకప్ వేసేటప్పుడు మరింత జాగ్రత్తగా వ్యవహరించాలి.



# చెత్తని పక్కాగా తుడిచేద్దాం




ఒకేసారి పెద్ద సంఖ్యలో ఫొటోలు, వీడియోలు, డాక్యుమెంట్లు షేర్ చేస్తుంటాం. దీంతో వాట్సాప్ వినియోగదారులకు స్టోరేజ్ సమస్యలు రావడం చాలా సహజం. ముఖ్యంగా గ్రూప్ చాట్‌లు, అనవసరమైన ఫార్వర్డ్ మెసేజ్‌లు స్టోరేజ్ ఫుల్ అయ్యేలా చేస్తాయి. ఫలితంగా ఫోన్ పనితీరు మందగిస్తుంది. కొత్త ఫైల్స్ స్టోర్ చేయడానికి స్థలం ఉండదు.వాట్సాప్ స్టోరేజ్‌ను సమర్థంగా నిర్వహిస్తే.. సగం సమస్య పరిష్కారం అయినట్టే. ఇందుకోసం మొదట మీ మొబైల్లో వాట్సాప్ ఓపెన్ చేసి, సెట్టింగ్స్‌కు వెళ్లండి. అక్కడ స్టోరేజ్ అండ్ డేటాను ఎంచుకోవాలి. అందులో మేనేజ్ స్టోరేజ్ ఆప్షన్‌ను ట్యాప్ చేయాలి. అప్పుడు 'లార్జ్ ఫైల్స్', 'ఫార్వర్డ్ మెనీ టైమ్స్' కేటగిరీలు చూడొచ్చు. ఫైల్స్‌ను త్వరగా గుర్తించడానికి లార్జెస్ట్ ద్వారా సార్టింగ్ చేయండి.ఎక్కువ స్థలం ఆక్రమిస్తున్న ఫైళ్లను సులభంగా గుర్తించవచ్చు. మీరు తొలగించదలచిన ఫైల్‌ను ఎంచుకుని, డిలిట్ చేసేయొచ్చు. అలాగే, గ్రూప్‌లోని మెసేజ్‌లన్నీ ఒకేసారి క్లియర్ చేయడానికి, ప్రత్యేక చాట్ క్లీనప్ ఆప్షన్‌ను కూడా వినియోగించుకోవచ్చు.

## తర్వాత చూద్దాంలే అనుకుంటే..




టైమ్‌పాస్‌కి మాత్రమే కాకుండా అన్ని అవసరాలకు తగిన కంటెంట్‌ని యూట్యూబ్‌లో నిత్యం చూస్తుంటాం. కానీ, కొన్నిసార్లు చూడటానికి టైమ్ ఉండదు. అలాంటప్పుడు ఏం చేస్తారు? ఆయా వీడియోలను లింక్‌లను కాపీ చేసి విండోస్ ఉన్న స్టిక్కీ నోట్స్‌లోనో.. మరెక్కడైనా సేవ్ చేసి పెట్టుకుంటున్నారా? అంత కష్టపడక్కర్లేదు. యూట్యూబ్ ప్రత్యేకంగా 'వాచ్ లేటర్' అనే ఫీచర్‌ను అందిస్తున్నది. చాలామంది పెద్దగా గమనించరు. దీంతో చాలా సులభంగా వీడియోలను బుక్ మార్క్ చేసి పెట్టుకోవచ్చు. డెస్క్‌టాప్ లేదా మొబైల్ యాప్‌లో ఈ ఫీచర్‌ను సులభంగా ఉపయోగించవచ్చు. సేవ్ చేయాలనుకున్న వీడియోను ఓపెన్ చేసిన తర్వాత కనిపించే మూడు చుక్కల ఐకాన్ (మెనూ)పై క్లిక్ చేసి 'సేవ్ టు ప్లేలిస్ట్' ఆప్షన్‌ను ఎంచుకోవాలి. అక్కడ 'వాచ్ లేటర్ చెక్ బాక్స్‌ను ట్యాప్ చేయడం ద్వారా ఆ వీడియోను సేవ్ చేసుకోవచ్చు.ఇలాగే, మొబైల్ యాప్‌లో కూడా 'సేవ్' బటన్ ట్యాప్ చేసి 'వాచ్ లేటర్' ఎంపిక చేయడం ద్వారా వీడియోలు జాబితాలో చేరతాయి. ఇలా సేవ్ చేసిన వీడియోలను 'వాచ్ లేటర్' ప్లేలిస్ట్‌లో చూసేందుకు డెస్క్‌టాప్‌లో ఎడమవైపు ఉన్న హోంబర్గర్ మెనూలో 'వాచ్ లేటర్' ఆప్షన్‌ను ఎంచుకోవచ్చు. మొబైల్ యాప్‌లో, హోంపేజీలో కింద ఉన్న లైబ్రరీ ట్యాబ్ ద్వారా 'వాచ్ లేటర్' ప్లేలిస్ట్‌కు చేరుకోవచ్చు. ఈ ఫీచర్ ద్వారా వినియోగదారులకు వీడియోల లింక్‌ను కాపీ చేసి భద్రపర్చుకోవాల్సిన అవసరం ఉండదు.

# 75 చాలెంజ్!

**ఇప్పుడంతా.. '75 హార్డ్ చాలెంజ్' ట్రెండ్ కొనసాగుతున్నది. 2025 నూతన సంవత్సర తీర్మానాల్లో.. ఇప్పుడిదే వైరల్‌గా మారింది. దీని గురించి కొత్తగా వింటున్నవారు మాత్రం.. '75 హార్డ్ చాలెంజ్' అంటే ఏమిటి? దీని నియమాలేంటి? దీన్ని కొనసాగించడం వల్ల కలిగే లాభాలేంటి? నష్టాలేంటి? అనే విషయాలపై ఆరా తీస్తున్నారు. ఈక్రమంలో '75 హార్డ్ చాలెంజ్' గురించి వ్యాయామ నిపుణులు ఇలా వివరిస్తున్నారు.'75 హార్డ్ చాలెంజ్'లో కఠిన నియమాలను పాటించాల్సి ఉంటుంది. అందులో ప్రధానమైనది.. 75 రోజులపాటు ఆరోగ్యకరమైన ఆహారం మాత్రమే తీసుకోవాలి. జంక్‌ఫుడ్‌కు, మద్యానికి దూరం పాటించాలి. ప్రతిరోజూ క్రమం తప్పకుండా రోజుకు రెండుసార్లు చొప్పున 45 నిమిషాలపాటు వ్యాయామం చేయాలి.**



ఈ రెండు వ్యాయామాల్లో ఒకటి కచ్చితంగా ఇంటి బయటే చేయాల్సి ఉంటుంది. పార్క్, జిమ్, ఆరుబయట ప్రదేశాలను ఎంచుకోవచ్చు. రోజూ మూడు లీటర్ల మంచినీళ్లు తాగాలి. ప్రతిరోజూ కనీసం 10 నిమిషాలపాటు ఒక నాన్ ఫిక్షన్ పుస్తకం చదవాలి. కొంచెం కష్టమైనా.. ఇష్టంగా ఫాలో అయిపోతే మానసికంగా, శారీరకంగా ఎంతో మార్పు కనిపిస్తుందని వ్యాయామ నిపుణులు చెబుతున్నారు.అంతేకాదు.. ఈ చాలెంజ్‌లోకి దిగినవారిలో చాలామంది.. 75 రోజులు పూర్తయినా ఈ నియమాలను కొనసాగిస్తూనే ఉన్నారట. ప్రతిరోజూ వ్యాయామం చేయడం, ఆహార అలవాట్లు మెరుగుపడటం, పుస్తకాలు చదివే పద్ధతిలోనూ వారు చాలా మార్పులు గమనిస్తున్నారట. 75 రోజులపాటు ఫాలో కావడం వల్ల.. ఈ చాలెంజ్ ప్రభావాలు త్వరగా వదిలిపోవని నిపుణులు చెబుతున్నారు. బయటి ఆహారాన్ని మానేయడం వల్ల ఆరోగ్యం మెరుగుపడటంతోపాటు డబ్బుకూడా ఆదా అవుతుందని అంటున్నారు. ఇక పుస్తకాలు చదవడం.. ఆలోచనా విధానంలో మార్పులు తీసుకొస్తుంది. ఇలా.. ఇష్టపడి చేస్తే చాలెంజ్‌ను పూర్తి చేయడంతోపాటు దీర్ఘకాలంపాటు కొనసాగించవచ్చని సలహా ఇస్తున్నారు.



# పోయాం మోసం.. అనొద్దంటే..

జేబులో పర్సులు ఉండటం లేదు.. నోట్లు పెట్టుకోవడం ఎప్పుడో మానేశాం. అంతా ఫోన్‌తోనే.. డిజిటల్ వాలెట్‌లు దున్నేస్తున్నాయ్. యూపీఐ చెల్లింపులు పరిపాటిగా మారిపోయాయ్. స్కాన్ చేయడం.. ఖుషీగా సాగిపోవడం!! అంతా బాగానే ఉందిగానీ.. ఈ స్మార్ట్ పేమెంట్ల వెనుక జరుగుతున్న మోసాల సంగతేంటి?

మహేశ్‌ది వరంగల్. తను చేసిన హస్తకళాకృతులను ఆన్‌లైన్ ద్వారా అమ్ముతుంటాడు. ఓ వ్యక్తి పెద్ద ఆర్డర్ ఇస్తూ, UPI స్క్రీన్‌షాట్లు పంపాడు. కోరిన వస్తువులు డెలివరీ చేశాడు మహేశ్. ఆ తర్వాత ఆర్డర్ ఇచ్చిన వ్యక్తి చేసిన చెల్లింపులు నకిలీవని తెలిసింది. అప్పటికే, రమేశ్ లక్ష రూపాయల నష్టం చవిచూశాడు. చెప్తూ వెళ్తే ఇలా చోటు చేసుకుంటున్న నకిలీ పేమెంట్లనే 'జంప్ పేమెంట్ స్కామ్' అంటున్నారు. ఇప్పుడిదో ట్రెండింగ్ మోసం. డిజిటల్ చెల్లింపులు ఇబ్బడిముబ్బడిగా పెరగడమే దీనికి ప్రధాన కారణం.

### ఉన్నదీ హాంఫట్!

ఇలాంటి స్కామ్‌లు తెలివిగా సాగుతున్నాయి. ఏ మాత్రం ఏమరుపాటుగా ఉన్నా.. మోసానికి గురవ్వడం ఖాయం. స్కామర్లు తాము పెద్ద కస్టమర్లుగా పరిచయం చేసుకుంటారు. భారీ ఆర్డర్ ఇస్తారు. పేమెంట్ చేశామని నకిలీ స్క్రీన్‌షాట్లు, రసీదులు పంపుతారు. 'పొరపాటున ఎక్కువ డబ్బు పంపించాం, దయచేసి ఆ డబ్బు వెనక్కి పంపండి' అని మర్యాదగా అడుగుతారు. బాధితులు వారి మాటలు నమ్మి డబ్బు వెనక్కి పంపేస్తారు. వాళ్లు పంపామని చెప్పిన డబ్బు కేవలం స్క్రీన్‌షాట్‌పైనే ఉంటుంది కానీ, ఆ మొత్తం మీ ఖాతాలో జమ కాదు. ఈ విషయం తెలియక వాళ్లు ఎక్కువగా పంపామని చెప్పిన మొత్తం తిరిగి చెల్లించేసి చేతులు కాల్చుకుంటాం అన్నమాట. అకౌంట్ వెరిఫై చేస్తే వాళ్ల తాలూకు ఎలాంటి లావాదేవీలూ కనిపించవు. ఎలాంటి రుజువులూ ఉండవు. మీరు పోగొట్టుకున్న డబ్బు వివరాలు మాత్రమే కనిపిస్తాయి. అప్పుడుగానీ మీరు మోసపోయారని అర్థం కాదు.

### అవగాహన అవసరం

ఈ జంప్ డిపాజిట్ మోసాలను ముందుగా గుర్తించడం చాలా ముఖ్యం. అందుకు సైబర్ సెక్యూరిటీపై అవగాహన పెంచుకోవాలి. ఫోన్‌కి వచ్చే మెసేజ్‌లు.. వాట్సాప్‌కి వచ్చే స్క్రీన్‌షాట్‌లను నిజం అని నమ్మొద్దు. వాటిని ఎవరైనా పంపేందుకు ఆస్కారం ఉంటుంది అనే లాజిక్‌ని డెవలప్ చేసుకోవాలి. అప్పుడు ఎవరైనా స్క్రీన్‌షాట్, మెసేజ్ పంపి మీకు డబ్బులు వచ్చేశాయని చెబితే నమ్మరు. మీ ఖాతాలో నిజంగా డబ్బు క్రెడిట్ అయిందో, లేదో బ్యాంకు స్టేట్‌మెంట్ ద్వారా చెక్ చేసుకోవాలి. మీకు వచ్చిన మెసేజ్ బ్యాంకు అధికారిక సందేశమో కాదో చూసుకోవాలి. అప్పుడే.. ఇలాంటి జంప్ స్కామర్ల బారినపడకుండా ఉండగలం.

### రక్షణ ఎలా?

**వాస్తవాలు ధ్రువీకరించాలి:** స్క్రీన్‌షాట్లు లేదా మెసేజ్‌లపై నమ్మకం పెట్టుకోవద్దు. బ్యాంకు యాప్‌లో గానీ, వెబ్‌సైట్‌లో గానీ.. మీ ఖాతా చూశాకే ఆ పేమెంట్‌ను నమ్మండి. స్క్రీన్‌షాట్లు, మెసేజ్‌లు జనరేట్ చేయడం ఈ డిజిటల్ జమానాలో తేలిక అని గ్రహించాలి. అంతేకాదు, బ్యాంకు అఫీషియల్ ట్రాన్‌సాక్షన్ స్క్రీన్‌షాట్ తీయడం సాధ్యం కాదనే విషయాన్ని గుర్తెరగాలి.పదేపదే అడిగారా..: స్కామర్లు సాధారణంగా ఎక్కువగా ఒత్తిడి చేస్తారు. 'త్వరగా డబ్బు పంపించాలి' అని అడుగుతుంటారు. ఇలా పదేపదే కాల్స్ చేస్తున్నారంటే.. కచ్చితంగా వాళ్లు స్కామర్లే అని గుర్తించాలి.

**తస్మాత్ జాగ్రత్త:** మీరేదైనా వ్యాపారం చేస్తున్నట్టయితే.. చెక్కులు గానీ, పెద్దమొత్తంలో లావాదేవీ గానీ బ్యాంకు నుంచి క్లియరెన్స్ వచ్చే వరకు వేచి ఉండటం చాలా అవసరం. బ్యాంకు అప్లికేషన్ల ద్వారా అధికారిక నోటిఫికేషన్లను మాత్రమే నిజం అని నమ్మండి. గిఫ్ట్‌కార్డులు లేదా ఇతర అనుమానాస్పద పద్ధతుల ద్వారా డబ్బు తిరిగి పంపాలని అడిగితే, జాగ్రత్తగా ఉండండి. ఎందుకంటే.. డబ్బు పోగొట్టుకున్న బాధితులు ఆయా ప్లాట్‌ఫామ్‌లలో పంపినవాటిని ఆధారాలుగా చూపలేరు.

### సమస్యను ఎవరికి రిపోర్ట్ చేయాలి?

అవగాహన లేక మోసపోయాం అని చింతిస్తూ కూర్చోవద్దు. ఆర్థిక నష్టం జరిగిన వెంటనే బ్యాంకుకు సమాచారం ఇవ్వండి. ఒకవేళ మీరు అఫీషియల్‌గానే బ్యాంకుల నుంచి డబ్బు పంపి ఉంటే స్టేట్‌మెంట్స్‌ని రుజువులా చూపొచ్చు. అలా కాకుండా మీరేదైనా గిఫ్ట్‌కార్డుల్ని పంపితే.. వాటికి బ్యాంకులు బాధ్యత వహించవు. తర్వాత సైబర్ క్రైమ్ సెల్‌లో ఫిర్యాదు చేయడం అవసరం. అందుకు https://www.cybercrime.gov.in సైట్‌ని చూడండి. టోల్ ఫ్రీ నంబర్ 1930కి కాల్ చేసి కూడా ఫిర్యాదు చేయొచ్చు. UPI పేమెంట్ సమస్యల కోసం NPCI పోర్టల్ ద్వారా కూడా కంప్లయింట్ చేయొచ్చు. అయితే మీరు ఎలాంటి ఫిర్యాదు చేయడానికైనా రుజువులు అవసరం. అందుకే.. మీరే చేసిన చెల్లింపులకు సంబంధించిన స్క్రీన్‌షాట్లు, ఇతర మెసేజ్‌లను భద్రపరుచుకోండి.

### ఇతర యూపీఐ కస్టమర్ కేర్ నెంబర్లు..

**భీమ్ యూపీఐ కస్టమర్ కేర్ నెంబర్: 1800-120-1740, మెయిల్ ఐడీ:** bhim@npci.org.in
**గూగుల్ పే కస్టమర్ కేర్ నెంబర్: 1800-419-0157, మెయిల్ ఐడీ:** support-in@google.com
**ఫోన్ పే కస్టమర్ కేర్ నెంబర్: 080-68727374 / 022-68727374, మెయిల్ ఐడీ:** support@phonepe.com
**పేటీఎం కస్టమర్ కేర్ నెంబర్: 0120-4456-456, మెయిల్ ఐడీ:** care@paytm.com
**అమెజాన్ పే కస్టమర్ కేర్: 1800-419-7355, మెయిల్ ఐడీ:** cs-reply@amazon.in

## స్మార్ట్‌ఫోన్ మెయింటేన్ చేస్తే చాలదు..

# స్మార్ట్‌గా ఆలోచించాలి..

**ట్రూకాలర్ లాంటి యాప్స్‌తో అలెర్ట్‌గా ఉన్నా.. అన్‌నోన్ నంబర్లు ఎత్తొద్దని వ్రతం పూనినా.. తెలియని ఫోన్ నంబర్లను బ్లాక్ చేస్తున్నా.. 'కాల్'నాగులకు కళ్లెం పడటం లేదు. ఎంత అవాయిడ్ చేసినా కొత్త నంబర్ల నుంచి కాల్స్ పరంపర కొనసాగుతూనే ఉంటున్నది. పొరపాటున ఎత్తామా.. పోలీసులమనీ, బ్యాంకు అధికారులమనీ నమ్మబలికి కాటు వేస్తున్నారు. టెలికామ్ సంస్థ ప్రతినిధులమని చెప్పి సిమ్‌కార్డు రద్దు చేస్తున్నామనీ మోసానికి తెగబడుతున్నారు. చాలావరకు ఇలాంటి కాల్స్ ఎక్కువగా విదేశాల నుంచే వస్తుంటాయి. వారి మాటలను నమ్మిన వాళ్లను నట్టేట ముంచడమే ఫేక్‌కాలర్స్ లక్ష్యం. వినియోగదారులను ఒత్తిడిలోకి నెట్టి.. వ్యక్తిగత వివరాలను సేకరించి, ఆర్థిక మోసాలకు పాల్పడటం వారికి వైకుంఠపాళి ఆడినంత ఈజీ! ఈ ఉచ్చులో పడకుండా ఉండాలంటే ఇలా చేయండి..**

స్మార్ట్‌ఫోన్
మెయింటేన్ చేస్తే చాలదు.. స్మార్ట్‌గా ఆలోచించాలి కూడా! మనం తెలియని వ్యక్తికి ఫోన్ చేసి ఎప్పుడైనా మీ ఖాతా వివరాలు చెప్పమని అడుగుతామా! అడగం కదా!! కానీ, మనకు ఎవరైనా ఫోన్ చేసి అవే వివరాలు అడిగితే సందేహించకపోతే తప్పు మీదే అవుతుంది కదా!! అంతెందుకు ఏదైనా నేరం జరిగితే పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించాకే యాక్షన్‌లోకి దిగుతారు. అంతేకానీ, ఫోన్ చేసి 'మీ పేరు మీద ఎఫ్ఐఆర్ నమోదు చేస్తున్నామనీ, క్రైమ్ చేశారనీ' చెప్పరు. అలా ఎవరైనా బెదిరిస్తే.. అది ముమ్మాటికీ ఫేక్ కాల్ అని నిర్ధారణకు రావాలి. వెంటనే ఆ నంబర్‌ను బ్లాక్ చేయాలి. అక్కడితో ఆగిపోకుండా.. పోలీసులకు సమాచారం అందించాలి.

### ఎలా జాగ్రత్తపడాలి?

గుర్తు తెలియని నంబర్ నుంచి కాల్ వచ్చింది అనుకుందాం! ఆ ఫోన్ చేసింది ఫేక్‌రాయుడు అయితే.. ఆ వ్యక్తి మాటల్లో అర్జెంట్.. క్రిటికల్ అనే పదాలు ఎక్కువగా వినిపిస్తాయి. మిమ్మల్ని ఒత్తిడికి గురి చేసి.. మీరు వాళ్ల ట్రాప్‌లో పడ్డారని అనిపించగానే డబ్బులు డిమాండ్ చేయడం మొదలుపెడతారు. మీరు మళ్లీ ఆలోచనలో పడుతున్నారన్న అనుమానం రాగానే హద్దు మీరి మాట్లాడుతుంటారు. బెదిరింపులకు పాల్పడతారు. ఇవన్నీ గమనించి వాళ్లు నకిలీ అని అంచనాకు రావొచ్చు. వీరిని జాగ్రత్తగా డీల్ చేయాలి. వ్యక్తిగత వివరాలను అడిగితే స్పందించొద్దు. ఓటీపీ అడిగితే చెప్పొద్దు. ఆధార్ వివరాలు అస్సలు ఇవ్వొద్దు. ఈ విషయాలు మీరు పాటించడం మాత్రమే కాదు.. మీ ఇంట్లో ఫోన్ వాడుతున్న పెద్దలకూ చెప్పండి. ఈ రకమైన మోసాల పట్ల అవగాహన కల్పించండి. ఈ తరహా కాల్స్ నంబర్లను ట్రాకింగ్ యాప్‌లతో బ్లాక్ చేయండి. అవసరమైతే 1930కి ఫిర్యాదు చేయండి. సైబర్ క్రైమ్ వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేయండి.

వీటి సాయం తీసుకోండి
నకిలీ ఫోన్ కాల్స్, సందేశాలు, ఆన్‌లైన్ మోసాల గురించి ఫిర్యాదు చేయడానికి ప్రత్యేకమైన వెబ్‌సైట్లు అందుబాటులో ఉన్నాయి. సైబర్ నిపుణుల సిఫారసుల ప్రకారం ఈ వేదికలు ప్రజలకు సురక్షిత వాతావరణం కల్పించడంలో కీలకపాత్ర పోషిస్తున్నాయి.
సంచార్ సాథి (DOT): https://sancharsaathi.gov.in/sfc/
నకిలీ ఫోన్ నంబర్లు, సందేశాలు, ఇతర టెలికాం మోసాల గురించి ఫిర్యాదు చేయడానికి ఈ వెబ్‌సైట్ ఉపయోగపడుతుంది.
సైబర్ క్రైమ్ వెబ్‌సైట్ (MHA): https://cybercrime.gov.in/
ఏవైనా ఫోన్ నెంబర్లు, ఈమెయిల్స్ ఫేక్ అనిపిస్తే.. ఆ మోసాలపై ఫిర్యాదు చేయడానికి ఈ ప్లాట్‌ఫామ్ సాయపడుతుంది.
స్పామ్ కాల్స్ నివారణ (TRAI): https://trai.gov.in/
వ్యాపార సంబంధిత అనవసర కాల్స్, సందేశాల్ని నివారించేందుకు ఇక్కడ ఫిర్యాదు చేయవచ్చు.
రిపోర్ట్ ఇంటర్నేషనల్ ఫేక్ కాల్స్ (RICWIN):
https://sancharsaathi.gov.in/InternationalCall/
భారత నంబర్‌తో వస్తున్న అంతర్జాతీయ ఫేక్‌కాల్స్ గురించి సమాచారాన్ని అందించవచ్చు.
సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న మోసాలపై అవగాహన కోసం.. రిపోర్ట్ చేసేందుకు https://www.endnowfoundation.org/how-to-report-on-social-media/ సైట్‌ని చూడొచ్చు.
నకిలీ కాల్స్ గుర్తించడం ఎలా?
ఎన్నడూ చూడని నంబర్ అనిపిస్తే అనుమానించాలి. ఫోన్ నంబర్‌లో 10 అంకెలు లేకపోయినా, నంబర్‌కు ముందు +91 కనిపించకపోయినా.. అది ఫేక్ కాల్ అయి ఉండొచ్చు.
మాటల్లో మిమ్మల్ని భయపెట్టే ప్రయత్నం చేస్తున్నారంటే.. వాళ్లు సైబర్ మోసగాళ్లని అనుమానించండి. 'బ్యాంకు అకౌంట్ బ్లాక్ చేస్తామనీ, అరెస్ట్ వారెంట్ ఇష్యూ చేస్తామనీ' అన్నారంటే ఫేక్‌గాళ్లని డిసైడ్ అవ్వండి.
ట్రాప్‌లో మిమ్మల్ని ఇరికించామని ఓ అంచనాకు వచ్చాక.. తక్షణమే డబ్బులు పంపాలని డిమాండ్ చేస్తారు. లింకులు పంపడం లేదా ఆన్‌లైన్ పేమెంట్స్ కోసం ఒత్తిడి చేస్తారు. అప్పుడైనా అలెర్ట్ కావాల్సిందే!
స్పష్టత లేని సమాచారంతో మీ ముందుకు వస్తారు. వాళ్లు మాట్లాడే భాషకూ, చెప్పిన ప్రొఫెషన్‌కూ పొంతన ఉండదు. కొన్నిసార్లు వాళ్ల మాటల్లో తప్పులు దొర్లుతాయి. అలాంటప్పుడైనా ఆ కాల్ చేసింది మోసగాడు (ఫ్రాడ్‌స్టర్) అని అప్రమత్తం కావాలి.



## గోషామహల్‌లో ఉస్మానియా ఆస్పత్రి

### అట్టహాసంగా సిఎం రేవంత్ శంకుస్థాపన

హైదరాబాద్,జనవరి31(సాక్ష్యం): గోషామహల్ స్టేడియంలో ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణానికి ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి భూమిపూజ చేసారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి





దామోదర రాజనర్సింహ, మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి,ప్రభుత్వ సలహాదారు కే కేశవరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్,ఎం ఎల్ ఏ దానం నాగేందర్ తదితరులు పాల్గొన్నారు. 26 ఎకరాల విస్తీర్ణంలో నూతన ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణం జరుగనుంది. 32 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నూతన ఆసుపత్రి...2 వేల పడకల సామర్థ్యం తో ఆస్పత్రి నిర్మాణం ..కార్పొరేట్ ఆసుపత్రిని తలదన్నేలా నిర్మాణం చేపడతారు.

## బిఆర్‌ఎస్ హయాంలో పట్టణాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

### ప్రత్యేకంగా నిధులు కేటాయించి అభివృద్ధి చేశాం
### ఉమ్మడి ఎపిలో పట్టణాల తీరు అధ్వాన్నం
### కాంగ్రెస్ హయాంలో మళ్లీ యధాతథ స్థితి
### తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో కేటీఆర్

హైదరాబాద్,జనవరి31(సాక్ష్యం):
బిఆర్‌ఎస్ హయాంలో పట్టణాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో కెసిఆర్ ముందుకు సాగారని పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ అన్నారు. ఆనాడు ప్రత్యేకంగా నిధులు విడుదల చేశామని అన్నారు. అందుకే ఆర్థిక ఇంజిన్లుగా ఉన్న పట్టణాలను, వాటిని సమగ్రంగా డెవలప్ చేయాలని అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. సమైక్య రాష్ట్రంలో మున్సిపాలిటీలు మురికి కూపాలుగా ఉ ండేవని.. బల్దియాలు అంటే ఖాయా.. పియా.. చల్దియా.. అనే సామెత ఉండేది కెటి రామారావు అన్నారు. తెలంగాణ భవన్‌లో జరిగిన మున్సిపల్ చైర్‌పర్సన్ సన్మాన కార్యక్రమంలో కేటీఆర్, పార్టీ సీనియర్ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాక కేసీఆర్ పట్టణాల అభివృద్ధి కోసం ప్రత్యేక విజన్‌తో పని చేయాలని దిశా నిర్దేశం చేశారన్నారు. పట్టణీకరణ ఆపాలని కొన్ని దేశాలు చేసిన ప్రయత్నాలు విఫలం అయ్యాయన్నారు. పట్టాణాల విస్తరణ ఆపడం వీలు కాదు.. కానీ ప్రభుత్వాలకు వాటిని సమగ్రంగా అభివృద్ధి చేయడానికి మాత్రం అవకాశం ఉంటుందన్నారు. అందుకే ఆ దిశగా పదేళ్లు పనిచేశామన్నారు. చేసిన పనిని అభివృద్ధి నివేదికల రూపంలో ప్రజల ముందుంచామన్నారు. దేళ్ల పాటు జరిగిన పట్టణాలు అభివృద్ధి కేవలం డైలాగులు కొడితే కాలేదన్నారు. పక్కా ప్రణాళికతో పాటు అవసరమైన సంస్కరణలు, నిరంతర పర్యవేక్షణ అవసరమైన నిధులు అందించడం తదితర నిరంతర ఫోకస్‌తోనే తెలంగాణలోని పట్టణాలు ఈ రోజు మోడల్ పట్టణాలుగా




తయారయ్యాయన్నారు. తెలంగాణ పట్టణాలకు పదేళ్లలో అనేక జాతీయ అవార్డులు దక్కాయన్నారు. గత పది సంవత్సరాలుగా మున్సిపల్ చైర్‌పర్సన్లు కౌన్సిలర్లుగా పట్టణాల అభివృద్ధి కోసం పని చేశారన్నారు. అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి పూర్తి చేశారని చెప్పారు. పదవీ కాలం ముగిసిన చైర్మన్లు, కౌన్సిలర్లు ప్రజల్లోనే ఉండాలని.. మళ్లీ ఎన్నికలు వస్తే ప్రజలు గెలిపించుకుంటారన్నారు. మన ప్రభుత్వం వచ్చిన తర్వాత పెద్ద ఎత్తున పరిపాలన వికేంద్రీకరణ కార్యక్రమాలు చేపట్టామన్నారు. కొత్త జిల్లాలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు పరిపాలన మరింత దగ్గరైందన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధితో పట్టణాలతో పాటు ప్రజల ఆస్తుల విలువ కూడా పెరిగిందన్న కేటీఆర్.. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే పట్టణాలు అభివృద్ధి కుంటుపడడంతో పాటు ప్రజల ఆస్తుల విలువ కూడా భారీగా పడిపోయిందని అన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన కొత్తగా కట్టాల్సింది పోయి హైడ్రా, మూసి ప్రాజెక్టుల పేరుతో కూలగొడు తున్నారన్నారు. ప్రభుత్వాన్ని నడిపే వారి ఆలోచనలు సానుకూలంగా ఉంటే రాష్ట్రం, పట్టణాలు అభివృద్ధి చెందుతాయన్నారు. గతంలో నల్లగొండ పట్టణాన్ని సమూలంగా అభివృద్ధి చేసిన మనల్ని కాంగ్రెస్ మంత్రులు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని.. కానీ అదే నల్లగొండ పట్టణంలో నాలుగు నెలలుగా సిబ్బందికి జీతాలు లేకున్నా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. నల్లగొండ పర్యటన తర్వాత నన్ను బచ్చగాడు అంటున్న మంత్రి.. సీనియర్ అయ్యుండి పట్టణ అభివృద్ధిని పట్టించుకోవడం లేదని విమర్శించారు. మోసపూరిత 420 హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు పాలన చేతకావడం లేదన్నారు. టకీ టకీ మని పైసలు పడుతాయన్నారని.. కానీ, టకీ టకీమని ఢిల్లీలో పైసలు పడుతున్నాయన్నారు. ఆరున్నర లక్షల కొత్త రేషన్ కార్డులను గతంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఇచ్చినప్పటికీ.. కాంగ్రెస్ పార్టీ రేషన్ కార్డులు ఇవ్వనేలేదంటూ అబద్దాలు చెబుతుందన్నారు. ఈ విషయం అప్పటి రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు కాంగ్రెస్ నాయకులను అడిగితే తెలుస్తుందన్నారు. డూప్లికేట్ గాంధీలకు తెలంగాణ ఇచ్చిన హామీలను అమలు చేసేలా బుద్ధి ఇవ్వాలని మహాత్ముడి విగ్రహాలకు వినతి పత్రాలు ఇచ్చామన్నారు.



## ప్రత్యేక తెలంగాణలో గద్దర్ పోరాటం చిరస్మరణీయం

- గద్దర్ పేరిట అవార్డులంటే..ఏటా స్మరించుకోవడమే
- గద్దర్‌ను విమర్శిస్తే.. వారుండే ప్రాంతానికి ఆ పేరే పెడతాం
- గద్దర్‌ను ప్రగతిభవన్‌కు రానీయని వారు ..ఇప్పుడు బయట ఉన్నారు
- గద్దర్ జయంతి వేడుకల్లో సిఎం రేవంత్ ఉద్వేగపూరిత ప్రసంగం

హైదరాబాద్,జనవరి31(సాక్ష్యం): ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటం చేసిన గద్దర్ పేరిట అవార్డు ఇవ్వాలని నిర్ణయించుకున్నామని.. ఆయన పేరిట అవార్డు ఇవ్వడమంటే ప్రతియేటా ఆయనను స్మరించు కోవడమేనని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. సమాజానికి స్ఫూర్తినిచ్చేలా గద్దర్ అవార్డు ఉండాలని భావించానని.. అందుకే గద్దర్ అవార్డుల బాధ్యతను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు అప్పగించానని తెలిపారు. గద్దరన్న మరణించినప్పుడు ఆయన చివరిచూపు ప్రజలందరికీ దక్కాలని ఎల్బీ స్టేడియానికి తీసుకొచ్చామని.. కానీ అప్పటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం స్టేడియం గేట్లకు తాళం వేసిందన్ని ÷ర్ అయ్యారు. గద్దర్ చివరి శ్వాస వరకు తాను నమ్మిన సిద్దాంతాల కోసం జీవించారని కొనియాడారు. గద్దర్ 77వ జయంతిక ఆర్యక్రమం రవీంద్రభారతిలో నిర్వహించారు. భాషా సాంస్కృతిక శాఖ, గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జయంతి వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రాజకీయంగా ఒంటరిననే భావన వచ్చినప్పుడల్లా గద్దర్ దగ్గరకు వెళ్లి సలహాలు తీసుకునే వాడిని. నీ బాధ్యత నెరవేర్చు ప్రజలు తప్పకుండా నిన్ను గుర్తించి అవకాశం ఇస్తారని చెప్పేవారు. వారి మాట నిజమైంది‘ అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన గద్దర్ జయంతి




కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ... గద్దర్ ఆఖరి శ్వాస వరకు తాను నమ్మిన సిద్దాంతాల కోసం జీవించారని కొనియాడారు. గద్దర్ చెప్పినట్లే నా బాధ్యత నెరవేర్చాను.. ప్రజలు నాకు అవకాశం ఇచ్చారని అన్నారు. ఈ ఏడాది రాష్ట్రం నుంచి ఐదుగురికి పద్మ అవార్డులు ఇవ్వాలని కేంద్రానికి సిఫార్సు చేశాం. గద్దర్, గోరటి వెంకన్న, చుక్కా రామయ్య, అందెశ్రీ, జయధీర తిరుమలరావుకి పద్మ అవార్డులు ఇవ్వాలని ప్రతిపాదించామని తెలిపారు. కానీ పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ నుంచి ఐదుగురి పద్మ అవార్డులు ఇచ్చారు.. వాళ్ల కంటే మేం ప్రతిపాదించిన వాళ్లు తక్కువా అని కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. కేంద్ర చేసిన తప్పును సరిదిద్దుకుంటుందని లేఖ కూడా రాశా.. కానీ వాళ్లు తప్పు సరిదిద్దుకోకుండా గద్దర్‌కు అవార్డ్ ఇవ్వమని అన్నారని అసహనం వ్యక్తం చేశారు. ఇంకోసారి గద్దర్ గురించి తప్పు మాట్లాడితే.. సంబంధిత పార్టీ కార్యాలయం పరోక్షంగా బీజేపీఉండే ప్రాంతానికి గద్దర్ పేరు పెడతామని సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలోనూ కొందరు నేతలు గద్దర్ ను ప్రజా భవన్ బయట నిలబెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గద్దర్ ను ప్రజా భవన్ బయట నిలబెట్టిన వ్యక్తులు.. ఇప్పుడు ప్రజా భవన్ బయట ఉన్నారని అన్నారు. గద్దర్ గురించి తప్పుగా మాట్లాడిన వ్యక్తికి ఓట్ల విప్లవం చూపిస్తామని హెచ్చరించారు. రాహుల్ గాంధీతో మాట్లాడి గద్దర్‌కు మేమే అవార్డు ఇప్పిస్తామన్నారు. అవార్డులు ఇచ్చేది మేమే అని భాజపా నేతలు అంటున్నారు. వారి పార్టీ కార్యాలయం తెలంగాణలో ఉంది. ఇంకోసారి గద్దర్ గురించి తప్పుగా మాట్లాడితే భాజపా ఆఫీసు ఉన్న ప్రాంతానికి, కాలనీకి గద్దరన్న పేరు పెడతాం. ప్రతి దానికీ మా దగ్గర మందు ఉంది. గతంలో గద్దర్‌ను అవమానించిన వారికి తగిన శాస్తి జరిగింది. గద్దరన్నపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోం‘ అని రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. మరణం తరవాత గద్దర్ భౌతిక కాయాన్ని తీసుకెళ్తే.. గత కేసీఆర్ ప్రభుత్వం ఎల్బీ స్టేడియానికి తాళం వేసిందని మండిపడ్డారు. గద్దరన్న చివరిచూపు ప్రజలందరికీ దక్కాలని ఎల్బీ స్టేడియానికి తీసుకొచ్చామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. గద్దర్ చివరి శ్వాస వరకూ తాను నమ్మిన సిద్ధాంతాల కోసం జీవించారని అన్నారు. తెలుగు సినీ రంగానికి.. గద్దర్ పేరుతో తెలంగాణ ఫిలిం అవార్డులు ఇవ్వబోతున్నామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఉగాది సందర్భంగా గద్దర్ తెలంగాణ ఫిలిం అవార్డులు ఇవ్వబోతున్నామని ప్రకటించారు. గద్దర్‌కు కులం, మతం లేదు.. ఆయన విశ్వ మానవుడని అభివర్ణించారు. గద్దర్ తెలంగాణలో పుట్టడం మన అదృష్టమని ఉద్ఘాటించారు. గద్దర్ జయంతి, వర్ధంతిని అధికారికంగా చేస్తారని ఎవరూ ఊహించి ఉండరని చెప్పారు. గద్దర్ జయంతి, వర్ధంతిని అధికారికంగా చేయాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారని అన్నారు. పాట, మాటతో లక్షలాదిమందిని ప్రభావితం చేశారని చెప్పుకొచ్చారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమం కోసం గద్దర్ ప్రత్యేక పాట రాశారని గుర్తుచేశారు. గద్దర్ పాట తెలంగాణ ప్రజలను కదిలించిందని చెప్పారు. ఐదుగురికి పద్మ అవార్డులు ఇవ్వాలని కేంద్రానికి ప్రతిపాదన చేశామని చెప్పారు. గద్దర్, గోరటి వెంకన్న తదితరులకు ఇవ్వాలని లేఖ రాశామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు.

## రాష్ట్రపతి పట్ల కాంగ్రెస్ పరివారం అహంకారం

- గిరిజన మహిళ పట్ల ఇంతటి దురహంకారమా
- సోనియా, రాహుల్ తీరుపై మండిపడ్డ మోడీ
- రాష్ట్రపతి ప్రసంగంపై సోనియా, రాహుల్ విమర్శలు
- ఎస్సీ,ఎస్టీలంటే కాంగ్రెస్‌కు గౌరవం లేదు
- తీవ్రంగా స్పందించిన బిజెపి అధ్యక్షుడు నడ్డా
- రాష్ట్రపతి ముర్ముపై సోనియా అసహజ వ్యాఖ్యలు
- తీవ్రంగా ఖండించిన రాష్ట్రపతి భవన్
- సోనియాది పూర్ టేస్ట్ అంటూ కామెంట్స్

న్యూఢిల్లీ,జనవరి31(సాక్ష్యం):
రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పట్ల కాంగ్రెస్ నాయకత్వం అహంకారం, అగౌరవాన్ని ప్రదర్శిస్తోందని మోడీ ఆరోపించారు. ‘షాహి పరివార్(రాజకుటుంబం) అహంకారాన్ని చూడండి. గిరిజన నేపథ్యం నుంచి వచ్చి ప్రెసిడెంట్ ద్రౌపది ముర్మని అవమానించారు. షాహి కుటుంబ సభ్యుడు ఒకరు ప్రసంగాన్ని ‘బోరింగ్‘ అని అభివర్ణించారు. మరొకరు పాపం అంటూ గిరిజనులను అవమానించారు‘ అని సోనియా గాంధీ పేరుని నేరుగా ప్రస్తావించకుండా ప్రధాని విమర్శించారు. బడ్జెట్ సమావేశాలకు ముందు పార్లమెంట్ సంయుక్త సమావేశంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించారు. ఈ ప్రసంగంపై ప్రతిపక్ష కాంగ్రెస్, ఇతర ప్రతిపక్ష పార్టీలు పెదవివిరిచాయి. అయితే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ రాష్ట్రపతిని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. ఢిల్లీ ద్వారకలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని నరేంద్రమోడీ, సోనియా గాంధీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గిరిజన వర్గం నుంచి వచ్చిన రాష్ట్రపతిని అవమానించారని మండిపడ్డారు.రాష్ట్రపతి ప్రసంగం తర్వాత సోనియా గాంధీ మాట్లాడుతూ.. ‘రాష్ట్రపతి చివరికి అలసిపోయారు. ఆమె మాట్లాడలేకపోయింది, పాపం‘ అని సోనియా గాంధీ అన్నారు. రాహుల్ గాంధీ ప్రసంగాన్ని ‘బోరింగ్‘ అని అన్నారు. ఈ వ్యాఖ్యలపై బీజేపీ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. రాజ్యాంగంగా అత్యున్నత పదవిని కాంగ్రెస్ అవమానించిందని, గిరిజనులపై కాంగ్రెస్ వైఖరిని ఇది స్పష్టం చేస్తుందని ఆరోపించింది. అయితే, తన తల్లి సోనియాగాంధీ వ్యాఖ్యలపై ఎంపీ ప్రియాంకా గాంధీ వివరణ ఇచ్చారు. ’ నా తల్లి 78 ఏళ్ల మహిళ. రాష్ట్రపతి సుదీర్ఘ ప్రసంగం ద్వారా అలసిపోయినట్లు మాత్రమే చెప్పారు. రాష్ట్రపతిపై తమకు పూర్తి గౌరవం ఉందని, ఈ విషయాన్ని మీడియా వక్రీకరించడం దురదృష్టకరం‘ అని ఆమె అన్నారు. రాష్ట్రపతి ప్రసంగంపై ప్రతిపక్షాలు దాడిని షురూ చేశాయి. పార్లమెంటు ప్రాంగణంలో రాష్ట్రపతి ప్రసంగంపై గాంధీ కుటుంబం చేసిన కామెంట్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంతో పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. అయితే బడ్జెట్ సెషన్ సందర్భంగా రాష్ట్రపతి ప్రసంగం గురించి కాంగ్రెస్ ఎంపీ సోనియా గాంధీ మాట్లాడుతూ, ద్రౌపది ముర్ము చాలా అలసిపోయిందని.. పూర్ లేడీ అని వ్యాఖ్యానించారు.

రాహుల్ గాంధీ ప్రెసిడెంట్ ప్రసంగం ‘బోరింగ్‘ అని వ్యాఖ్యానించారు. అసలేం జరిగిందంటే.. రాష్ట్రపతి ప్రసంగం అనంతరం గాంధీ కుటుంబ సభ్యులు పార్లమెంట్ వెలుపలకు వచ్చారు. ఆ సమయంలో.. మీడియా వాళ్లు వారి స్పందనను తెలుసుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో సోనియా తొలుత ప్రెసిడెంట్ ప్రసంగాన్ని ఫాల్స్ ప్రామిస్ అని అభివర్ణించారు.

అప్పుడు పక్కనే ఉన్న రాహుల్ బోరింగ్ అని వ్యాఖ్యానించారు. ఆపై సోనియా గాంధీ బదులిస్తూ, ‘చివరికి రాష్ట్రపతి చాలా అలసిపోయారు. ఆమె మాట్లాడలేకపోయింది. పూర్ థింగ్‘ అని అన్నారు. ఈ సమయంలో ప్రియాంక గాంధీ కూడా ఉన్నారు, కానీ ఆమె ఏమీ మాట్లాడలేదు. ÷ాష్ట్రపతిపై ఈ కామెంట్స్ చేయడాన్ని బీజేపీ తీవ్రంగా ఖండించింది. ఈ వ్యాఖ్య దేశంలోని మొదటి గిరిజన మహిళా రాష్ట్రపతిని అవమానించడమేనని పేర్కొంది. ఈ వ్యాఖ్య కాంగ్రెస్ నీచ రాజకీయ స్వభావాన్ని బహిర్గతం చేస్తుందని బీజేపీ సీనియర్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఈ అంశంపై కేంద్ర మంత్రి జేపీ నడ్డా తీవ్రంగా స్పందించారు. గౌరవనీయులైన భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముపై సోనియా చేసిన కామెంట్స్‌ను తనతో పాటు ప్రతి బీజేపీ కార్యకర్త ఖండిస్తున్నట్లు చెప్పారు. ఇటువంటి పదాలను ఉద్దేశపూర్వకంగా వాడటం ద్వారా కాంగ్రెస్ పార్టీ పేద, గిరిజన వ్యతిరేక వైఖరి స్పష్టమైందన్నారు. గౌరవనీయులైన రాష్ట్రపతికి, భారతదేశంలోని గిరిజన సంఘాలకు కాంగ్రెస్ పార్టీ బేషరతుగా క్షమాపణ చెప్పాలని జేపీ నడ్డా డిమాండ్ చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంపై కాంగ్రెస్ అగ్రనేత, రాజ్యసభ ఎంపీ సోనియా గాంధీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. సోనియా గాంధీ వ్యాఖ్యలపై ఇప్పటికే బీజేపీ నేతలు విరుచుకుపడుతుండగా.. తాజాగా సోనియా గాంధీ కామెంట్స్‌పై రాష్ట్రపతి కార్యాలయం స్పందించింది. సోనియా వ్యాఖ్యలకు ధీటుగా అదే రేంజ్‌లో సెటైరికల్‌గా రాష్ట్రపతి కార్యాలయం కౌంటర్ ఇచ్చింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్మ పార్లమెంట్లో చేసిన ప్రసంగంపై సోనియా గాంధీ వ్యాఖ్యలు దురదృష్టకరం. ఆమె వ్యాఖ్యలు పూర్తిగా ఖండించదగినవి. రాష్ట్రపతి ప్రసంగంపై సోనియా గాంధీది పూర్ టేస్ట్ అంటే పేలవమైన అభిరుచి అంటూ రాష్ట్రపతి కార్యాలయం కౌంటర్ ఇచ్చింది. సోనియా కామెంట్స్‌కు ఏకంగా రాష్ట్రపతి ఆఫీస్ రియాక్ట్ కావడం దేశ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

పార్లమెంట్ సమావేశాల నేపథ్యంలో శుక్రవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్మ పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ క్రమంలోనే రాష్ట్రపతి




ప్రసంగంపై సోనియా గాంధీ స్పందించారు. పార్లమెంట్ ప్రాంగణంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ.. ‘ప్రసంగం చివరికి రాష్ట్రపతి చాలా అలసిపోయారు. ఆమె మాట్లాడలేకపోయింది. అంతగా చదవాల్సింది కాదు. పూర్ థింగ్‘ అంటూ ప్రెసిడెంట్ స్పీచ్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. సోనియా వ్యాఖ్యలపై బీజేపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగ బద్ధమైన అత్యున్నత స్థానంలో ఉన్నప్పటికీ గిరిజనులను అవమానించడం కాంగ్రెస్‌కు అలవాటు అయిపోందని బీజేపీ నేతలు విమర్శలు గుప్పించారు. ఆదివాసీ, గిరిజనులు అంటే కాంగ్రెస్ కు చిన్నచూపని.. సోనియా గాంధీ వ్యాఖ్యలతో ఆ విషయం మరోసారి స్పష్టమైందన్నారు.

## వారం రోజులుగా తల్లి శవంతో ఇంట్లోనే కూతుళ్లు

### అంత్యక్రియలకు డబ్బులు లేక ..ఎవరికీ చెప్పలేదన్న వాదన
### తల్లి మరణంతో డిప్రెషన్‌లోకి వెళ్లారని మరో కథనం
### విషయం తెలుసుకుని దర్యాప్తు చేపట్టిన పోలీసులు

హైదరాబాద్,జనవరి31(సాక్ష్యం):
అకస్మాత్తుగా తల్లి మరణం.. ఆమె ఇద్దరు కుమార్తెలను మానసికంగా కుంగిపోయేలా చేసింది. ఏం చేయాలో తెలియని పరిస్థితుల్లో తల్లి మృతదేహంతో ఒకే ఇంట్లో నాలుగు రోజులుగా ఉండిపోయారు కుమార్తెలు. ఈ హృదయవిదారక ఘటన సికింద్రాబాద్ వారాసిగూడలో ఆలస్యంగా వెలుగుచూసింది.వివరాల్లోకి వెళ్తే.. సికింద్రాబాద్ వారాసిగూడ పోలీసుస్టేషన్ పరిధిలోని బౌద్ధనగర్‌లో లలిత అనే మహిళ మృతిచెందారు. ఇంట్లో నుంచి దుర్వాసన రావడంతో స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న పోలీసులు.. లలిత మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. లలిత చనిపోయి నాలుగు రోజులవుతోందని పోలీసులు భావిస్తున్నారు.

ఆమె గుండెపోటుతో మరణించిందని పోలీసులు ప్రాథమికంగా నిర్ధరణకు వచ్చారు. తల్లి అకస్మాత్తుగా చనిపోవడంతో ఆమె ఇద్దరు కుమార్తెలు రవళిక, యశ్విత మానసిక ఒత్తిడికి గురయ్యారు. ఏం చేయాలో తెలియక నాలుగు రోజులపాటు అదే ఇంట్లో ఒక గదిలో తల్లి మృతదేహాన్ని ఉంచి, మరో గదిలో వారిద్దరూ ఉన్నట్లు తెలుస్తోంది. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని వారాసిగూడ పోలీసులు తెలిపారు. అయితే మరో కథనం కూడా ఇందులో ఉంది. సికింద్రాబాద్ వారాసిగూడలో వెలుగులోకి వచ్చిన ఘటన.. అందరికీ కన్నీళ్లు తెప్పిస్తుంది. తల్లి చనిపోయి వారం రోజులు అవుతుంటే.. అంత్యక్రియలకు డబ్బులు లేక ఇంట్లోనే వారం రోజులు.. తల్లి శవంతో గడిపిన ఆ ఇద్దరు పిల్లల మానసిక పరిస్థితి ఏంటన్నది చర్చ సాగుతోంది.

బౌద్ధనగర్‌లో లలిత (45) తన ఇద్దరు కూతుర్లు రవళిక (25), అశ్విత (23)తో కలిసి నివాసం ఉంటుంది. కరోనా సమయంలో లలిత భర్త కుటుంబాన్ని వదిలి ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. అప్పటి నుంచి ఇద్దరు ఆడకూతుర్ల బాగోగులు లలితనే చూసుకుంటుంది. ఈ క్రమంలోనే లలిత అనారోగ్యానికి గురి అయ్యింది. ట్రీట్మెంట్ చేయించుకునేందుకు డబ్బులు లేకపోవడంతో అలాగే ఇంట్లో ఉంటుంది. దీంతో ఆరోగ్యం మరింత విషమించి జనవరి 23న అంటే తొమ్మిది రోజుల క్రితం లలిత మరణించింది. తల్లి మరణంతో డిప్రెషన్ లోకి వెళ్లిన కూతుర్లు.. దహన సంస్కారాలకు డబ్బులు లేక తల్లి మరణవార్తను ఎవరికీ చెప్పలేదు. ఇంట్లో నుంచి దుర్వాసన రావడంతో అనుమానం వచ్చిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.

పోలీసులు వచ్చి చూడగా లలిత మృతి చెంది ఉంది. కూతుళ్లను ప్రశ్నించగా.. జనవరి 23వ తేదీన తమ తల్లి చనిపోయిందని.. అంత్యక్రియలకు డబ్బులు లేకపోవడంతో విషయాన్ని ఎవరికీ చెప్పలేదన్నారు. మొదట ఖంగుతున్న పోలీసులు.. చివరకు అర్థం చేసుకుని లలిత మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. తల్లి శవంతోటే ఇద్దరు కూతుర్లు తొమ్మిది రోజుల పాటు ఇంట్లో ఉన్నారన్న విషయం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. లలిత మృతికి గల కారణం ఏంటన్న దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

## మృతుల ఒక్కో కుటుంబానికి కు 50 లక్షలు ఎక్స్గ్రేషన్ ఇవ్వాలి

### ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్

సాక్ష్యం ములుగు ప్రతినిధి జనవరి 31



ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర%శీ% లో అలహాబాద్ వద్ద పన్నెండు సంవత్సరాలకు ఒక్కసారి వచ్చే మహా కుంభమేళాకు అత్యధిక%శీ% గా దేశ నలుమూలల ప్రజలు వస్తారు అని తెలిసిన కూడా ముందు జాగ్రత్త లు తీసుకోకుండా అజాగ్రత్త తో నిర్లక్ష్యం వహించిన %బజూ% ప్రభుత్వం 123 దేశాల నుండి 40 కోట్ల వరకు జనం వస్తారు అని అంచనా వేసిన %బజూ% సర్కార్ కచ్చితంగా బాధ్యత వహించాలి కుంభమేళా అంటే పవిత్ర మైన కాడ పండుగ ఆ కుంబమేల కు పవిత్ర స్నానాలు ఆచరిస్తున్న భక్తులు తొక్కిసలాటలో మరణించడం బాధాకరమన్నారు. ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది భక్తులు కుంభమేళాలో పాల్గొంటున్న నేపథ్యంలో సరైన ఏర్పాట్లు కల్పించి తగు రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపిన ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్

## గుండె సంబంధిత సమస్యలు నిర్ధారణ పరీక్షలు శిబిరం ఏర్పాటు

సాక్ష్యం ములుగు ప్రతినిధి జనవరి 31

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. గోపాలరావు అపోలో ఆసుపత్రి హైదరాబాద్ వారి సహకారంతో 30బి1బి25 రోజున ,ఆర్. బి. ఎస్. కే .డైక్ (%ణజు×జ%) ఎంజీఎం హాస్పిటల్ వరంగల్ లో గుండెకు







సంబంధించిన అనారోగ్య సమస్యల నిర్ధారణ పరీక్షల శిబిరాన్ని నిర్వహించారని, ఈ శిబిరంలో పుట్టుకతో గుండెలో రంధ్రం, శ్వాస తీసుకోవడం లో ఇబ్బందులు ,గుండె శబ్దంలో మార్పులు, చాతిలో నొప్పి, బరువు పెరగకపోవడం లాంటి సమస్యలు ఉన్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించి, గుండె సంబంధిత వ్యాధులను గుర్తించినారు. ఈ క్రమంలో ములుగు జిల్లా నుండి ఆర్. బి. ఎస్. కే .వాహనం ద్వారా ఉచిత రవాణాతో, ఆర్ .బి. ఎస్. కే .వైద్య బృందం 27 మంది పిల్లలను శిబిరానికి తీసుకుపోయి, పరీక్షలు జరిపించినారు. ఏడుగురు(7) పిల్లలను గుర్తించారని, అందులో ఐదుగురికి(5) గుండె శస్త్ర చికిత్స అవసరమని, మరో(2) ఇద్దరికి రెండు నెలల తర్వాత మళ్లీ పరీక్షలు నిర్వహించి గుండె సమస్యకు నిర్ధారణకు వస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్బిఎస్కే ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్. రణధీర్ ,ఆర్బిఎస్కే కోఆర్డినేటర్ డాక్టర్. నరహరి, డాక్టర్. శ్రీలత ,డాక్టర్. స్వప్న, డాక్టర్ .ప్రత్యూష ,డాక్టర్. వెంకటేష్ ,డాక్టర్. నవీన్ ఏ.ఎన్.ఎం .లు రమా ,సుభాషిని, నాగమణి ,స్వరూప, విజయ పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమం కి క్వింట బియ్యం అందించిన నాయకులు

సాక్ష్యం ములుగు ప్రతినిధి జనవరి 31

మంత్రివర్యులు దనసరి అనసూయ సీతక్క ఆదేశాలమేరకు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనలమేరకు కాంగ్రెస్ పార్టీ కన్నాయిగూడెం మండల ఇంచార్జి జాడి రాంబాబు. తుడుందెబ్బ వారి ఆధ్వర్యంలో కన్నాయిగూడెం మండల కేంద్రంలో ఆదివాసి ప్రజా యుద్ధ వీరుడు కొమరం భీం విగ్రహావిష్కరణ లోని అన్నదాన కార్యక్రమానికి క్వింటా రైస్ ఆర్థిక కమిటీ అధ్యక్షులు పీర్ల శ్రీనివాస్ కి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు పోడం బాబు,విద్యార్థి యూనియన్ రాష్ట్ర నాయకులు శ్రీకాంత్,మేడారం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ శశిందర్,మాజీ డైరెక్టర్ పోడెం శోభన్,ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కమిటీ మెంబెర్ సునార్కని రాంబాబు,చొక్కారవు,నర్సింగరావు, సంతోష్, జాడి నరేష్, ఆలం సంతోష్, నాగేష్, నరేష్,తుడుందెబ్బ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ఆదివాసీ యువజన నాయకులు,ఆదివాసీ విద్యార్థి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు 03.02 .2025 నుండి ప్రారంభం

### జిల్లా ఇంటర్ విద్యాధికారి చంద్రకళ.

సాక్ష్యం ములుగు ప్రతినిధి జనవరి 31

ఫిబ్రవరి 3వ తేదీ నుండి 22వ తేదీ వరకు ప్రాక్టికల్ పరీక్షలు జరగనున్నాయని తెలిపినారు. ప్రాక్టికల్ పరీక్షల సన్నాహక సమావేశము ఈరోజు ములుగు జిల్లా జూనియర్ కళాశాల యందు నిర్వయించినారు. జిల్లా ఇంటర్ విద్యాధికారి పరీక్షా నిర్వహణకు గాను పరీక్షా కేంద్రాలలో కావలసిన ఏర్పాటులను ముందుగా ఏర్పాటు చేసుకోగలరని సూచనలు చేసినారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తలు పాటించాలని సూచించారు విద్యార్థులకు కావాల్సిన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసుకోవాలని, విద్యార్థులకు పరీక్షా సమయాలపై అవగాహన కల్పించాలని తెలిపినారు. ఈ సమావేశానికి, వీరేందర్ %ణజుజ –×% , శ్రీనివాసు – %ణజుజ –××% , ములుగు ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్, శ్రీమతి భగవద్ గీత మరియు జిల్లాలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాల ముఖ్య పర్యవేక్షణ అధికారులు సంబంధిత సబ్జెక్టు లెక్చరర్లు హాజరయినారు. ములుగు జిల్లాలో 1164 రెండవ సంవత్సరం జనరల్ విద్యార్థులు, 241 రెండవ సంవత్సరం ఒకేషనల్ విద్యార్థులు ప్రాక్టికల్ పరీక్షలకు హాజరు కానున్నారని అందుకు తగిన ఏర్పాట్లను, 13 పరీక్షా కేంద్రాలను ఏర్పాటుచేసినట్లు తెలిపారు.

## విద్యతో మీ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి

### సంద్రగూడెం గుత్తి కోయ గుంపు పిల్లలకు నోట్ పుస్తకాలు పంపిణీ

### కొత్త వ్యక్తులకు ఆశ్రయం కల్పించకూడదు.

### ఏటూరు నాగారం ఎస్ఐ తాజుద్దీన్

సాక్ష్యం ములుగు ప్రతినిధి జనవరి 31

విద్యతో మీ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఏటూరు నాగారం ఎస్ఐ తాజుద్దీన్ అన్నారు.
ములుగు జిల్లా ఎస్పీ శబరీష్. ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఆదేశాల మేరకు. సిఐ అనుముల శ్రీనివాస్ సూచనల మేరకు శుక్రవారం మండలంలోని సంద్రగూడెం గుత్తి కోయ గుంపును సందర్శించారు. గుత్తి కోయ గూడెంలో విద్యాభ్యసిస్తున్న పిల్లలకు నోట్ పుస్తకాలు. పెన్నులు. తిను బండారాలు పంపిణీ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ. చదువు అనేది ఒక నిచ్చెన లాంటిది మనం ఎంత చదివి ముందుకు వెళుతుంటే అంత పైకి మనల్ని తీసుకెళ్తుంది. నువ్వు చదివే ప్రతి పుస్తకం నీకు ఏదో ఒకటి నేర్పిస్తూనే ఉంటుంది దాన్ని నువ్వు గ్రహించినప్పుడే ఒక్కొక్క మెట్టు పైకి ఎక్కగలవు. గూడెంలో పిల్లలు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకొని తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని. చదువుకోవడం వల్ల కలిగే లాభాలు. గౌరవ మర్యాదలు చదువు ప్రాముఖ్యతను గుత్తి కోయ పిల్లలకు గుత్తి కోయలకు క్షుణ్ణంగా వివరించారు. గూడెంలో ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకొని రావాలని పోలీస్ శాఖ తరపున సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. గూడెంలో కొత్త వ్యక్తులకు ఆశ్రయం కల్పించకూడదని. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకూడదు. అన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్స్ సిఆర్పి ఎఫ్ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## "ఆర్టిస్ట్" సినిమా నుంచి 'చూస్తు చూస్తు...' సాంగ్ రిలీజ్, త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతున్న మూవీ

సంతోష్ కల్వచెర్ల, క్రిషేక పటేల్ జంటగా నటిస్తున్న సినిమా "ఆర్టిస్ట్". ఈ సినిమాను ఎస్ జేకే ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్ పై జేమ్స్ వాట్ కొమ్ము నిర్మిస్తున్నారు. రతన్ రిషి దర్శకత్వం వహిస్తున్నారు. "ఆర్టిస్ట్" మూవీ త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు ఈ సినిమా నుంచి 'చూస్తు చూస్తు..' పాటను విడుదల చేశారు.

'చూస్తు చూస్తు..' పాటను మ్యూజిక్ డైరెక్టర్ సురేష్ బొబ్బిలి బ్యూటిఫుల్ ట్యూన్ తో కంపోజ్ చేయగా.. రాంబాబు గోసాల క్యాచీ లిరిక్స్ అందించారు. కపిల్ కపిలన్ ఆకట్టుకునేలా పాడారు. చూస్తు చూస్తు పాట ఎలా ఉందో చూస్తే...'చూస్తు చూస్తు చూస్తు నిన్నే చూస్తుండిపోయా, చూస్తు చూస్తు నేనే నీవై పోయా, చూస్తు చూస్తు నువ్వే చేశావే మాయ...చూస్తు గుండెల్లోనే దాచా చెలియా..' అంటూ హీరో హీరోయిన్స్ మధ్య సాగే అందమైన ఈ పాటను హెూలీ పండుగ నేపథ్యంలో కలర్ ఫుల్ గా పిక్చరైజ్ చేశారు.



## ఘనం గా గద్దర్ 77వ జయంతి వేడుకలు

సాక్ష్యం ములుగు ప్రతినిధి జనవరి 31

ఘనంగా యుద్ధ నౌక గద్దర్ 77వ జయంతి వేడుకలు ములుగు జిల్లా ఏటూరు నాగారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనం గా నిర్వహించారు.గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మంత్రి సీతక్క ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు పైడకుల అశోక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న. సూచనల మేరకు తెలంగాణ తొలిదశ మలిదశ ఉద్యమకారులు బడుగు బలహీన వర్గాల సమస్యలను మాట ద్వారా పాట ద్వారా ఆయా ప్రభుత్వాలకు తెలియజేస్తూ అణగారిన బడుగు బలహీన వర్గాల సమస్యల కొరకు ఆయా ప్రభుత్వ రాజకీయ నాయకులను నిలదీసినటువంటి ప్రజా నాయకుడు



కళాకారుడు ప్రజా యుద్ధనౌక ప్రియతమ నాయకులు స్వర్గీయ శ్రీ గద్దర్ అన్న జయంతి వేడుకలు ఏటూరు నాగారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం శుక్ర వారం మండల అధ్యక్షుడు చిటమట రఘు ఆధ్వర్యంలో ఘనం గా నిర్వహించారు.ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, జిల్లా అధికార ప్రతినిధి ముక్కెరలాలయ, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింగరావు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, యూత్ మండల అధ్యక్షుడు గద్దల నవీన్, యూత్ అధ్యక్షుడు బండారులక్కీ,టౌన్, కొండాయి గ్రామ కమిటీ అధ్యక్షులు ఆలం నాగార్జున బొచ్చు మహేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొప్పుల శ్రీనివాస్, మండల మహిళా కోఆర్డినేటర్ గీకురు భాగ్య,మండల మహిళా ప్రధాన కార్యదర్శి చిక్కుల్ల మానస, ఎస్టీ సేల్ మండల అధ్యక్షుడు చేలా వినయ్, మాజీ ఎంపీటీసీ కొప్పుల శ్రీను,మండల నాయకులు గంపల శివ కందుకూరు రతన్, ఆలీ, కొమరం లక్షికంత బొచ్చు భద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## తండేల్' ట్రైలర్ ఫెంటాస్టిక్ గా వుంది. నాగచైతన్య అమెజింగ్ యాక్టర్. సినిమా చాలా పెద్ద విజయం సాధించాలి: హిందీ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో బాలీవుడ్ సూపర్ స్టార్ అమీర్ ఖాన్

### -'తండేల్' లాంటి గొప్ప సినిమాలో పార్ట్ కావడం నా అదృష్టం: యువ సామ్రాట్ అక్కినేని నాగచైతన్య

యువ సామ్రాట్ అక్కినేని నాగచైతన్య, సాయి పల్లవి హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'తండేల్'. చందూ మొండేటి దర్శకత్వంలో మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో గీతాఆర్ట్స్ బ్యానర్‌పై ఫ్యాషనేట్ ప్రొడ్యూసర్ బన్నీవాసు నిర్మించిన ఈ చిత్రం ఫిబ్రవరి 7న ప్రపంచ వ్యాప్తంగా భారీగా విడుదల కానుంది. ఇప్పటికే రిలీజైన ప్రమోషన్స్ కంటెంట్ హ్యూజ్ బజ్ ని క్రియేట్ చేసింది. ఈ రోజు బాలీవుడ్ సూపర్ స్టార్ అమీర్ ఖాన్ ఈ మూవీ హిందీ ట్రైలర్‌ను ముంబైలో లాంచ్ చేశారు.



ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో బాలీవుడ్ సూపర్ స్టార్ అమీర్ ఖాన్ మాట్లాడుతూ.. మీ అందరి ప్రేమకి ధన్యవాదాలు. అరవింద్ గారు నాకు బ్రదర్ లాంటివారు. తండేల్ ఫిబ్రవరి 7న వస్తుంది. అలాగే మా అబ్బాయి నటించిన సినిమా కూడా అదే రోజు వస్తుంది. అయినా పర్లేదు ఈ సినిమా ట్రైలర్ లాంచ్ కి వస్తానని చెప్పాను. కథ బావుంటే ఎన్ని సినిమాలు అయినా ఆడియన్స్ చూస్తారు. తండేల్ ట్రైలర్ నాకు చాలా నచ్చింది. ఫెంటాస్టిక్ గా ఉంది. డైరెక్టర్ చాలా అద్భుతంగా తీశారు. మ్యూజిక్ ఫెంటాస్టిక్ గా ఉంది. దేవిశ్రీ చేసిన డింకచిక డింకచిక సాంగ్ నా ఫేవరెట్. బేసిగ్గా నాకు డాన్స్ చేయడం ఇష్టం ఉండదు కానీ డాన్స్ చేయడం స్టార్ట్ చేస్తాను. తండేల్ ట్రైలర్ లో హార్ట్ టచింగ్ ఎమోషన్స్ వున్నాయి. చైతన్య ఫెంటాస్టిక్ యాక్టర్. ఐడియల్ కోస్టార్. తనతో వర్క్ చేయడం చాలా అమెజింగ్ ఎక్స్ పీరియన్స్. తను మంచి హ్యూమన్ బీయింగ్. సాయి పల్లవి కూడా చాలా మంచి పెర్ఫార్మర్. ఈ సినిమా చాలా పెద్ద విజయం సాధించాలి. టీమ్ అందరికీ ఆల్ ది వెరీ బెస్ట్' అన్నారు.

యువ సామ్రాట్ అక్కినేని నాగచైతన్య మాట్లాడుతూ.. వెరీ గుడ్ ఈవెనింగ్ టు ఎవ్రీ వన్. సాయి పల్లవి తో చేసిన లవ్ స్టోరీ ట్రైలర్ ని అమీర్ ఖాన్ గారు చూసి చాలా బాగుందని మెసేజ్ పెట్టారు. ఆ సినిమా పెద్ద హిట్ అయ్యింది. ఇప్పుడు తండేల్ ట్రైలర్ ని అమీర్ ఖాన్ గారు లాంచ్ చేయడం చాలా బలాన్ని ఇచ్చింది. ఆయన ట్రైలర్ లాంచ్ చేయడం నాకు మ్యాజికల్ మూమెంట్. లాల్ సింగ్ సినిమా అమీర్ గారితో చేయడం నాకు గ్రేట్ ఎక్స్పీరియన్స్. ఆరు నెలల్లో ఆయన దగ్గర నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను. కథ చెప్పినప్పుడే నాకు చాలా ఎక్సైటింగ్ గా అనిపించింది. ఇది ఒక బ్యూటిఫుల్ లవ్ స్టోరీ. శ్రీకాకుళం వెళ్లి అక్కడ మత్స్యకారుల్ని కలుసుకోవడం జరిగింది. వాళ్ళ చెప్పిన సంఘటనలు విన్నప్పుడు ఈ సినిమా నాకు ఎంత ఛాలెంజింగ్ గా ఉంటుందో అర్థమైంది. ఇలాంటి కథలు యాక్టర్స్ కి చాలా అరుదుగా వస్తాయి. ఇది నాకు ఒక పెద్ద ఆపర్చునిటీ. ఇలాంటి సినిమాల్లో పార్ట్ కావడం అదృష్టంగా భావిస్తున్నాను. నన్ను ట్రస్ట్ చేసిన అరవింద్ గారికి థాంక్యూ. ఈ లుక్ లోకి ట్రాన్స్ఫర్ కావడానికి ఏడాదిన్నర పట్టింది. అరవింద్ గారు ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా ఈ సినిమాని తీశారు. అరవింద్ గారితో చేసిన 100% లవ్ నా కెరీర్ లో ఒక టర్నింగ్ పాయింట్. తండేల్' కూడా మరో టర్నింగ్ పాయింట్ అవుతుందని భావిస్తున్నాను.చందు చాలా అద్భుతంగా సినిమాని తీశాడు. దేవిశ్రీ పాటలు ఇప్పటికే చార్ట్ బస్టర్స్ అయ్యాయి. సాయి పల్లవి చాలా అద్భుతంగా నటించింది. మీరంతా ఫిబ్రవరి 7న సినిమాని ఎంజాయ్ చేస్తారని కోరుకుంటున్నాను. జునైద్ సినిమాకు కూడా ఆల్ ది వెరీ బెస్ట్' అన్నారు.

నిర్మాత అల్లు అరవింద్ మాట్లాడుతూ.. తండేల్ సినిమాతో పాటే అమీర్ ఖాన్ గారి అబ్బాయి సినిమా రిలీజ్ అవుతుంది. అయితే నేను ఇక్కడ సినిమా చేసిన సూపర్ స్టార్ ఒక్కరే. ఆయనకి ఫోన్ చేసి ట్రైలర్ లాంచ్ గురించి చెప్పాను. 'ఏం పర్లేదు.. రెండు సినిమాలు అద్భుతంగా ఆడుతాయి. నేను వస్తున్నాను'అన్నారు. ఆయన కైండ్ హార్ట్ కి థాంక్ యూ. తండేల్ నిజంగా జరిగిన కథ. వైజాగ్ తీర ప్రాంతంలోని కొందరు వ్యక్తులు చేపల వేటకు గుజరాత్ వెళ్లి పొరపాటున బోర్డర్ క్రాస్ చేసి పాక్ సైన్యం చేతిలో చిక్కుకొని జైలు పాలైనవారి కథ. నిజ జీవితంలోని వ్యక్తులని కలసి వారితో మాట్లాడటం జరిగింది. దర్శకుడు చందు ఈ కథని అద్భుతంగా తీర్చిదిద్దాడు. జైలు సీన్స్, విలేజ్ సీన్స్, లవ్ స్టోరీ ఆడియన్స్ ని విశేషంగా ఆకట్టుకుంటాయి. సాయి పల్లవి చాలా చక్కగా పెర్ఫార్మ్ చేసింది. నాగ చైతన్య తన కెరీర్ బెస్ట్ పెర్ఫార్మెన్స్ ఇచ్చారు. ఆయన కెరీర్ తండేల్ తర్వాత తండేల్ కి ముందు అన్నట్టుగా వుంటుంది. ఈ సినిమా కోసం ఏడాదిన్నర పాటుగా నిరంతరం కష్టపడ్డారు. దేవిశ్రీ చార్ట్ బస్టర్ మ్యూజిక్ ఇచ్చాడు. పాటలన్నీ సూపర్ హిట్ అయ్యాయి. టీం అందరికీ పేరుపేరునా థాంక్ యూ' అన్నారు.

డైరెక్టర్ చందూ మొండేటి మాట్లాడుతూ...అమీర్ ఖాన్ గారితో స్టేజ్ ని షేర్ చేసుకోవడం చాలా ఆనందంగా ఉంది అమీర్ గారి సినిమాల్లో ఆరు నెలలపాటు అసిస్టెంట్ డైరెక్టర్ గా పనిచేయాలని ఉంది.తర్వాత ఆయనకి ఒక కథ చెప్పాలని ఉంది. అది నా సిన్సియర్ రిక్వెస్ట్. (నవ్వుతూ). ఇది బ్యూటీఫుల్ లవ్ స్టోరీ. రాజు అనే క్యారెక్టర్ కరాచీలో తన మనుషుల కోసం ఏం చేశాడనేది కూడా చాలా ఆసక్తికరంగా వుంటుంది. దేవిశ్రీ మ్యూజిక్ తో పాటు రైటింగ్ లో కూడా తన కాంట్రీబ్యుషన్ వుంది' అన్నారు
రాక్ స్టార్ దేవిశ్రీప్రసాద్ మాట్లాడుతూ.. అందరికీ గుడ్ ఈవెనింగ్. అమీర్ సార్ వి లవ్ యు. తండేల్ సినిమాకి అమీర్ ఖాన్ గారు సపోర్ట్ చేయడం చాలా ఆనందంగా ఉంది. ఆయన్ని కలవడం గర్వంగా ఉంది. ఇండియన్ సినిమాకి ఆయన కాంట్రిబ్యూషన్ వెలకట్టలేనిది. ముంబై ఆడియన్స్ నా పాటలకు ఎప్పుడు కూడా చాలా గ్రేట్ రెస్పాన్స్ ఇచ్చారు. అల్లు అరవింద్ గారికి థాంక్యూ. గీత ఆర్ట్స్ అద్భుతమైన చిత్రాలన్నీ నిర్మిస్తుంది. తండేల్ ని కూడా చాలా అద్భుతంగా తీర్చిదిద్దారు. ఇది చాలా గ్రేట్ జర్నీ. డైరెక్టర్ చందు చాలా అద్భుతమైన కథను రాశారు. సినిమాని హార్ట్ టచింగ్ గా తీశారు. నాగచైతన్య ఫెంటాస్టిక్ గా పెర్ఫార్మ్ చేశారు. ఈ క్యారెక్టర్ కోసం ఆయన బీస్ట్ మోడ్ లోకి ట్రాన్స్ఫర్ అయ్యారు. సాయిపల్లవి మార్వలెస్ గా యాక్ట్ చేసింది. వారి కెమిస్ట్రీ మీ అందరిని ఆకట్టుకుంటుంది. లిరిక్ రైటర్స్ కి, టెక్నీషియన్స్ కి, మ్యూజిషియన్స్ కి అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. తప్పకుండా మీ అందరికీ ఈ సినిమా నచ్చుతుంది'అన్నారు.

## ఇంటింటికి వెళ్లి మిషన్ భగీరథ త్రాగునీటి సరఫరా పై ఆరా తీయాలి.

### ఫిబ్రవరి, మార్చి , ఏప్రిల్ మూడు నెలలకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలి: జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

సాక్ష్యం ములుగు ప్రతినిధి జనవరి 31: ఇంటింటికి వెళ్లి మిషన్ భగీరథ త్రాగునీటి సరఫరా పై ఆరా తీయాలని, ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ మూడు నెలలకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మిషన్ భగీరథ వాటర్ సప్లై పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవికాలం సమీపిస్తున్నందున ముందస్తు చర్యల్లో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి మిషన్ భగీరథ వాటర్ సప్లై గురించి అడిగి తెలుసుకుని ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ మూడు నెలలకు గాను ప్రణాళికలు రూపొందించుకోవాలని అధికారులను ఆదేశించారు.గత సంవత్సరం అనుభవంలో దృష్టి లో పెట్టుకొని వేసవిలో త్రాగునీటి సమస్యలు రాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సమీపంలో ఉన్న బావులు, చెరువులు, హ్యాండ్ పంపులు, లోకల్ బోర్వెల్స్, ట్యూబ్ వెల్స్, వ్యవసాయ బోర్లు గుర్తించి ముందస్తుగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో కే సురేష్ మిషన్ భగీరథ సి ఈ వరంగల్, మల్లేశం ఎస్ ఈ, ఆర్డబ్ల్యూఎస్ డీఈలు ఏఈలు, 9 మండలాల ఎంపీడీవోలు, ఎంపీలు, జిల్లాలోని పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.



## మాల ఉద్యోగుల సదస్సును జయప్రదం చేయండి

హత్నూర: మాల ఉద్యోగుల సంఘం జిల్లా సదస్సును జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బక్కన్న కోరారు. హత్నూర మండలం దౌల్తాబాద్ లో మాలల జిల్లా సదస్సు కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ జిల్లాలో మాలల ఐక్యత, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం మాల ఉద్యోగుల సంఘం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. అందులో భాగంగానే ఫిబ్రవరి 2న జిల్లా కేంద్రమైన సంగారెడ్డి అంబేద్కర్ జిల్లా సదస్సు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మాల ఉద్యోగులు పెద్ద సంఖ్యలో తల్లి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోజిల్లా గౌరవ అధ్యక్షులు మేకల విజయరావు, అనంతరం,శ్రీనివాస్, మోహన్ రాజ్, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు

## మంత్రి సీతక్క కి కృతజ్ఞతలు తెలిపిన ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల ప్రజానీకం.

ములుగు ప్రతినిధి జనవరి 31

ములుగు జిల్లా ఏటూరునాగారంలో మండల కేంద్రంలో ముక్కెర లాలయ్య ఇంటి నుండి గోదావరి కరకట్ట వరకు సిసి రోడ్డు సైడ్ డ్రైనేజి నిర్మాణం కోసం రెండు కోట్ల 70 లక్షల రూపాయలు మంజూరు చేసిన మంత్రి సీతక్క అందుకు గాను తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మరియు శిశు సంక్షేమ శాఖ ఆర్డబ్ల్యూఎఫ్ రూరల్ డెవలప్మెంట్ మంత్రివర్యులు సీతక్క కి కృతజ్ఞతలు ధన్యవాదములు తెలిపారు.


మండల కేంద్రంలోని రెండు కోట్ల 70 లక్షల రూపాయల రోడ్డును ఏటూరునాగారం మండలం పార్టీ అధ్యక్షులు చిటమట రఘు ఆధ్వర్యంలో బ్లాక్



కాంగ్రెస్ అధ్యక్షులు ఈర్సవడ్ల వెంకన్న జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు అయూబ్ సూచన ప్రకారం %ూ= ఇజు% నరేష్ తో సిసి రోడ్డును పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న,జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి అయూబ్ ఖాన్,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ఖలీల్ ఖాన్, జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, పిఎసిఎస్ వైస్ చైర్మన్ చెన్నూరి బాలరాజు, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నరసింహారావు, మండల ఉపాధ్యక్షుడు ఎండి రియాజ్,మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు సర్వ అక్షిత్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి ఎండి గౌస్ పాషా,జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు కట్కూరి రాధిక,మాజీ సర్పంచ్ %డ% మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు చెల వినయ్,మాజీ ఉప సర్పంచ్ కర్ల అరుణ, టౌన్ బీసీ సెల్ అధ్యక్షులు వలస తిరుపతి, శివాలయం ఆలయ చైర్మన్ మాడుగురి ప్రసాద్,గంపల శివకుమార్, కందుకూరి రతన్, తూర్పాటి కుమారస్వామి, మాజీ ఎంపీటీసీ కొప్పుల శ్రీనివాస్, టౌన్ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు ఈరవేణి రామ్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

## మాస్ కా దాస్ విశ్వక్సేన్, ఆకాంక్ష శర్మ, రామ్ నారాయణ్, సాహు గారపాటి, షైన్ స్క్రీన్స్ 'లైలా' నుంచి పెంచల్ దాస్, మధుప్రియ పాడిన ఓహెూ రత్తమ్మ సాంగ్ రిలీజ్

మాస్ కా దాస్ విశ్వక్సేన్ యూనిక్ రొమాంటిక్ యాక్షన్ ఎంటర్టైనర్ 'లైలా' ఎక్సయిటింగ్ ప్రమోషనల్ కంటెంట్‌తో స్ట్రాంగ్ బజ్ క్రియేట్ చేస్తోంది. విశ్వక్సేన్ సోను మోడల్, లైలాగా రెండు డిఫరెంట్ లుక్స్ లో కనిపించడం చాలా క్యురియాసిటీ పెంచింది. ఈ చిత్రానికి రామ్ నారాయణ్ దర్శకత్వం వహించారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించారు. టీజర్, మొదటి రెండు పాటలకు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈరోజు థర్డ్ సింగిల్ ఓహెూ రత్తమ్మ విడుదలైంది. లియోన్ జేమ్స్ కంపోజ్ చేసిన ఓహెూ రత్తమ్మ అందరినీ అలరించే మాస్ ఫీస్ట్ అందిస్తుంది. ట్రాక్ థ్రింపింగ్ టెంపో ప్రారంభం నుండి ముగింపు వరకు హై ఎనర్జీ ఇచ్చింది. పెంచల్ దాస్, మధుప్రియల జానపద శైలి వోకల్స్ ఈ పాటకు మరింత ఆకర్షణ తీసుకొచ్చాయి, పెంచల్ దాస్ రూరల్, మాస్ సాహిత్యాన్ని అందించారు. సోషల్ మీడియా సెన్సేషనల్ ట్రాక్ కోయారే కోయ్ కోయ్ చేర్చడం పాటకు ఎక్స్ట్రా ఎంటర్ టైన్మెంట్ ని యాడ్ చేసింది. విశ్వక్‌సేన్ ట్రెడిషనల్ నుంచి అల్ట్రా-స్టైలిష్ వరకు వివిధ రకాల లుక్స్ తో ఆకట్టుకున్నారు, పాటకు డైనమిక్ ఎనర్జీ ని యాడ్ చేశాడు. అతని డ్యాన్స్ మూమెంట్స్ ఎలిగెంట్ గా వున్నాయి. ఆకాంక్ష శర్మ తన గ్లామర్ తో ఆకట్టుకుంది. సెట్టింగ్‌లు థీమ్‌కు పర్ఫెక్ట్ గా మ్యాచ్ అయ్యాయి. కొరియోగ్రఫీ వైబ్‌ను మరింతగా పెంచింది. ఈ పాట థియేటర్లలోకి వచ్చినప్పుడు ప్రేక్షకులు విజల్స్ కోయ్యడం ఖాయం. ఇది అభిమానులకు పూర్తి స్థాయి మాస్ విందు. లైలా చిత్రానికి స్క్రీన్‌ప్లే వాసుదేవ మూర్తి రాశారు, రిచర్డ్ ప్రసాద్ సినిమాటోగ్రఫీ నిర్వహిస్తున్నారు. బ్రహ్మ కడలి ఆర్ట్ డైరెక్టర్. లైలా ఫిబ్రవరి 14న బిగ్ స్క్రీన్స్ లో విడుదల కానుంది.



# సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన కల్పించాలి

**డ్రగ్స్ రహిత జిల్లాగా ములుగును తీర్చిదిద్దాలి,**

**మావోయిస్టు కార్యకలాపాలపై నిఘా పెట్టాలి,**

**ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండాలి**

**హెూంగార్డ్స్ ఆర్గనైజేషన్ అడిషనల్ డీజీపీ స్వాతి లాక్రా**

ములుగు ప్రతినిధి జనవరి 31

ములుగు జిల్లాలోని ప్రజలకు సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన కల్పించాలని, యువత డ్రగ్స్ కి బానిసలు కాకుండా చర్యలు తీసుకోవాలని డ్రగ్స్ రహిత జిల్లాగా ములుగును మార్చాలని, గ్రామీణ యువత నిషేధిత మావోయిస్టు భావజాలానికి లోను కాకుండా ఉద్యోగ అవకాశాలు కల్పించాలి అని, మావోయిస్టు కార్యకర్తలపై అనునిత్యం నిఘా ఉంచాలని, ములుగును మావోయిస్టు రహిత జిల్లాగా మార్చాలని ఆర్గనైజేషన్ హెూంగార్డ్స్ అడిషినల్ డీజీపీ స్వాతి లక్రా అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా ములుగు జిల్లా పోలీస్ తనిఖీకై ఈ రోజు ఉదయం ఆర్ అండ్ బి అతిధి గృహానికి చేరుకున్న అడిషినల్ డీజీపీ కి ములుగు జిల్లా ఎస్పీ డా.శబరీష్.పి ఐపీఎస్ పుష్పాగుచ్చాలు అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసులు గౌరవవందనం చేసారు. ఈ తనిఖీలో భాగంగా ఆర్ అండ్ బి అతిథి గృహంలో ములుగు జిల్లాకు చెందిన పోలీస్ అధికారులతో సమావేశమయిన అడిషినల్ డీజీపీ కి ముందుగా ములుగు జిల్లా విభాగం పనీతీరును, శాంతి భద్రత నియంత్రణలో భాగంగా





తీసుకుంటున్న ముందస్తు చర్యలపై జిల్లా ఎస్పీ పవర్ పాయింట్ ప్రజేంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీజీపీ మాట్లాడుతూ నేర నియంత్రణలో ములుగు జిల్లా పోలీస్ చేస్తున్న కృషిని, శాంతి భద్రతల్లో తీసుకుంటున్న రక్షణ చర్యలను, లోక్ అదాలత్ ద్వారా కేసుల సత్వర పరిష్కారానికి చేస్తున్న కృషిని ప్రశంసించారు. అలాగే మహిళలకు సంబంధించి ఫిర్యాదులకు అధిక ప్రధాన్యత ఇవ్వాల్సి వుంటుందని, మహిళ రక్షణకై ఏర్పాటయిన షీ టీం పట్ల ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, షీ టీంలో ఇచ్చే ఫిర్యాదుల విషయం అధికారులు సున్నితంగా వ్యహహరించాల్సి వుంటుందని, బాధితులకు న్యాయం కల్పించడంతో పాటు నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, డయల్ 100 నుండి వచ్చే ఫిర్యాదులపై స్టేషన్ అధికారులు, సిబ్బంది తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకోవాలని, సైబర్ నేరాలకు సంబంధించి వచ్చే ఫిర్యాదులపై స్టేషన్ అధికారులు తప్పక కేసు నమోదు చేయాలని, కోర్టుల్లో ట్రయల్స్ లో ఉన్న కేసులను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని, ప్రధానంగా విద్యార్థుల్లో ట్రాఫిక్, మత్తుపదార్థాలు , సైబర్ నేరాలు, ర్యాగింగ్‌లపై అవగాహన కల్పించేందుకు ప్రతి కళాశాలలో సేఫ్టీ వుమెన్, యాంటీ డ్రగ్స్, ట్రాఫిక్ స్టేఫ్టీ, ర్యాగింగ్ కు లోను కాకుండా యాంటీ ర్యాగింగ్ కమిటీలుఏక్లబ్స్‌ను ప్రతి పీఎస్ పరిధిలో ఏర్పాటు చేసి సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని, వీటిపై ప్రజలకు



అవగాహన కల్పించే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని, బాలకార్మికుల వ్యవస్థ నిర్మూలకోసం నిరంతరం తనిఖీలు కొనసాగించాలని అడిషనల్ డీజీపీ తెలిపారు. అనంతరం జాకారంలోని డిటిసి సెంటర్ ను, ఏఆర్ హెడ్ క్వార్టర్స్ లోని డాగ్ స్కాడ్, ప్రస్తుత డిపిఓ భవనాన్ని పరిశీలించారు.

ఈ కార్యక్రమములో ములుగు జిల్లా ఓఎస్డి గీతే మహేష్ బాబా సాహెబ్ ఐపీఎస్, ఏఆర్ అడిషనల్ ఎస్పీ సదానందం, ఏటూరునాగారం ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ ఐపీఎస్, ములుగు డి.ఎస్.పి రవీందర్ తో పాటు ఇన్స్‌స్పెక్టర్లు, ఆర్.ఐ లు ఎస్సైలు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణలో విద్యార్థులు ముఖ్య పాత్ర పోషించాలి : జిల్లా ఎస్పీ డి జానకి

మహబూబ్ నగర్ ప్రతినిది సాక్ష్యం జనవరి 31:

రోడ్డు ప్రమాదాల నివారణకు విద్యార్థులు ముఖ్య పాత్ర పోషించాలని జిల్లా ఎస్పీ డి జానకి పిలుపునిచ్చారు.శుక్రవారం36వ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల ముగింపు సందర్భాన్ని పురస్కరించుకుని, పాలమూరు యూనివర్శిటీలో ట్రాఫిక్ భద్రతపై అవగాహన









పెంపొందించేందుకు ప్రత్యేక సదస్సును రవాణా శాఖ మరియు పోలీసు శాఖ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్రాన్స్పోర్ట్ డిప్యూటీ కమిషనర్ కిషన్ అధ్యక్షత వహించారు.ఈ అవగాహన సదస్సుకు పాలమూరు యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి.శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై, రోడ్డు భద్రతా నియమాలను పాటించడం ఎంతటి ప్రాముఖ్యత కలిగి ఉందో వివరించారు. విద్యార్థులు, యువత రోడ్డు ప్రమాదాల నివారణలో కీలక పాత్ర పోషించగలరని ఆయన తెలిపారు. జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ డి. జానకి విశిష్ట అతిథిగా హాజరై, ట్రాఫిక్ నిబంధనలు, ప్రమాద నివారణ చర్యల గురించి వివరంగా మాట్లాడారు.రోడ్డు భద్రతా నియమాలను పాటించడం ద్వారా ప్రాణాలు రక్షించుకోవచ్చు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలి. మద్యం సేవించి వాహనం నడపకూడదు, కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. యువత రోడ్డు భద్రత గురించి ప్రత్యేక శ్రద్ధ వహించి, ఇతరులకు అవగాహన కల్పించాలి. రోడ్డు భద్రతకు సంబంధించిన వీడియోలు ను ప్రదర్శించారు.ఈ సందర్భంగా ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ విభాగం ఏర్పాటు చేసిన ప్రచార ర్యాలీలో విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు. సదస్సుకు హాజరైన విద్యార్థులు, పలువురు అధికారులు రహదారి భద్రత ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తామని రవాణా శాఖ, ట్రాఫిక్ పోలీసులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు, పియు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ చెన్నప్ప, ట్రాఫిక్ డిఎస్పీ సుదర్శన్, జాతీయరహదారి ప్రాజెక్టు మేనేజర్ దీప, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ భగవంత్ రెడ్డి, డిటిఓ రఘు కుమార్, ఎంవిఐ వాసుదేవ రావు,ఆర్టీఏ మెంబర్ ఎండి. సలీం పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి.

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

సాక్ష్యం ములుగు ప్రతినిధి జనవరి 31

సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, రహదారి భద్రత మన అందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రం లోని రవాణా శాఖ కార్యాలయం నుంచి జాతీయ రోడ్డు భద్రతా మసోత్సవం ముగింపు సందర్భంగా రహదారి సురక్ష అభియాన్-శ్రద్ధ రోడ్డు భద్రత అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. రహదారి భద్రత మన అందరి బాధ్యత సమాజిక బాధ్యతగా రోడ్డు



భద్రతపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలు రక్షించాలని అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాలు జనవరి 1 నాడు ప్రారంభించిదం జరిగిందన్నారు. జిల్లా లో రవాణా శాఖ అధికారులు, ట్రాఫిక్ రూల్స్ పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు.ప్రచారం సామాజిక బాధ్యతగా రోడ్డు భద్రత లో ప్రజలు భాగస్వామ్యం అయితే ప్రమాదాలు నివారించ వచ్చని ఆయన తెలిపారు. వాహనాలను అందరూ జాగ్రత్తగా నడపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ సంబంధిత అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి ఆహాలో స్ట్రీమ్ కానున్న "కాఫీ విత్ ఏ కిల్లర్"

ఆర్ పి పట్నాయక్ కథ రచనా దర్శకత్వంలో సెవెన్ హిల్స్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై సతీష్ నిర్మాతగా ఆహా ఓటిటిలో నేటి నుండి ప్రేక్షకులకు అందుబాటులో ఉండనున్న చిత్రం "కాఫీ విత్ ఏ కిల్లర్". టెంపర్ వంశీ, శ్రీనివాసరెడ్డి, సత్యం రాజేష్, రవిబాబు, అంబటి శ్రీను, శ్రీరాప, జెమిని సురేష్ తదితరులు కీలకపాత్ర పోషిస్తున్న ఈ చిత్రం క్రైమ్ జోనర్ లా అనిపిస్తుంది. అనుష్ గోరక్ ఈ చిత్రానికి డిఓపి, ఎడిటర్, డిఐ గా వ్యవహరించగా తిరుమల డైలాగులు రాశారు. నేటి నుండి ఆహాలో స్క్రీన్ స్ట్రీమ్ కానున్న సందర్భంగా ఈ చిత్ర యూనిట్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఈ విధంగా స్పందించారు.

ఈ సందర్భంగా నటుడు అంబటి శ్రీను మాట్లాడుతూ... "అందరికీ నమస్కారం. ఈ చిత్రం చాలా అద్భుతంగా ఉండబోతుంది. మంచి కాఫీ తాగే ఫీల్ కలిగిస్తుంది. ఈ చిత్రంలో నాకు మంచి పాత్రను ఇచ్చిన ఆర్ పి పట్నాయక్ గారికి నా కృతజ్ఞతలు. ఆయన అంటే నాకు ఎంతో అభిమానం. నేను ఆయన పాటలకు వీరాభిమానిని. ఆర్ పి పట్నాయక్ గారి అభిమానులు ఆయన నుండి ఒక యూత్ ఫుల్ లవ్ స్టోరీ రావాలని కోరుకుంటున్నారు. అలాగే ఈ చిత్రం నిర్మాత సతీష్ గారికి, గౌతం పట్నాయక్ గారికి నా కృతజ్ఞతలు. ఈ సినిమాలో నటించిన నటీనటులు ఎవరికీ కూడా ఈ చిత్ర కథ ఏంటి అనేది తెలీదు. కాబట్టి చిత్రాన్ని అందరూ తప్పకుండా ఆహ్వానం చూసి ఎంజాయ్ చేయండి" అన్నారు.

నటి శ్రీరాప మాట్లాడుతూ... "మీడియా వారికి పెద్దలకు అందరికీ నమస్కారం. కాఫీ విత్ ఏ కిల్లర్ సినిమా గురించి మాట్లాడాలి అంటే ముందుగా నేను గౌతమ్ గారి గురించి మాట్లాడాలి. ఆయన ఈ చిత్రానికి ఎంత ముఖ్యమైన వ్యక్తి. నాకు ఈ చిత్రంలో నటించే అవకాశం ఇచ్చిన వారికి నా కృతజ్ఞతలు. అలాగే ఆర్ పి పట్నాయక్ గారు అంటే తెలియని వారు లేరు. ఆయన సంగీత దర్శకుడుగా అలాగ దర్శకుడిగా ఎంతో మంచి పేరు ఉన్న వ్యక్తి. ఆయన దర్శకత్వంలో పనిచేయడం ఎంతో ఆనందంగా అనిపించింది" అన్నారు.

నటుడు జెమిని సురేష్ మాట్లాడుతూ... "అందరికీ నమస్కారం. ఈ చిత్రంలో నటించిన నేను ఎంతో అదృష్టంగా భావిస్తున్నాను. నేను ఈ చిత్రంలో కాఫీ షాప్ మేనేజర్ పాత్ర పోషిస్తున్నాను. సినిమా అంతా నా చుట్టూ తిరుగుతూనే ఉంటుంది. ఈ సినిమాలో కిల్లర్ ఎవరు? ఎవరిని చంపుతాడు? అనే విషయాలు తెలుసుకోవాలంటే ఖచ్చితంగా ఆహాలో ఈ చిత్రాన్ని చూడాల్సిందే. ఈ చిత్రం ఎంతో ప్రత్యేకం. తెలుగు చిత్ర పరిశ్రమలో ఉన్న ఎంతో మంది కమెడియన్స్



అంతా కలిసి చాలా కాలం తర్వాత నటించిన చిత్రం. చిత్రంలో ప్రతి సీన్ ఎంటర్టైన్మెంట్ గా ఉంటుంది. చిత్రానికి సాంకేతిక బృందం ఎంతో ప్రత్యేకమైనది. ఈ చిత్రానికి పని చేసిన సాంకేతిక నిపుణులు అందరూ చాలా టాలెంటెడ్. ఈ రోజుల్లో ఒక సినిమా తీసి బయటికి వెళ్లాలంటే ఎంతో ఛాలెంజ్ అయిపోయింది. అటువంటి పరిస్థితుల్లో సతీష్ గారు ఈ చిత్రాన్ని నిర్మించి ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నారు. ఈ చిత్రంలో నా పాత్ర మీకు గుర్తుండిపోతుంది. అలాగే ఎన్నో మంచి సినిమాలు అందిస్తున్న ఆహాలో ఈ చిత్రం ఇంకా మంచి సినిమాగా నిలిచిపోతుంది. ఈ చిత్ర టీం అందరికీ నా ధన్యవాదాలు" అన్నారు.

నిర్మాత సెవెన్ హిల్స్ సతీష్ మాట్లాడుతూ... "మా ఆహ్వానాన్ని మన్నించి ఇక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు. ఒక మంచి సినిమా చేశాము. అందరికీ ఎంతో ఇష్టమైన సంగతి దర్శకుడు అలాగే ప్రతిసారి ప్రత్యేకమైన చిత్రాలతో ప్రేక్షకులకు ముందుకు వచ్చే దర్శకుడు ఆర్పి పట్నాయక్ గారు. ఆయన చేసిన చిత్రం ఈ "కాఫీ విత్ ఏ కలర్" నేటినుండి ఆహాలో స్క్రీన్ అవుతుంది. రెండు గంటలపాటు మిమ్మల్ని ఎక్కడికి కదలకుండా చేసే ఒక ప్రత్యేకమైన చిత్రంగా ఉండబోతుంది. తిరుమల నాగ్ డైలాగ్స్ చాలా బాగుంటాయి. శ్రీనివాస్ రెడ్డి గారి పాత్ర ఎంతో అద్భుతంగా ఉండబోతుంది. ఈ చిత్రానికి సాంకేతిక బృందం చాలా కష్టపడి పనిచేశారు. ఈ చిత్రం ప్రేక్షకులు అందరికీ నచ్చుతుందని అనుకుంటున్నాను ఎందుకంటే సినిమా అంటే పాటలు, యాక్షన్ వంటి సీన్లతో ఉండేలా కాకుండా ఒక కాన్సెప్ట్ ని కథగా అనుకుని సినిమాగా తీసే ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నాము. ఈ సినిమాను మా సెవెన్ హిల్స్ ప్రొడక్షన్స్ లో నిర్మించినందుకు ఆర్ పి పట్నాయక్ గారికి ధన్యవాదాలు. ఈ చిత్రం ఆహాలు స్ట్రీమ్ అవుతుంది. అందరూ ఆదరిస్తారని కోరుకుంటున్నాను'' అన్నారు.

నటుడు టెంపర్ వంశీ మాట్లాడుతూ... "అందరికి నమస్కారం. ఆర్ పి గారు నన్ను ముఖ్య పాత్రలో ఒక సినిమా చేస్తున్నాము అని చెప్పగానే నేను నిజంగా ఆశ్చర్యపోయాను. నన్ను పెట్టి సినిమా తీయడం ఏంటి అని. ఆయన ఆలోచన చెప్పిన తర్వాత నాకు ఎంతో ఎక్సైట్ గా అనిపించింది. ఈ చిత్రానికి పనిచేసిన వారందరితో పనిచేయడం నాకు చాలా ఆనందంగా అనిపించింది. నిజానికి నేను ఆర్పి పట్నాయక్ గారికి అభిమానిని. నాకు సినిమాలో ఈ అవకాశం ఇచ్చినందుకు చాలా థాంక్స్. గౌతమ్ గారికి, సెవెన్ హిల్స్ సతీష్ గారికి నా ప్రత్యేక ధన్యవాదాలు. చత్ర బంధం అందరికీ కృతజ్ఞతలు. అందరూ తప్పకుండా ఆహాలో ఈ చిత్రాన్ని చూడండి" అన్నారు.

నటుడు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... "ఇక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరికి నా నమస్కారం. ఈ చిత్రంలో ప్రతి పాత్ర వంశీ గారి చుట్టూ తిరుగుతూ ఉంటుంది. నటించిన ప్రతి ఒక్కరూ కీలక పాత్రే. చిత్రంలో నా పేరు పోతన. సినిమాలో డైలాగ్స్ గాని కాన్సెక్టు గాని ఎంతో ప్రత్యేకంగా ఉంటాయి. కొన్ని కథలో మధ్య జరిగే కథలా ఈ చిత్రం ఉండబోతుంది. ఆర్ పి పట్నాయక్ గారి చిత్రంలో పనిచేయడం చాలా ఆనందకరం. ఈ చిత్రానికి సాంకేతిక బృందం ప్రత్యేకమైనది. నిర్మాత సెవెన్ హిల్స్ సతీష్ గారు మమ్మల్ని ఎటువంటి ఇబ్బంది పెట్టకుండా చాలా ప్రశాంతంగా సినిమా వచ్చేలా చేశారు. మీరు ముందు ముందు ఎంతో ఉన్నత స్థాయికి వెళ్ళాలి. చిత్రంలో నటించిన నటీనటులతో పనిచేయడం సంతోషకరం. ఈ చిత్రం ఆహాలో స్ట్రీమ్ అవుతుంది. నీ చిత్రాన్ని చూసి ప్రేక్షకులంతా ఎంతో ఎంజాయ్ చేస్తారు. ప్రతి సీన్ లోను ట్విస్టులు ఉంటాయి. డబ్బింగ్ కూడా ఎంతో బాగా వచ్చింది. ఆర్ బి గారితో పని చేయడమే కాదు ఆయన దగ్గర ఉండటం కూడా ఎంతో ఆనందకరం. నా స్నేహితుడు సత్యం రాజేష్ తరపున కూడా మీ అందరికీ ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఈ చిత్రం ఆహాలో స్ట్రీమ్ అవుతుంది. డైలాగ్ తిరుమల నాగ్ గారితో కలిసి నేను గతంలో పనిచేశాను. ఆయన రేటింగ్స్ ఎంత బాగుంటాయో నాకు తెలుసు. కొలత కొలిసినట్లుగా డైలాగ్స్ రాస్తారు" అన్నారు.

చిత్ర దర్శకుడు ఆర్ పి పట్నాయక్ మాట్లాడుతూ... "ఇక్కడికి వచ్చిన అందరికీ నా థాంక్స్. ముందుగా ఈ సినిమా ఆహాలో విడుదల కావడానికి కారణమైన సాయి రాజేష్ గారికి థాంక్స్ చెప్పాలి. అందరి ఆలోచనలు ఎక్కడ ఆగిపోతాయో మన ఆలోచన అక్కడ మొదలవ్వాలి కానీ నేను ఆనందిస్తాను. హీరో హీరోయిన్ లేకుండా ఒక సినిమా తీయాలి అంటే ఎలా అని ఆలోచనతో ఈ కథ మొదలైంది. కథ హీరో అయితే ఎలా ఉండబోతుంది అని ఈ కథ రాశాము. ఈ చిత్రానికి పనిచేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. ఈ సినిమాను మొత్తం దగ్గరుండి చూసుకున్నది మా అన్నయ్య గౌతమ్ పట్నాయక్ గారు. ఈ చిత్రంలోని కీలక పాత్ర విషయానికి వస్తే నాకు వంశీ మాత్రమే కచ్చితంగా ఈ కథకు, పాత్రకు పర్ఫెక్ట్ అని అనిపించింది. వేరే ఎవరిని నేను ఆ పాత్రలో ఊహించుకోలేకపోయాను. జెమిని సురేష్ క్యారెక్టర్ ప్రత్యేకమైనది. నా ఆలోచనలు అర్థం చేసుకునే తిరుమల నాగ్ కలిసి ఈ చిత్రం కోసం పని చేశాను. డిఓపి అనూష్ ఎంతో సౌమ్యుడు. ఎంతో టాలెంట్ ఉన్న వ్యక్తి. చిత్రంలో నటించిన నటీనటుల క్యారెక్టర్లు చూస్తే కొన్ని ఎంతో ప్రత్యేకంగా అలాగే కొత్తగా ఉంటాయి. శ్రీనివాస్ రెడ్డి గారికి ఆయన కాకుండా ఇంకా ఎవరు అంత బాగా చేయలేరు అన్నట్లు వచ్చింది. ఆయన టైమింగ్ ప్రత్యేకం అని చెప్పుకోవాలి. ఈ చిత్రం ఎంతో శ్రద్ధగా టీమ్ అంతా కలిసి టీం వర్క్ గా చేసాము. సినిమాలో హీరో హీరోయిన్ ఉండరు కానీ విలన్ ఉంటాడు. ఈ సినిమాను ఎంతోమంది థియేటర్లో విడుదల చేయమని నన్ను అడిగారు కానీ నేను ఈ సినిమా ఖచ్చితంగా ఓటిటి లోనే విడుదల కావాలి అని పట్టు పట్టి ఆహాలో విడుదల చేస్తున్నాము. నిర్మాత సెవెన్ హిల్స్ సతీష్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు. ఆయన త్వరలోనే పెద్ద నిర్మాతల స్థాయికి చేరతారు. మా డైరెక్షన్ టీం 24 గంటలు అందుబాటులో ఉంటూ ఎంతో కష్టపడి పని చేశారు. చివరిగా యాంకర్ గీతా గారికి ప్రత్యేక ధన్యవాదాలు. ఆమె మా రైటింగ్ టీమ్ లో కూడా ఉంటారు" అంటూ ముగించారు.

## ఏపీకి ప్రత్యేక హెూదాపై ప్రశ్నించాలి

అమరావతి,జనవరి31(సాక్ష్యం): కేంద్రంలో పెద్దన్న పాత్ర పోషిస్తున్న చంద్రబాబు ఏపీకి ప్రత్యేక హెూదా గురించి ప్రశ్నించాలని ఏపీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. హెూదా ఇవ్వకపోతే తక్షణమే కేంద్రానికి మద్దతును ఉపసంహరించుకోవాలన్నారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లోనే కేంద్రాన్ని ప్రత్యేక హెూదాపై నిలదీయాలని చంద్రబాబుకు రాసిన సుదీర్ఘ లేఖలో పేర్కొన్నారు. మీ మద్దతుతో అధికారం అనుభవిస్తున్న నరేంద్ర మోదీ రాష్ట్ర విభజన హామీలను వెంటనే నెరవేర్చాలని కోరారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో కూటమి పార్టీ ఎంపీలు తమ గళాన్ని విప్పాలని సూచించారు. 10 ఏళ్లు హెూదా ఇస్తామని ప్రధాని హామీని ప్రశ్నించాలన్నారు. కూటమి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోలేకపోతే రాష్ట్ర ప్రజల ముందు మరోసారి మిమ్మల్ని ద్రోహిగా నిలబెడతామని హెచ్చరించారు. 2014లో బీజేపీ ప్రత్యేక హెూదా ఇస్తుందని ఎన్డీయేలో భాగస్వామ్యమై కేంద్ర క్యాబినెట్‌లో పదవులు అనుభవించారని, ప్రస్తుత కేంద్ర మంత్రి వర్గంలోనూ ప్రాతినిధ్యం అనుభవిస్తున్న దృష్ట్యా హెూదాపై స్పందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రం అప్పుల్ల ఉందని, కొత్తగా అప్పులు పుట్టడం లేదని, రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే సంపద సృష్టి జరగాలని చెప్పే మీరు హెూదాతోనే సంపద సృష్టి జరుగుతుందని తెలుసుకోకపోవడం మీ అవివేకానికి నిదర్శనమని విమర్శించారు.

## తిరుమలలో 4న రథసప్తమికి భారీగా ఏర్పాట్లు

### ఆర్జిత సేవలు, విఐపి దర్శనాలు రద్దు
### టిటిడి పాలకమండి నిర్ణయం

తిరుమల,జనవరి 31(సాక్ష్యం): రథసప్తమిని పురస్కరించుకుని రెండు లక్షల మంది వస్తారని అంచనా వేశామని టిటిడి ఛైరమన్ బిఆర్ నాయుడు అన్నారు. రథసప్తమి నాడు ఆర్జిత సేవలు, ప్రివిలేజ్ దర్శనాలు రద్దు చేశామన్నారు. టైం స్లాట్ టికెట్స్‌ను ఫిబ్రవరి 3 నుంచి 5 వరకు రద్దు చేశామని తెలిపారు. ప్రత్యేక ప్రవేశ దర్శనం కలిగిన భక్తులకు నిర్ణీత సమయంలో దర్శన భాగ్యం కల్పిస్తామని చెప్పారు. టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన టీటీడీ పాలకమండలి శుక్రవారం సమావేశమైంది. రథసప్తమిని పురస్కరించు కుని ఏర్పట్లపై టీటీడీ పాలకమండలి సమావేశం నిర్వహించింది. రథసప్తమి ఏర్పాట్లపై సభ్యులు, అధికారులతో సమావేశంలో చర్చించారు. భక్తులకు కల్పించాల్సిన సదుపాయాలు, సౌకర్యాలపై అధికారులకు టీటీడీ చైర్మన్ పలు సూచనలు చేశారు. సమావేశం అనంతరం బీఆర్ నాయుడు మీడియాతో మాట్లాడుతూ.. ఫిబ్రవరి 4వ తేది జరగనున్న రథసప్తమి ఏర్పాట్లపై పాలకమండలి సమావేశం నిర్వహించి నట్లు తెలిపారు. సప్త వాహనాలపై శ్రీవారు తిరుమాడ వీధుల్లో ఊరేగి దర్శన భాగ్యం ఇస్తారని అన్నారు. రథసప్తమి నాడు ఉదయం 6:44 గంటలకు సూర్యోదయ గడియలు రానున్నాయని.. ఈ ఘడియల్లో స్వామి వారిని సూర్య కిరణాలు తాకుతాయని చెప్పారు. రథసప్తమి సందర్భంగా 1250 మంది పోలీసులు, 1000 మంది విజిలెన్స్ సిబ్బందితో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఫుడ్‌రర్కింగ్, అగ్నిప్రమాదాలు, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్యాలరీలలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. చక్రస్నాన సమయంలో పుష్కరిణిలో గజ ఈతగాళ్లను నియమించామని వెల్లడించారు. గ్యాలరీలలో వేచి ఉన్న భక్తులకు నిరంతరాయంగా అన్నపానీయాలు వితరణ చేస్తామన్నారు. ఆలయ మాడ విధుల్లో చలవపందిళ్లు ఏర్పాటు చేశామని.. 8 లక్షల లడ్డూలు భక్తుల సౌకర్యార్థం అందుబాటులో పెడుతామన్నారు. తిరుమలను విద్యుత్, పుష్పాలంకరణతో అత్యంత సుందరంగా తీర్చిదిద్దుతామని టీటీడీ పాలకమండలి చైర్మన్ బీఆర్ నాయుడు పేర్కొన్నారు.

## టీటీడీ అన్న ప్రసాదానికి రూ. కోటి విరాళం

అమరావతి,జనవరి31(సాక్ష్యం): తిరుమల వేంకటేశ్వరస్వామికి చెన్నైకి చెందిన ఓ భక్తుడు భారీ విరాళాన్ని అందజేశారు. సెన్సార్ క్యాపిటల్ కంపెనీ ఎండీ, సీఈవో వెంకటేష్ కన్నపన్ టీటీడ ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు రూ. కోటి డీడీని శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరికి శుక్రవారం అందజేశారు. జనవరి 8న తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటనలో గాయపడిన భక్తురాలికి టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు పరిహారాన్ని అందించారు. కడప జిల్లా వీరపునాయనపల్లి మండలం, సర్వరాజుపేట కాలనీకి చెందిన బాధితురాలు జి. శైలజ గాయపడి ఆసుపత్రిలో చికిత్సపొందింది. ఈ సందర్భంగా రూ. 2 లక్షల డీడీని శుక్రవారం తిరుమలలోని చైర్మన్ క్యాంప్ కార్యాలయంలో బాధితురాలికి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ, శాంతారాంతో కలిసి అందజేశారు.

## సోషల్‌మీడియాలో అసభ్య పోస్టులు పెడితే కఠిన చర్యలు : డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా

అమరావతి,జనవరి31(సాక్ష్యం): సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెట్టేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏపీ కొత్త డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా అన్నారు. నూతన టెక్నాలజీ సహాయంతో రాష్ట్రంలో నేరాలను అరికడతామని వెల్లడించారు. శుక్రవారం విజయవాడలో ఏర్పాటు చేసిన డీజీపీ ద్వారకా తిరుమలరావు పదవీ విరమణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఏపీ పోలీసు శాఖలో ద్వారకా తిరుమలరావు చెరగని ముద్ర వేశారని, రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణకు అనేక చర్యలు తీసుకున్నారని ప్రశంసించారు. రాష్ట్రంలో



మత్తుపదార్థాల నియంత్రణకు ఈగల్ టీమ్ ఏర్పాటు, సీసీ కెమెరాల ఏర్పాటు తదితర కార్యక్రమాలను వివరించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ టెక్నాలజీతో పోలీసుల సేవలను కొనసాగిస్తామని కొత్త డీజీపీ అన్నారు. నూతన డీజీపీగా నా శక్తిమేర పనిచేస్తానని పేర్కొన్నారు. పదవీ విరమణ చేస్తున్న ద్వారకా తిరుమలరావు మాట్లాడుతూ సర్వీసులో చేరినప్పటి నుంచి అనేక సవాళ్లు చూశానని అన్నారు. సంప్రదాయ పోలీసింగ్ నుంచి సాంకేతిక పోలీసింగ్ వైపు మారామని వివరించారు. గడిచిన కొన్ని రోజులుగా సైబర్ క్రైమ్, గంజాయి, చిన్నారులపై నేరాల నియంత్రణకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. విపత్తుల సమయంలో ఏపీ పోలీసులు సాహసోపేతంగా పని చేశారని వివరించారు. క్రమ శిక్షణ, నిజాయితీ, సంకల్పం కలిగి ఉంటే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు.

## సీఎం బందోబస్తుకు వెళ్తున్న ఎస్‌ఐ ఆత్మహత్య

అమరావతి,జనవరి31(సాక్ష్యం): ముఖ్యమంత్రి చంద్రబాబు పెనుగొండ పర్యటనకు వెళ్తూ ఓ వీఆర్ ఎస్సై ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఏపీలో జరిగింది. పశ్చిమ గోదావరి జిల్లా తణుకు గ్రామీణ పీఎస్‌లో వీఆర్‌లో ఉన్న ఎస్‌ఐ ఏజీఎస్ మూర్తి స్టేషన్‌లో తుపాకీతో కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సీఎం చంద్రబాబు శుక్రవారం పెనుగొండలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా వీఆర్‌లో ఉన్న మూర్తికి బందోబస్తు విధులు అప్పగించారు. నిన్న భీమవరం డిపో నుంచి తుపాకీ తెచ్చుకుని తణుకు గ్రామీణ పీఎస్‌కు రిపోర్టు చేయడానికి వచ్చాడు. అయితే శుక్రవారం ఉదయం స్టేషన్‌లో వెంట తెచ్చుకున్న తుపాకీతో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఒక్కసారిగా తుపాకీ పేలిన శబ్దం రావడంతో స్టేషన్‌లో ఉన్న సిబ్బంది అప్రమత్తమై అక్కడికి చేరుకుని పరిశీలించగా అప్పటికే ఆయన మృతి చెందాడు. గత కొన్ని రోజుల క్రితం ఎస్సై మూర్తిపై అవినీతి ఆరోపణలు రావడంతో ఉన్నతాధికారులు సస్పెన్షన్ చేసి వీఆర్‌లో ఉంచారు. ఎస్సై ఆత్మహత్య విషయం తెలుసుకున్న జిల్లా పోలీసు అధికారులు విచారం వ్యక్తం చేశారు. తణుకు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఎమ్మెల్సీ కోడ్ ముగిశాక డీఎస్సీ నోటిఫికేషన్

### టీచర్ల బదిలీలపై ట్రాన్స్‌ఫర్ యాక్ట్ తీసుకొస్తాం
### జగన్ ఫీజు బకాయిలు 3వేల కోట్లు పెట్టారు
### విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వెల్లడి

అమరావతి,జనవరి31(సాక్ష్యం): రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియగానే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. మార్చిలో పక్రియ ప్రారంభించి విద్యాసంవత్సరం ప్రారంభంలోనే టీచర్ల భర్తీ పూర్తి చేస్తామన్నారు. ఈ మేరకు డీఎస్సీ నోటిఫికేషన్‌పై మంత్రి నారా లోకేష్ కీలక ప్రకటన చేశారు. శుక్రవారం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో లోకేష్ మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ, నవ్యాంధ్రలోనూ 80 శాతంపైగా టీచర్ల నియామకం చేసింది తెలుగుదేశం ప్రభుత్వమే అని చెప్పుకొచ్చారు. ఉపాధ్యాయ సంఘాలతో నిత్యం సంప్రదింపులు జరుపుతూ ప్రజాస్వామ్య స్వేచ్ఛ కల్పిస్తున్నామన్నారు. ప్రభుత్వం తీసుకునే ప్రతీ నిర్ణయంలోనూ టీచర్ల అభిప్రాయ సేకరణ ఉంటోందన్నారు. ప్రతీ శుక్రవారం కమిషనర్ ఉపాధ్యాయులకు వారి సమస్యలపై అందుబాటులో ఉంటున్నారని.. తాను కలుస్తున్నట్లు తెలిపారు. టీచర్ల బదిలీ పారదర్శకంగా ఉండేందుకు ట్రాన్స్ఫర్ యాక్ట్ తీసుకొస్తున్నామన్నారు. విద్యా వ్యవస్థ అంటే అనాలోచిత నిర్ణయాలు తీసుకునే వ్యవస్థ కాదని నిరూపిస్తున్నామని.. అందులో భాగస్వామ్యులైన వారందరితో చర్చించాకే నిర్ణయం తీసుకుంటూ ప్రజాస్వామ్య విలువలు చాటుతున్నామని మంత్రి వెల్లడించారు. జగన్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు 3 వేలు కోట్లు పెట్టి దిగిపోయారని విమర్శించారు. 'మేము మా విడతగా రూ.800 కోట్లు చెల్లింపులు చేశాం. జగన్ పెట్టిన జగన్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై వైసీపీ నేతలు ఆందోళనలు చేయటం విడ్డూరంగా ఉంది' అని మండిపడ్డారు. జగన్ రైతులకు పెట్టిన ధాన్యం బకాయిలు, పెండింగ్ బిల్లులు, ఉద్యోగుల బకాయిలు అన్నీ తామే తీరుస్తున్నామన్నారు. అలాగే జగన్ పెట్టిన




ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు తీర్చేది కూడా తామే అని స్పష్టం చేశారు. విద్యా వ్యవస్థలో విద్యార్థులు, ఉపాధ్యాయుల వివరాలను వైసీపీ ప్రభుత్వం గందరగోళం చేసిందని వ్యాఖ్యలు చేశారు. విద్యార్థుల సంఖ్య ఖచ్చితత్వాన్ని తెలుసుకునేందుకు ఆపార్ కార్డ్ విధానం తెస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల డ్రాప్ ఔట్స్ నివారణకు ప్రత్యేక వ్యవస్థ తీసుకొస్తున్నామని మంత్రి పేర్కొన్నారు.

నాయకులు, పార్టీ శ్రేణులు ఎదుగుదల కోసం ఒకే పదవిలో మూడు సార్లు కంటే ఎక్కువ ఉండకూడదనే ప్రతిపాదన తెచ్చానన్నారు. దీనిపై విస్తృత చర్చ తర్వాత పార్టీ నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. గ్రామ స్థాయి నాయకుడు మండల స్థాయికి, మండలి స్థాయి వాళ్లు నియోజకవర్గ స్థాయికి, అక్కడి నుంచి జిల్లా స్థాయికి ఎదిగేందుకు ఈ విధానం ఉపయోగపడుతుందన్నారు.
తెలుగుదేశం సంస్థాగత నిర్మాణం ఎంతో గొప్పదని చెప్పుకొచ్చారు. అధినేత మినహా ఈ విధానం తనతో సహా అందరికీ వర్తింప చేస్తేనే కొత్తతరం రాజకీయాల్లోకి వస్తుందన్నారు. 40 ఏళ్లుగా పార్టీ పటిష్ఠంగా పనిచేస్తోందంటే అందుకు
కారణం ఎన్టీఆర్ వేసిన బలమైన పునాదే అని అన్నారు. ఇదిలావుంటే పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో పోలీసుల అత్యుత్సాహంపై నారా లోకేష్ అసహనం వ్యక్తం చేశారు. పార్టీ కార్యాలయంలో పోలీసులు ఎందుకు ఎక్కువ ఉన్నారంటూ మంత్రి సీరియస్ అయ్యారు. ఇంతమంది పోలీసులు ఎందుకు వచ్చారనే దానిపై అధికారులను ప్రశ్నించారు. పార్టీ కార్యాలయంలో జరిగే పోలిట్ బ్యూరో సమావేశానికి ఇంతమంది పోలీసులు అవసరమా అని అధికారులను అడిగారు. బందోబస్తు పేరుతో పార్టీ కార్యాలయానికి వచ్చే కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేయొద్దని స్పష్టం చేశారు. పార్టీ కేంద్ర కార్యాలయానికి ప్రతిరోజు కార్యకర్తలు వస్తారు కాబట్టి, వారి వారి సమస్యలు చెప్పుకునేందుకు వచ్చే కార్యకర్తలను పోలీసులు ఇబ్బంది పెట్ట వద్దంటూ హితువు పలికారు. 'మా పార్టీకి కార్యకర్తలే బలం... కార్యకర్తలు సమస్యలపై వచ్చినప్పుడు పోలీసులు హడావుడితో వారిని ఇబ్బంది పెట్టొద్దు' అని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

# భూముల రిజస్ట్రేషన్ల కోసం క్యూలు

### వరుసగా రెండోరోజూ భారీగా రాబడి
### ఒక్కరోజే 107 కోట్ల ఆదాయం వచ్చినట్లు లెక్కలు
### నేటి నుంచి పెరగనున్న రిజస్ట్రేషన్ ఛార్జీలు

అమరావతి,జనవరి31(సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా భూముల రిజిస్ట్రేషన్ కోసం పలు జిల్లాల్లో ప్రజలు బారులు తీరారు. ఒక్కరోజే ప్రభుత్వానికి వందకోట్ల పైనే ఆదాయం లభించింది. రిజస్ట్రేషన్ చార్జీల్లో సవరణలు శనివారం నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ నేపథ్యంలో రిజస్ట్రేషన్ కార్యాలయాల వద్ద భారీ క్యూలు దర్శనమిచ్చాయి. మార్కెట్ విలువలకు అనుగుణంగా రిజస్ట్రేషన్ విలువలను సవరిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. దీంతో చార్జీలు పెరుగుతాయనే కారణంతో సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల వద్ద ప్రజలు రెండ్రోజులుగా భారీగా క్యూ కట్టారు. గురువారం ఒక్కరోజే రూ.107.78 కోట్ల ఆదాయం ప్రభుత్వానికి సమకూరింది. అత్యధికంగా ఎన్టీఆర్ జిల్లాలో రూ.13.82 కోట్లు వచ్చింది. విశాఖపట్నంలో రూ.13.61, గుంటూరులో రూ.13.08 కోట్ల ఆదాయం వచ్చింది. గురువారం ఒక్కరోజే ఏపీ వ్యాప్తంగా 14 వేల 250 రిజిస్ట్రేషన్లు అయ్యాయి. ఒక్క గుంటూరు జిల్లాలోనే 1184 రిజిస్ట్రేషన్లు అయ్యాయి. రెండో స్థానంలో ఎన్టీఆర్, మూడో స్థానంలో పల్నాడు జిల్లాలు ఉన్నాయి. శుక్రవారం కూడా భారీ ఆదాయం వస్తుందని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ అధికారులు అంచనా వేస్తున్నాయి. కాగా..ఏపీలో రిజస్ట్రేషన్ చార్జీలు రేపటి నుంచి పెరుగనున్నాయి. ఈ మేరకు కూటమి ప్రభుత్వం ప్రకటించింది.
పట్టణ, ప్లలె ప్రాంతాల్లో పెరిగిన ధరలు అమల్లోకి వస్తాయని సర్కార్ స్పష్టం చేసింది. భూమి ధరలకు అనుగుణంగా రిజిస్ట్రేషన్లను సవరించాలనే నిర్ణయంలో భాగంగా చాలా చోట్ల 10 నుంచి 20 శాతం మేర, మరికొన్ని ప్రాంతాల్లో 10 నుంచి 25 శాతం మేర




పెంచేలా ప్రభుత్వం సవరించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రియల్ భూమ్ కాస్త ఉపందుకుంది. ఇప్పుడు రిజిస్ట్రేషన్ విలువ పెంచుతూ సర్కారు నిర్ణయం తీసుకోందిం. దీంతో రిజిస్ట్రేషన్లు పెరుగుతాయా లేక తగ్గుతాయా అనేది మరికొద్దిరోజుల్లోనే తేలనుంది. రిజస్ట్రేషన్ చార్జీలు పెరుగబోతున్నాయని నెల రోజులుగా ప్రచారం జరిగింది. అందుకు అనుగుణంగానే రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచింది. కొనుగోలుదారుల లావాదేవీలు భారీ ఎత్తున సాగాయి. రిజిస్ట్రేషన్ ధరలు పెరగక ముందే గత నెల రోజుల్లో ప్రజలు భారీగా రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారు. వాస్తవానికి నెల రోజుల క్రితమే రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. అయితే ఈ విషయంపై కసరత్తు చేయాలని రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ అధికారులను కూటమి ప్రభుత్వం ఆదేశించింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో మూడు సార్లు రిజిస్ట్రేషన్ చార్జీలు పెరిగాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు.రిజిస్ట్రేషన్ల రేట్లు పెరగడంతో ప్రజలు వైసీపీ ప్రభుత్వంలో రిజిస్ట్రేషన్లు చేయించుకోవడానికి విముఖత వ్యక్తం చేశారు. దీంతో రిజిస్ట్రేషన్లు తగ్గుముఖం పట్టాయి. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత భూముల విలువ క్రమంగా పెరిగింది. ఐదేళ్ల క్రితం లేఅవుట్‌లు వేశారే తప్ప క్రయ విక్రయాలు వేగంగా జరగలేదు. ఇదిలా ఉంటే విలువైన స్థలాలను కూడా వైసీపీ నేతలు కబ్జాలకు ఆక్రమించుకున్నారు. అయితే భూముల కొనుగోళ్లకు, రిజిస్ట్రేషన్లు చేయించుకోవడానికి ప్రజలు ఆసక్తి చూపలేదు. ఒక్క ఏలూరు నగరంలోనే 130కు
పైగా లావాదేవీలు మూడేళ్లకు పైగా పెండింగ్‌లో ఉన్నాయి. కేవలం అడ్వాన్సులు చెల్లించి గతంలో ఉన్న అగ్రిమెంట్లకు పలుమార్లు మార్చుకుంటూ వచ్చారు. అప్పట్లో లేఅవుట్ వేయాలంటే కింది నుంచి పైస్థాయి వరకు వైసీపీ నేతలకు కప్పం చెల్లించాల్సిన పరిస్థితి ఉండేది. దీనికితోడు లేఅవుట్‌లలో కొన్ని ఎ÷-లాట్లను ఆయా నేతలకు బహుమానంగా ఇచ్చేవారు. దీంతో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోనే రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ ఆదాయం తగ్గింది. ప్రత్యేకించి వ్యవసాయ భూములు తప్ప హౌసింగ్ లేఅవుట్‌లలో లావాదేవీలన్నీ ఒక్కసారిగా తగ్గుముఖం పట్టాయి.

# ఇరిగేషన్ అధికారులపై మంత్రి ఆనం తీవ్ర ఆగ్రహం

### హాఫ్‌మైండ్‌తో పనులు చేయొద్దని సూచన

అమరావతి,జనవరి31(సాక్ష్యం): ఇరిగేషన్ అధికారులపై మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో 2058వ సంవత్సరం లోపు తాగునీటిని అందించాలనే లక్ష్యంతో అమృతధార పథకం చేపట్టినట్లు చెప్పారు. ఈ పథకం ద్వారా 46 మండలాల్లోని గ్రామాలకు తాగునీరు అందివ్వడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. అమృతధార పథకం కోసం రూ.8400 కోట్ల నిధులు విడుదల చేసినట్లు గుర్తుచేశారు. అమృతధార పథకం కోసం డీపీఆర్‌లు సిద్ధం చేయడంలో ఇరిగేషన్ అధికారులు వైఫల్యం చెందారని అన్నారు. ఈ ప్రాజెక్ట్‌పై స్పష్టంగా లేని రిపోర్ట్ ప్రభుత్వానికి అధికారులు ఇచ్చారని.. ఇలాంటి ధోరణిని వారు వెంటనే మార్చుకోవాలని హెచ్చరించారు. హాఫ్ మైండ్ వర్క్ చేయొద్దని మందలించారు. అధికారులు పనిలో నిమగ్నమై సరైన డీపీఆర్ పంపించాలని అన్నారు. అధికారులకు తెలిసిందే రూల్ అనేలా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. అధికారులు ఇచ్చే రిపోర్ట్‌పై శనివారం క్యాబినెట్‌లో తాను వివరించాల్సి ఉంటుందని అన్నారు. సమగ్రత లేని రిపోర్ట్‌తో ప్రాజెక్ట్ పనులు మధ్యలో ఆగిపోతే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. అధికారులు క్షేత్ర స్థాయిలో ప్రాజెక్ట్‌లను పరిశీలించాలని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులు సరిగా వినియోగించుకోకపోతే వృథా అవుతాయని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి



అన్నారు. గ్రామీణ వ్యవస్థను మెరుగు పరచడం, శుద్ధి చేసిన నీటిని ప్రజలకు అందించడం అమృతధార పథకం ప్రధాన ఉద్దేశమని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వం కేంద్ర పథకాలు, అవకాశాలను ఉపయోగించుకోకుండా నిర్లక్ష్యం చేశారని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి చెప్పారు. కూటమి ప్రభుత్వం జలజీవన్ మిషన్ పథకం ప్రణాళికను ప్రారంభించిందని అన్నారు. గ్రామాల్లో కొళాయిలు ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికీ తాగునీరు అందించాలనేది తమ లక్ష్యమన్నారు. రాష్ట్రంలో ఈ పథకం విజయవంతం చేసేందుకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని అన్నారు. ఎక్కడైతే పెద్ద రిజర్వాయర్లు, ప్రాజెక్టులు ఉన్నాయో అక్కడ అమృతధార పథకం ఏర్పాటు చేయాలనేది ప్రభుత్వం ప్రణాళిక అని వివరించారు. సోమశిల నుంచి 23మండలాలు, కండలేరు ప్రాజెక్ట్ నుంచి మరో 23మండలాలకు తాగునీరు అందించడమే ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. రూ.8, 400 కోట్ల నిధులతో ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని 46మండలాలకు 2058 సంవత్సరానికి లక్ష్యంగా పెట్టుకుని తాగు నీరు ఇస్తామని అన్నారు. సోమశిల నుంచి 1.5 టీఎంసీలు, కండలేరు నుంచి 2.6 టీఎంసీలు ఉపయోగించుకుంటామని చెప్పారు. పాత రిజర్వాయర్లు తొలగించి.. వాటి స్థానంలో కొత్తవి నిర్మిస్తామని అన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో అభివృద్ధి పనులు జరగకుండా గత జగన్ ప్రభుత్వంలో నిర్లక్ష్యం చేశారని... ఇప్పుడు మళ్లీ ఆగిపోయిన పనులు తిరిగి ప్రారంభించామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు.

## టీమ్ఇండియా ప్లేయర్స్‌తో ఫ్రెండ్లీగా ఉండొద్దు!

**వాళ్లు అలా చేసే ఛాన్స్ ఉంది**

**పాక్ క్రికెటర్లకు మాజీ కెప్టెన్ వార్నింగ్**

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ కోసం అగ్ర టీమ్స్ అన్నీ సంసిద్ధమవుతున్న తరుణంలో పాకిస్థాన్ మాజీ కెప్టెన్ మొయిన్ ఖాన్ కీలక వ్యాఖ్యలు చేశారు వ్యాఖ్యానించారు. తమ ప్లేయర్లను భారత క్రికెటర్లతో స్నేహం చేయొద్దని ఆయన హెచ్చరించారు. అయితే ఈ క్రికెటర్ వ్యాఖ్యలు నెట్టింట తీవ్ర దుమారం రేపుతోంది. కానీ ఆయన అనడానికి వెనక కారణం ఉందని తాజాగా



మొయిన్ స్పష్టం చేశారు. తనకు ప్లేయర్లపై ఎటువంటి అగౌరవం లేదని తెలిపిన ఆయన, మైదానంలో వారితో స్నేహపూర్వకంగా ఉండటం సరైంది కాదన్నదే తన అభిప్రాయమని పేర్కొన్నారు. మైదానంలో పోటీతత్వం ఉంటేనే గెలవాలన్న పట్టుదల వస్తుందని పేర్కొన్నారు. గౌరవించడం మంచిదే కానీ, ప్రొఫెషనలిజానికి ఉన్న లిమిట్స్‌ను క్రాస్ చేయకూడదని ఆయన హెచ్చరించాడు.'రీసెంట్‌గా భారత్-పాకిస్థాన్ మ్యాచ్‌లను చూస్తుంటే నాకు ఓ విషయం అర్థం కావట్లేదు. టీమ్ఇండియా క్రికెటర్లు క్రీజ్‌లోకి వచ్చినప్పుడల్లా మా ఆటగాళ్లు వెళ్లి వారి బ్యాట్లను చెక్ చేయడం వారి భుజాలను తట్టడం, వారితో స్నేహంగా మాట్లాడటం వంటివి చేస్తున్నారు. వారందరూ అలా ఎందుకు చేస్తున్నారో నాకు అస్సలు తెలియట్లేదు. ఇక్కడ నేను అపోనెంట్ ప్లేయర్‌ను గౌరవించద్దని చెప్పట్లేదు. గతంలో మా సీనియర్లు ఒకటే మాట అనేవారు. భారత్‌తో క్రీజులోకి దిగినప్పుడు ఎటువంటి మినహాయింపులు ఇవ్వకూడదని అంటారు. మైదానంలో వారితో కనీసం మాట్లాడటం కూడా చేయొద్దని సూచించేవారు. ఎప్పుడైతే మనం వారితో ఫ్రెండ్లీగా ఉంటామో అప్పుడు వారు అది మన బలహీనత అని అనుకునే ప్రమాదం లేకపోలేదు" అని మొయిన్ వ్యాఖ్యానించాడు. లాహోర్‌లో జరిగే ఈవెంట్‌లకు భారత కెప్టెన్ రోహిత్ శర్మ హాజరవుతాడా లేదా అనేదానిపై స్పష్టత లేదు. అటు పాకిస్థాన్ క్రికెట్ బోర్డుగానీ, ఐసీసీగానీ ఎలాంటి సమాచారం వెల్లడించలేదు. పైగా హైబ్రిడ్ మోడల్ ఒప్పందంలో భాగంగా భారత్ తన ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్‌లను దుబాయ్‌లో ఆడనుంది. ఈ అంశంపై బీసీసీఐ కూడా ఇంకా స్పందించలేదు.



## సచిన ఖాతాలో మరో ఘనత

### టెండూల్కర్‌ను లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు

క్రికెట్ దేవుడు సచిన్ టెండూల్కర్ గతంలో ఎన్నో ప్రతిష్ఠాత్మక అవార్డులు అందుకున్నాడు. భారతదేశ అత్యున్నత పురస్కారం భారతరత్న తో పాటు అర్జున్ అవార్డు, ఖేల్ రత్న, పద్మశ్రీ, పద్మ విభూషణ్, మహారాష్ట్ర భూషణ్ తదితర పురస్కారాలు సచిన్ కీర్తి కిరీటంలో చేరాయి. అలాగే, ఐసీసీ, బీసీసీఐ కూడా సచిన్‌ను పలు క్రీడా అవార్డులతో సత్కరించాయి. ఇప్పుడు మరో గొప్ప గౌరవాన్ని అందుకోనున్నాడు సచిన్. శనివారం (ఫిబ్రవరి 1న) అంటే రేపు జరిగే బీసీసీఐ వార్షిక అవార్డు వేడుకలో క్రికెట్ దేవుడు సచిన్ టెండూల్కర్‌ను లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డుతో సత్కరించనున్నట్లు సమాచారం. ముంబైలోని ప్రధాన కార్యాలయంలో జరగనున్న ఈ అవార్డు వేడుకలో బీసీసీఐ సచిన్ టెండూల్కర్‌ను లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డుతో సత్కరించనుంది. గతేడాది జరిగిన వార్షిక అవార్డు వేడుకలో రవిశాస్త్రి, మాజీ వెటరన్ వికెట్ కీపర్ ఫరూక్ ఇంజనీర్ కల్నల్ %జఖ% నాయుడు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును అందుకున్నారు. సచిన్ భారత్ తరపున రికార్డు స్థాయిలో 200 టెస్టులు, 463 %వాణ×%లు ఆడాడు. అంటే మొత్తం 664 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడాడు. ఈ కాలంలో టెస్టుల్లో 15921 పరుగులు, వన్డేల్లో 18426 పరుగులు చేశాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో 100 సెంచరీల రికార్డు కూడా సచిన్ పేరిట ఉంది. ఈక్రమంలోనే బీసీసీఐ సచిన్ ను కల్నల్ %జఖ% నాయుడు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు తో సత్కరించేందుకు సిద్ధమైంది. సికే నాయుడు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు విషయానికి వస్తే.. సచిన్ కంటే ముందు భారత క్రికెట్‌లోని కొందరు మాత్రమే ఈ గౌరవాన్ని అందుకున్నారు. చివరిసారి అంటే 2023లో టీమిండియా మాజీ కోచ్ రవిశాస్త్రికి ఈ అవార్డు లభించింది. అతని కంటే ముందు లాలా అమర్‌నాథ్, సయ్యద్ ముస్తాక్ అలీ, విజయ్ హజారే, కెఎన్ ప్రభు, హేము అధికారి, సుభాష్ గుప్తే, మన్సూర్ అలీ ఖాన్ పటౌడీ కూడా ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును అందుకున్నారు. వీరితో పాటు సునీల్ గవాస్కర్, బిబి నింబాల్కర్, చందు బోర్డే, బిషన్ సింగ్ బేడి, ఎ వెంకటరాఘవన్, ఇఎఎస్ ప్రసన్న, బిఎస్ చంద్రశేఖర్, మొహిందర్ అమర్‌నాథ్, సలీం దురానీ, అజిత్ వాడేకర్, కపిల్ దేవ్, దిలీప్ వెంగ్‌సర్కర్, సయ్యద్ కిర్మాణి, పద్మాకర్ గోయల్, రాజిందర్ గోయల్ కె. ఫరూక్ ఇంజనీర్‌కు సికె నాయుడు అవార్డు లభించింది.

## శివమ్ దూబే, హార్దిక్ పాండ్యా విధ్వంసకర బ్యాటింగ్

### 182 పరుగులు చేసిన టీమిండియా

ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న నాలుగో మ్యాచ్‌లో టీమిండియా 182 పరుగుల పోరాడే లక్ష్యాన్ని నమోదు చేసింది. శివమ్ దూబే(34 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్స్‌లతో 53),



హార్దిక్ పాండ్యా(30 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్స్‌లతో) విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగాడు. దాంతో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 181 పరుగులు చేసింది. రింకూ సింగ్(26 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 30), అభిషేక్ శర్మ(19 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 29)పర్వాలేదనిపించారు. 79 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడ్డ జట్టును 87 పరుగుల భాగస్వామ్యంతో హార్దిక్, శివమ్ దూబే ఆదుకున్నారు. ఇంగ్లండ్ బౌలర్లలో సకీబ్ మహమూద్(3/35) మూడు వికెట్లు తీయగా.. జేమీ ఓవర్టన్(2/32) రెండు వికెట్లు పడగొట్టారు. బ్రైడన్ కార్స్, ఆదిల్ రషీద్ తలో వికెట్ తీసారు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియాకు రెండో ఓవర్‌లోనే బిగ్ షాక్ తగిలింది. ఇంగ్లండ్ నయా పేసర్ సకీబ్ మహమూద్ ఒకే ఓవర్‌లో మూడు వికెట్లు తీసి కోలుకోలేని దెబ్బతీసాడు. వరుసగా సంజూ శాంసన్(1), తిలక్ వర్మ(0)లను పెవిలియన్ చేర్చిన మహమూద్.. ఆఖరి బంతికి సూర్యకుమార్ యాదవ్(0)ను క్యాచ్ ఔట్ చేశాడు. దాంతో భారత్ 12 పరుగులకే 3 వికెట్లు కోల్పోయింది. మరోసారి షార్ట్ పిచ్ బాల్‌ను పుల్ షాట్ ఆడబోయి సంజూ శాంసన్ వికెట్ పారేసుకున్నాడు. తిలక్ వర్మ, సూర్య అనవసర షాట్లతో క్యాచ్ ఔటయ్యారు. ఈ పరిస్థితుల్లో క్రీజులోకి వచ్చిన రింకూ సింగ్, అభిషేక్ శర్మ జట్టును నిలబెట్టే ప్రయత్నం చేశారు. ఆడపా దడపా బౌండరీలు బాదడంతో పవర్ ప్లేలో టీమిండియా 47 పరుగులు చేసింది. క్రీజులో సెట్ అయిన ఈ జోడీని ఆదిల్ రషీద్ విడదీసాడు. అభిషేక్ శర్మను క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. దాంతో 4వ వికెట్‌కు నమోదైన 45 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. క్రీజులోకి శివమ్ దూబే రాగా.. రింకూ సింగ్ ఆచితూచి ఆడాడు. అయితే రింకూ సింగ్‌ను బ్రైడన్ కార్స్ పెవిలియన్ చేర్చాడు. దాంతో 79 పరుగులకే భారత్ 5 వికెట్లు కోల్పోయింది. బ్యాటింగ్‌కు వచ్చిన హార్దిక్ పాండ్యా వరుస బౌండరీలతో దూకుడుగా ఆడాడు. శివమ్ దూబే కూడా భారీ సిక్సర్లతో విరుచుకుపడటంతో స్కోర్ బోర్డు పరుగెత్తింది. ఇద్దరూ పోటాపడి బౌండరీలు బాదారు. జేమీ ఓవర్టన్ వేసిన 18వ ఓవర్‌లో భారీ సిక్స్ బాదిన హార్దిక్ పాండ్యా 27 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ధాటిగా ఆడే క్రమంలో అదే ఓవర్‌లో వెనుదిరిగాడు. దాంతో 6వ వికెట్‌కు నమోదైన 87 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. ఆ మరుసటి ఓవర్‌లో వరుసగా రెండు బౌండరీలు బాదిన శివమ్ దూబే..31 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. భారీ షాట్ ఆడే క్రమంలో అక్షర్ పటేల్(2) ఔటవ్వగా.. అర్ష్‌దీప్ సింగ్ రనౌటయ్యాడు. క్విక్ డబుల్ తీసే ప్రయత్నంలో శివమ్ దూబే కూడా రనౌటవ్వడంతో టీమిండియా 181 పరుగులకే పరిమితమైంది. ఆఖరి ఓవర్‌లో 3 పరుగులు మాత్రమే వచ్చాయి. కాగా నాలుగో మ్యాచ్‌లో టీమిండియా మూడు మార్పులతో బరిలోకి దిగుతోంది. స్టార్ పేసర్ మహమ్మద్ షమీతో పాటు వాషింగ్టన్ సుందర్, ధ్రువ్ జురెల్ తుది జట్టులో చోటు కోల్పోయారు. వీరి స్థానాల్లో అర్ష్‌దీప్ సింగ్, రింకూ సింగ్, శివమ్ దూబే బరిలోకి దిగుతున్నారని టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ అన్నాడు. పిచ్ కండిషన్స్, టీమ్ కాంబినేషన్‌లో భాగంగానే ఈ మార్పులు చేశామని స్పష్టం చేశాడు.ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఇంగ్లండ్.. బౌలింగ్ ఎంచుకుంది. తేమ ప్రభావం ఉంటుందనే ఈ నిర్ణయం తీసుకున్నానని ఇంగ్లండ్ కెప్టెన్ జోస్ బట్లర్ తెలిపాడు. 'మేం ముందుగా బౌలింగ్ చేయాలనుకుంటున్నాం. ఇప్పటికే ఈ సిరీస్‌లో మంచి వాతావరణం నెలకొంది. సిరీస్ రసవత్తరంగా సాగుతోంది. గత మ్యాచ్ ప్రదర్శన పట్ల సంతోషంగా ఉన్నాం. మా తప్పిదాలను మేం సరిచేసుకున్నాం. ఆ మ్యాచ్ గెలవడం ఎంతో ఆనందాన్ని ఇచ్చింది. డ్యూ వచ్చే అవకాశం ఉంది కాబట్టి ఈ వికెట్‌పై ఎంతో స్కోర్ డిఫెండ్ చేయవచ్చని చెప్పలేం. తేమ వస్తుందా? రాదా? అనేదానిపై కూడా క్లారిటీ లేదు. రెండు మార్పులతో బరిలోకి దిగుతున్నాం. మార్క్ వుడ్ స్థానంలో మహమూద్, స్మిత్ ప్లేస్‌లో బెతెల్ తుది జట్టులోకి వచ్చాడు.'అని బట్లర్ తెలిపాడు. మరోవైపు ముందుగా బ్యాటింగ్ చేసే సవాల్‌ను స్వీకరిస్తున్నానని సూర్యకుమార్ యాదవ్ తెలిపాడు. 'మా బేసిక్స్ కట్టుబడి ఆడుతాం. గత మ్యాచ్‌లో మేం ఓటమిపాలయ్యాం. ఈ మ్యాచ్‌లో మా ఆట తీరుతో ప్రేక్షకులను అలరిస్తామనుకుంటున్నాం. పిచ్ కాస్త పొడిగా ఉంది. స్కోర్ బోర్డుపై భారీ లక్ష్యం నమోదు చేస్తేనే డిఫెండ్ చేసుకోవడానికి ఆస్కారం ఉంటుంది. మూడు మార్పులతో బరిలోకి దిగుతున్నాం. మహమ్మద్ షమీ స్థానంలో అర్ష్‌దీప్ సింగ్ జట్టులోకి వచ్చాడు. వెన్ను నొప్పి నుంచి కోలుకోవడంతో రింకూ సింగ్ బరిలోకి దిగుతున్నాడు. జురెల్ బెంచ్‌కే పరిమితమవుతాడు. సుందర్ స్థానంలో శివమ్ దూబే ఆడుతున్నాడు.'అని సూర్యకుమార్ యాదవ్ చెప్పుకొచ్చాడు. ఈ సిరీస్‌లో తొలి రెండు మ్యాచ్‌లను టీమిండియా గెలవగా.. మూడో మ్యాచ్‌లో ఇంగ్లండ్ విజయం సాధించింది. దాంతో ఇరు జట్లకు ఈ మ్యాచ్ కీలకంగా మారింది.

తుది జట్లు:

భారత్: సంజూ శాంసన్(కీపర్), అభిషేక్ శర్మ, సూర్యకుమార్ యాదవ్(కెప్టెన్), తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, రింకూ సింగ్, అక్షర్ పటేల్, అర్ష్‌దీప్ సింగ్, రవి బిష్ణోయ్, వరుణ్ చక్రవర్తీ.

ఇంగ్లండ్: ఫిలిప్ సాల్ట్(కీపర్),చ బెన్ డక్కెట్, జోస్ బట్లర్(కెప్టెన్), హ్యారీ బ్రూక్, లియామ్ లివింగ్ స్టోన్, జాకోబ్ బెతెల్, జామీ ఓవర్టన్, బ్రైడన్ కార్స్, జోఫ్రా ఆర్చర్, ఆదిల్ రషీద్, సకీబ్ మహమూద్.



## భారీ ఆధిక్యం దిశగా ఢిల్లీ


**కెప్టెన్ ఆయుష్ బదోని కీలక ఇన్నింగ్స్**

**దారుణంగా విఫలమైన విరాట్ కోహ్లీ**

ప్రతిష్ఠాత్మక రంజీ ట్రోఫీ 2024-25లో భాగంగా రైల్వేస్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో ఢిల్లీ భారీ ఆధిక్యం దిశగా సాగుతోంది. రెండో రోజు ఆట ముగిసే సమయానికి 96 ఓవర్లలో 7 వికెట్లకు 334 పరుగులు చేసింది. ఈ మ్యాచ్‌తో దేశవాళీ క్రికెట్‌లోకి రీఎంట్రీ ఇచ్చిన టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ(15 బంతుల్లో 6) దారుణంగా విఫలమైనా.. కెప్టెన్ ఆయుష్ బదోని(77 బంతుల్లో 12 ఫోర్లు, 3 సిక్స్‌లతో 99) జట్టును ఆదుకున్నాడు. తృటిలో శతకాన్ని చేజార్చుకున్నా.. టీ20 తరహా బ్యాటింగ్‌తో ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడ్డాడు. అతనికి తోడుగా సుమిత్ మథుర్(189 బంతుల్లో 7 ఫోర్లతో 78 బ్యాటింగ్) రాణించాడు. లోయరార్డర్ బ్యాటర్ ప్రణవ్ రాజ్‌వంశీ(90 బంతుల్లో 7 ఫోర్లతో 39) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. సుమిత్ మథుర్‌తో పాటు సిద్ధాంత్ శర్మ(15 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు. ప్రస్తుతం ఢిల్లీ ఆధిక్యం 93 పరుగులకు చేరింది. సౌరాష్ట్ర బౌలర్లలో హిమాన్ష్ సంగ్వాన్, కునాల్ యాదవ్ రెండేసి వికెట్లు తీయగా.. రాహుల్ శర్మ, అయాన్ చౌదరి, కర్ణ్ శర్మ తలో వికెట్ తీసారు. అందుబాటులో ఉన్న టీమిండియా ఆటగాళ్లంతా తప్పనిసరిగా దేశవాళీ క్రికెట్ ఆడాలని బీసీసీఐ అల్టిమేటం జారీ చేయడంతో 12 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత విరాట్ కోహ్లీ రంజీ ట్రోఫీ బరిలోకి దిగాడు. కానీ స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేకపోయాడు. 15 బంతుల్లో 6 పరుగులే చేసి వెనుదిరిగాడు. హిమాన్షు సంగ్వాన్ వేసిన అద్భుతమైన ఇన్‌స్వింగర్‌ను కోహ్లీ కవర్ డ్రైవ్ ఆడే ప్రయత్నం చేశాడు. కానీ బంతిని అంచనా వేయడంలో విఫలమై మూల్యం చెల్లించుకున్నాడు. బ్యాట్‌ను మిస్సైన బంతి.. ప్యాడ్ గ్యాప్ నుంచి దూసుకెళ్లి ఆఫ్ సైడ్ వికెట్‌ను లేపేసింది. ఈ డెలివరీకి కోహ్లీ బిత్తరపోయాడు. నిరాశగా పెవిలియన్ చేరాడు. కోహ్లీ కోసం స్టేడియానికి పోటెత్తిన అభిమానులు.. అతని వైఫల్యంతో తీవ్ర నిరాశకు గురయ్యారు. కోహ్లీ విఫలమైనా.. కెప్టెన్ ఆయుష్ బదోనీ, సుమిత్ అసాధారణ బ్యాటింగ్ ప్రదర్శనతో జట్టును ఆదుకున్నారు. ఈ ఇద్దరూ ఐదో వికెట్‌కు 133 పరుగులు జోడించారు. ఈ భాగస్వామ్యం ఢిల్లీకి ఆధిక్యాన్ని అందించింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన రైల్వేస్ 241 పరుగులకు ఆలౌటైంది. ఉపేంద్ర యాదవ్(177 బంతుల్లో 10 ఫోర్లతో 95) శతకం చేజార్చుకోగా.. కర్ణ్ శర్మ(105 బంతుల్లో 7 ఫోర్లు, సిక్స్‌తో 50) హాఫ్ సెంచరీతో రాణించాడు. ఢిల్లీ బౌలర్లలో నవ్‌దీప్ సైనీ, సుమిత్ మూడేసి వికెట్లు తీయగా.. సిద్ధాంత్, మనీ గ్రేవల్ రెండేసి వికెట్లు పడగొట్టారు.

## విరాట్ కంటే స్మిత్ గొప్ప ఆటగాడు

### ఆస్ట్రేలియా దిగ్గజ కెప్టెన్ రికీ పాంటింగ్



కరెంట్ జనరేషన్లో ఫ్యాబ్ 4గా పేరుపడిన విరాట్ కోహ్లీ, కేన్ విలియమ్సన్, జో రూట్, స్టీవ్ స్మిత్ లలో ఎవరు గొప్పవారో చెప్పమంటే మొగ్గు కచ్చితంగా కోహ్లీ వైపే ఉంటుంది. ఫార్మాట్లకు అతీతంగా పరుగులు చేయడమే కాకుండా, ఛేదనలో చేజ్ మాస్టర్ అని బిరుదులు కూడా అదుకున్నాడు. ప్రజెంట్ జనరేషన్లో 81 అంతర్జాతీయ సెంచరీలు చేశాడు. తనకు దరిదాపుల్లో ఎవరూ కూడా లేరు. అయితే గత కొంతకాలంగా కోహ్లీ విఫలమవుతుండటంతో ఫ్యాబ్ 4లో అతని స్థాయిని తగ్గించేలా వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. తాజాగా ఆస్ట్రేలియా దిగ్గజ కెప్టెన్ రికీ పాంటింగ్.. కాస్త వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. ఈ నలుగురిలో స్టీవ్ స్మితే గొప్ప ఆటగాడని తేల్చి పారేశాడు. శ్రీలంకతో జరుగుతున్న తొలిటెస్టులో అజేయ శతకాన్ని స్మిత్ చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో టెస్టుల్లో పది వేల పరుగుల మార్కును కూడా చేరుకున్నాడు. దీంతో స్మిత్ గొప్పతనాన్ని పాంటింగ్ వర్ణిస్తున్నాడు. ఇక ఫ్యాబ్ ఫోర్లో లోని ముగ్గురితో పోల్చుకుంటే స్టీవ్ స్మిత్ అన్ని మైదానల్లో రాణించిన చరిత్ర ఉందని పాంటింగ్ గుర్తు చేశాడు. 53కిపైగా యావరేజీతో విదేశాల్లో సత్తా చాటాడని, ఈ నెంబర్లతోనే అతనేంటో తెలుస్తోందని ఎలివేషన్లు ఇస్తున్నాడు. స్మిత్ కెరీర్లో 57 ఓవర్సీస్ టెస్టులాడి 53కిపైగా సగటుతో 5084 పరగులు చేశాడు. ఇందులో 17 సెంచరీలు, 33 ఫిఫ్టీలు ఉన్నాయి. అందులో అత్యధిక స్కోరు 215 కావడం విశేషం. ఈ గణాంకాలతో అతని జనరేషన్లో గొప్ప బ్యాటర్ గా అభివర్ణించవచ్చని పాంటింగ్ పేర్కొంటున్నాడు. ఇది ఎవరూ కాదనలేని సత్యమని పేర్కొన్నాడు. ఫ్యాబ్ ఫోర్ లో ఎవరు గొప్ప అని అడిగితే, ఆయా దేశాల వారు ఆయా దేశాల క్రికెటర్లకే ఓటు వేస్తారని, అయితే ఆటతీరును చూస్తేనే ఈ విషయంతో స్పష్టత వస్తుందని తెలిపాడు. సొంతగడ్డపై పరుగులు ఎవరైనా సాధిస్తారని, విదేశాల్లోనే నిలకడగా రాణిస్తే గొప్పని వ్యాఖ్యనించాడు. గతంలో ఫ్యాబ్ 4 గురించి తొలిసారి వర్ణించినప్పుడు విరాట్ కోహ్లీ జోరు మీద ఉండేవాడని, జో రూట్ కాస్త దిగువన ఉండేవాడని, కానీ గత నాలుగేళ్లుగా రూట్ సత్తా చాటుతున్నాడని పాంటింగ్ పేర్కొన్నాడు. గత నాలుగేళ్లలోనే తను 19 సెంచరీలు చేసిన విషయాన్ని గుర్తు చేశాడు. ఇక టెస్టుల్లో 12వేలకు పరుగులు చేసి ఎవరికీ అందనంత ఎత్తులో ఉన్నాడు. స్మిత్ తాజాగా 10వేల పరుగుల మార్కును చేరితే, కోహ్లీ, విలియమ్సన్ ఇంకా 9వేల మార్కు దగ్గరే ఉన్నాడు. మరోవైపు పదివేల పరగుల మార్కును చేరుకోవడంతోపాటు అజేయ సెంచరీని చేసి గాలే టెస్టును స్మిత్ మరింత మధురంగా మలుచుకున్నాడు. ఈ మ్యాచ్ కు తనే కెప్టెన్ కావడం విశేషం. ఇక పదివేల పరుగుల మార్కును చేరిన 15వ బ్యాటర్ గాను నిలిచాడు. ఈ జాబితాలో ఇండియా నుంచి ముగ్గురు, ఆస్ట్రేలియా నుంచి నలుగురు, ఇంగ్లాండ్ నుంచి ఇద్దరు, పాకిస్థాన్ నుంచి ఒక్కరు, శ్రీలంక నుంచి ఇద్దరు, సౌతాఫ్రికా నుంచి ఒక్కరు, వెస్టిండీస్ నుంచి ఇద్దరు ఉన్నారు. ఇక కెరీర్లో 205వ ఇన్నింగ్స్ లోనే స్మిత్ పది వేల పరుగుల మార్కును చేరి, అత్యంత వేగంగా ఈ ఘనత సాధించిన బ్రియాన్ లారా, సచిన్ టెండూల్కర్, కుమార సంగక్కర, పాంటింగ్ తర్వాత నిలిచాడు.

## టీ20 ప్రపంచ కప్ ఫైనల్‌కు టీమిండియా

**ఇంగ్లండ్ తొమ్మిది వికెట్ల తేడాతో చిత్తుగా ఓటమి**

అమ్మాయిలు అదరగొట్టారు. మలేషియా వేదికగా జరుగుతోన్నఐసీసీ అండర్ -19 మహిళల టీ20 ప్రపంచకప్ లో భారత జట్టు ఫైనల్ కు దూసుకెళ్లింది. శుక్రవారం (జనవరి 31) ఇంగ్లండ్ తో జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌లో టీమిండియా తొమ్మిది వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. కాగా ఐసీసీ అండర్-19 మహిళల టీ20 ప్రపంచకప్‌లో టీమిండియా ఇప్పటి వరకు ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా



ఫైనల్స్‌లోకి ప్రవేశించింది. ఇక ఆదివారం (ఫిబ్రవరి 02) జరిగే ఫైనల్ మ్యాచ్ లో భారత జట్టు దక్షిణాఫ్రికాతో అమీ తుమీ తేల్చుకోనుంది. ఇక సెమీ ఫైనల్ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ జట్టు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. అయితే ఈ నిర్ణయం విఫలమైందనే చెప్పాలి. ఎందుకంటే ఇంగ్లండ్‌ను భారత్ 113 పరుగులకే పరిమితం చేసింది. దేవినా పెర్రిన్, కెప్టెన్ అబి నార్గ్రోవ్ మినహా మరే ఇంగ్లండ్ బ్యాటర్లు రాణించలేకపోయారు. టీమిండియా బౌలర్లు ఆద్యంతం కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో ఇంగ్లండ్ 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 113 పరుగులు మాత్రమే చేసింది . సెమీ ఫైనల్‌లో పరుణికా సిసోడియా తన సత్తా చాటింది. ఇంగ్లండ్ బ్యాటర్లకు ముకుతాడు వేయడంలో ఆమె కీలక పాత్ర పోషించింది. ఈ మ్యాచ్ లో 4 ఓవర్లలో 21 పరుగులు ఇచ్చి 3 వికెట్లను తీసింది పరుణికా. ఆ తర్వాత ఈ టోర్నీలో అద్భుత ప్రదర్శన చేస్తోన్న వైష్ణవి శర్మ కూడా ఇంగ్లండ్ వెన్ను విరిచింది. 4 ఓవర్లలో 23 పరుగులిచ్చి 3 వికెట్లు పడగొట్టింది. ఆయుషి శుక్లా 2 వికెట్లు పడగొట్టింది. ఇక 114 పరుగుల లక్ష్యాన్ని భారత్ ఒక వికెట్ కోల్పోయి ఛేదించింది. తెలుగమ్మాయి గొంగడి త్రిష 29 బంతుల్లో 5 ఫోర్ల సాయంతో 35 పరుగులు చేసి ఔటైంది. గొంగడి కమలినితో కలిసి 60 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. మరోవైపు బ్యాటింగ్‌లో జి కమలిని రాణించింది. ఆమె 50 బంతుల్లో 8 ఫోర్ల సాయంతో అజేయంగా 56 పరుగులు చేసింది ఆ తర్వాత మిగిలిన పనిని కమలిని, సానికా షెల్కే విజయం సాధించారు. మొత్తానికి భారత్ 15 ఓవర్లలో 1 వికెట్ కోల్పోయి భారత్ టార్గెట్ ను అందుకుంది. తద్వారా భారత్ వరుసగా రెండోసారి ఫైనల్‌కు చేరింది. ఫైనల్‌లో భారత్ దక్షిణాఫ్రికాతో తలపడనుంది.

## భారీ అంచనాలను పెంచుతున్న

# వీడి-12

లైగర్ లాంటి భారీ డిజాస్టర్ తర్వాత ఫ్యామిలీ స్టార్‌తో ప్రేక్షకుల ముందుకొచ్చాడు విజయ్ దేవరకొండ. ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద ఢీలా పడిపోయింది. ఇక ఎలాగైనా మంచి హిట్టు కొట్టాలన్న కసితో ఉన్న విజయ్ దేవరకొండ వరుస సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే.




వీటిలో ఒకటి వీడీ12. జెర్సీ ఫేం గౌతమ్ తిన్ననూరి డైరెక్ట్ చేస్తున్నాడు. మిస్టర్ బచ్చన్ ఫేం భాగ్య శ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమా అప్‌డేట్ కోసం ఎదురుచూస్తున్న అభిమానులకు నిర్మాత సూర్య దేవర నాగవంశీ అదిరిపోయే అప్‌డేట్ అందించాడు. మీ అందరి నిందల తర్వాత నేను గౌతమ్‌ను చాలా హింస పెట్టాక.. ఫైనల్‌గా టైటిల్‌ను లాక్ చేశాం. వీడీ 12 టైటిల్ త్వరలోనే వెల్లడిస్తామని నాగవంశీ ట్వీట్ చేశాడు. ఈ నేపథ్యంలో ఇంతకీ ఆ టైటిల్ ఏమై ఉంటుందా అని తెగ చర్చించుకుంటున్నారు సినీ జనాలు. ఈ సినిమాను మే 30న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నారని వార్తలు వస్తుండగా.. మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. ఈ మూవీ టీజర్‌ను ఫిబ్రవరి 7న విడుదల చేయనున్నట్టు సమాచారం. ఈ మూవీని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్-శ్రీకర స్టూడియోస్ బ్యానర్ సంయుక్తంగా తెరకెక్కిస్తుండగా.. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు. ఈ చిత్రంలో విజయ్ దేవరకొండ తొలిసారి ఖాకీ డ్రెస్ వేసుకోబోతున్నాడు. విజయ్ దేవరకొండ ఇందులో పవర్ ఫుల్ పోలీస్ అధికారి పాత్రలో కనిపించనున్నాడని సమాచారం.

## ప్రభాస్ వంటకాలకు ఆ హీరోయిన్ ఫిదా

గ్లోబల్ స్టార్ యాక్టర్ ప్రభాస్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి హను రాఘవపూడి డైరెక్ట్ చేస్తున్న ఫౌజీ. ఈ చిత్రంలో ఇమాన్వీ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. కాగా ప్రభాస్ ఇంటి నుంచి పసందైన రుచులతో కూడిన భోజనం సెట్స్‌కు వస్తుంటుందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ప్రభాస్ తన ఆతిథ్యంతో



ఊపిరాడకుండా చేస్తాడని ఇప్పటికే పలువురు సెలబ్రిటీలు చాలా సందర్భాల్లో కూడా చెప్పారు. కాగా ఇప్పుడు ప్రభాస్ ఇంటి విందుకు ఫిదా అయిపోయిన వారి జాబితాలో ఫౌజీ హీరోయిన్ కూడా చేరిపోయింది. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ రామోజీ ఫిలిం సిటీలో కొనసాగుతోంది. సెట్స్‌లో బ్రేక్ టైంలో ప్రభాస్ కిచెన్‌లో వండిన హోం ఫుడ్‌ను ఆరగించింది ఇమాన్వీ. ఈ విషయాన్ని తెలియజేస్తూ ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో గ్లింప్స్ షేర్ చేసింది. రుచికరమైన యమ్మీ యమ్మీ భోజనం రుచి చూపించిన ప్రభాస్‌కు ధన్యవాదాలు అంటూ క్యాప్షన్ ఇచ్చింది. సీతారామం, రాధేశ్యామ్ లైన్‌లో వింటేజ్ బ్యాక్‌డ్రాప్‌లో ఫౌజీ సాగనుందట. ప్రభాస్ ప్రస్తుతం ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో సలార్ 2, సందీప్ రెడ్డి వంగా డైరెక్షన్‌లో స్పిరిట్, మారుతి డైరెక్షన్‌లో రాజాసాబ్ సినిమాలు చేస్తున్నాడు.

## రామ్ గోపాల్ వర్మ 'శారీ' చిత్రం నుండి సెకండ్ లిరికల్ వీడియో సాంగ్ 'ఎగిరే గువ్వలాగా...' రిలీజ్



విలక్షణ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ లేటెస్ట్ మూవీ 'శారీ' లాగ్ లైన్: 'టూ మచ్ లవ్ కెన్ బి స్కేరీ'. గిరి కృష్ణకమల్ దర్శకత్వంలో,ఆర్జీవి-ఆర్వి ప్రొడక్షన్స్ %ూూ% బ్యానర్ పై ప్రముఖ వ్యాపారవేత్త రవి శంకర్ వర్మ నిర్మిస్తున్నారు. పాన్ ఇండియా మూవీగా తెలుగు, హిందీ, తమిళ, మరియు మళయాళ భాషల్లో ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నారు. సత్య యాదు, ఆరాధ్య దేవి హీరో హీరోయిన్లుగా పలు నిజజీవిత సంఘటనల ఆధారాలతో సైకలాజికల్ థ్రిల్లర్ గా 'శారీ' మూవీ రూపొందుతోంది. ఈ రోజు %=+ఎ% డెన్ లో 'శారీ' చిత్రానికి సంబందించిన సెకండ్ లిరికల్ వీడియో సాంగ్ 'ఎగిరే గువ్వలాగా...' విడుదల చేసారు.

'ఆర్జీవీ డెన్ మ్యూజిక్' ద్వార సెకండ్ లిరికల్ సాంగ్ 'ఎగిరే గువ్వలాగా...' రిలీజ్ చేసామని రామ్ గోపాల్ వర్మ తెలిపారు. ఈ పాట రాకేష్ పనికెళ్ళ ట్యూన్ చేసి లిరిక్ కూడా అతనే ఇచ్చాడని, పాటలో సాహిత్యం ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని, ఈ పాటను సింగర్ సాయి చరణ్ పాడారని ఆయన తెలిపారు.నిర్మాత రవి శంకర్ వర్మ మాట్లాడుతూ "మా 'శారీ' చిత్రంలోని తొలి లిరికల్ సాంగ్ ఇటీవల విడుదల చేసిన 'ఐ వాంట్ లవ్' కి విశేష స్పందన లభించింది. ఈ రోజు సెకండ్ లిరికల్ సాంగ్ 'ఎగిరే గువ్వలాగా...' రిలీజ్ చేసాము. ఇంకా హిందీ, తమిళ, మరియు మళయాళ భాషల్లో కూడా ఈ రోజే ఈ సెకండ్ లిరికల్ సాంగ్ విడుదల చేసాము. ప్రస్తుతం సెన్సార్ కార్యక్రమాలు జరుగుతున్నాయ్, కొన్ని అనివార్య కారణాల వలన విడుదల ఆలస్యం అయింది త్వరలోనే విడుదల తేది ప్రకటిస్తాము" అన్నారు.


## ప్రియాంక చోప్రాకు టాప్ రెమ్యునరేషన్



బాలీవుడ్ భామ ప్రియాంకా చోప్రా పాపులర్ అమెరికన్ సింగర్ నిక్ జోనస్‌ను పెళ్లి చేసుకున్న తర్వాత హాలీవుడ్‌కు పరిమితమైపోయిందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. లాంగ్ గ్యాప్ తర్వాత ఈ భామ ఆర్ఆర్ఆర్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి, మహేశ్ బాబు కాంబోలో వస్తోన్న గ్లోబల్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్ ఎస్ఎస్ఎంబీ 29తో ఇండియన్ సిల్వర్ స్క్రీన్‌పైకి గ్రాండ్ రీఎంట్రీకి రెడీ అయిందని తెలిసిందే. ఆఫ్రికన్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్‌గా రానున్న ఈ చిత్రాన్ని దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీ చిత్రీకరణ కొనసాగుతున్నట్టు ఫిలింనగర్ సర్కిల్‌లో ఇప్పటికే వార్తలు రౌండప్ చేస్తున్నాయి. ఇదిప్రియాంకా చోప్రా తెలుగులో ఫుల్ లెంగ్త్ రోల్‌లో నటిస్తోన్న తొలి సినిమా అని తెలిసిందే. ఈ సినిమాకు తీసుకుంటున్న రెమ్యునరేషన్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. తాజా కథనాల ప్రకారం జక్కన్న ప్రాజెక్ట్ కోసం ప్రియాంకా చోప్రా ఏకంగా రూ.30 కోట్లు తీసుకుంటుందట. ఇదే నిజమైతే రీఎంట్రీ తర్వాత ప్రియాంకా చోప్రా తీసుకుంటున్న భారీ మొత్తం అవుతుందంటున్నారు సినీ జనాలు. మరి దీనిపై ఏదైనా అధికారిక ప్రకటన వస్తుందేమో చూడాలి. 2002లో తొలిసారి తమిళ సినిమాతో ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన ప్రియాంకా చోప్రా ఆ తర్వాత తన ఫోకస్ అంతా బాలీవుడ్‌పైనే పెట్టింది. రాంచరణ్ నటించిన తుఫాన్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు కూడా హాయ్ చెప్పింది.

## సుష్మాస్వరాజ్ కూతురిని కలిసిన తండేల్ టీం

టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగచైతన్య నటిస్తోన్న తాజా చిత్రం తండేల్. చందూమొండేటి డైరెక్షన్‌లో రొమాంటిక్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రంలో సాయిపల్లవి హీరోయిన్‌గా నటిస్తోంది. 2018లో గుజరాత్ జరిగిన వాస్తవ ఘటనల ఆధారంగా వస్తోన్న ఈ మూవీని గీతాఆర్ట్స్‌పై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసు నిర్మిస్తున్నారు. ఈ మూవీ ఫిబ్రవరి 7న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుందని తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇప్పటికే ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది టీం. తాజాగా బన్నీవాసు అండ్ తండేల్ టీం దివంగత మాజీ కేంద్రమంత్రి సుష్మాస్వరాజ్ కూతురు బన్సూరి స్వరాజ్‌ను కలిసింది. ఇంతకీ వీరంతా ఎందుకు కలిశారో తెలుసా..? 2017-2018 కాలంలో పాకిస్థానీ జైళ్లలో చిక్కుకుపోయిన మత్స్యకారులను వెనక్కి తీసుకురావడంలో మాజీ కేంద్రమంత్రి సుష్మాస్వరాజ్ కీలక పాత్ర పోషించారని తెలిసిందే. సుష్మా స్వరాజ్ చిరస్మరణీయ సేవలను గుర్తు చేసుకుంటూ తండేల్ టైటిల్ కార్డ్స్‌లో ఆమె పేరును షేర్ చేసేందుకు అనుమతిచ్చిన బన్సూరి స్వరాజ్‌కు ధన్యవాదాలు తెలియజేసింది. ఈ మూవీకి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. తండేల్ నాగచైతన్య-చందూ మొండేటి కాంబోలో రాబోతున్న మూడో సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి.





## కలెక్టర్ కాబోయి యాక్టర్ అయింది

డాక్టర్ కాబోయి..యాక్టర్ అయ్యాను అనే సామేత చాలాకాలం నుంచి మనం వింటూనే ఉన్నాం. కానీ ఓ హీరోయిన్ కలెక్టర్ కాబోయి హీరోయిన్‌గా మారింది. ఆ హీరోయిన్ మరెవ్వరో కాదు.. రాశి ఖన్నా.అవును ఇది నిజం. రాశి ఖన్నా కలెక్టర్ కాబోయి హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. ఆ వివరాల్లోకి వెళ్తే...రాశి ఖన్నా 1990 నవంబరు 30న న్యూఢిల్లీలో జన్మించారు.

రాశి ఖన్నా మొదటి నుంచి కూడా బ్రిలియంట్ స్టూడెంట్.స్కూల్లో , కాలేజీలో టాపర్. మధ్యతరగతి కుటుంబానికి చెందిన రాశి ఖన్నా,తొలుత ఉద్యోగం చేయలని భావించింది. అందుకే కలెక్టర్ చదవాలని కోరుకుంది. కొంతకాలం ట్రైనింగ్ తీసుకొని పరీక్షలు కూడా రాసింది. కానీ విఫలం అవ్వడంతో ఆ తర్వాత నటనపై ఆసక్తి పెంచుకొని సినీ రంగం వైపు అడుగులు వేసింది.రాశి ఖన్నా తెలుగు, తమిళం , హిందీ సినిమాలలో నటించారు.ఆమె తన అందం, నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. 'ఊహలు గుసగుసలాడే' సినిమాతో తెలుగు ఇండస్ట్రీకి పరిచియమైంది. మొదటి సినిమాతోనే మంచి మార్కులు కొట్టేసింది. 'జోరు','జిల్','బెంగాల్ టైగర్', 'శివం', 'సుప్రీం', 'హైపర్', 'జై లవ కుశ', , 'టచ్ చేసి చూడు', 'తొలిప్రేమ', 'శ్రీనివాస కళ్యాణం' తదితర సినిమాల్లో నటించారు.అందానికి అందం , టాలెంట్‌కు టాలెంట్ రాశి ఖన్నా సొంతం. కెరీర్ స్టార్ చేసి పుష్కరకాలం అయినప్పటికీ అమ్మడు కెరీర్‌లో పెద్దగా హిట్లు లేవనే చెప్పాలి. కారణాలు తెలియదు కానీ స్టార్ హీరోలతో నటించే అవకాశం రాశి ఖన్నాకు దక్కలేదనే చెప్పాలి. ఎన్టీఆర్ మినయిస్తే మిగిలిన హీరోలెవ్వరూ కూడా రాశి ఖన్నా వైపు కన్నెత్తి చూడలేదు. ఇక సెకండ్ గ్రేడ్ హీరోలతో రాశి ఖన్నా నటించిన సినిమాలన్నీ కూడా బాక్సాఫీస్ వద్ద బొల్తా కొట్టాయి. దీంతో బాలీవుడ్ బాట పట్టిన ఈ అమ్మడుకు అక్కడ కూడా నిరాశే ఎదురైంది. బాలీవుడ్‌లో బికినీ, లిప్‌లాక్ వంటి సన్నివేశాల్లో నటించినప్పటికీ పెద్దగా లాభం లేకపోయింది.రాశి ఖన్నా ప్రస్తుతం హిందీలో వెబ్ సిరీస్‌తో పాటు యోధ సినిమాలో యాక్ట్ చేస్తోంది. తెలుగులో పద్దతి కనిపించే రాశి ఖన్నా..బాలీవుడ్‌లో మాత్రం హాట్‌గా కనిపిస్తోంది. అక్కడి హీరోలతో లిప్‌లాక్‌లు ఇస్తూ రెచ్చిపోతుంది. ఇలా ఐఏఎస్ కావాల్సిన రాశి ఖన్నా హీరోయిన్‌గా మారింది.

## ప్రముఖ నిర్మాత మృతి

ప్రముఖ నిర్మాత మృతితో టాలీవుడ్‌లో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఆ నిర్మాత ఎవరంటే.. అల్లరి నరేష్‌తో 'మడత కాజా', 'సంఘర్షణ' వంటి చిత్రాలను నిర్మించిన నిర్మాత వేదరాజు టింబర్ (54) శుక్రవారం ఉదయం మృతిచెందారు. సినిమాలపై ఇష్టంతో ఓ వైపు కనస్ట్రక్షన్ రంగంలో బిజీగా ఉంటూనే మరోవైపు సినిమాలను నిర్మించిన నిర్మాత వేదరాజు టింబర్. త్వరలో మరో చిత్ర నిర్మాణానికి సన్నాహాలు జరుగుతున్న సమయంలోనే ఆయన అకాల మరణం ఇండస్ట్రీని విషాదంలోకి నెట్టివేసింది. గత కొంతకాలంగా ఊపిరితిత్తులకు సంబంధించిన అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఎఐజి హాస్పిటల్‌లో చికిత్స తీసుకుంటున్న వేదరాజు.. త్వరలోనే కోలుకుని క్షేమంగా తిరిగి వస్తారని ఆయన సన్నిహితులు, కుటుంబ సభ్యులు భావిస్తున్న తరుణంలో.. సడెన్‌గా ఇలా జరగటం వారందరిలో విషాదాన్ని నింపింది. ఆయనకు భార్య, కుమార్తె ఉ న్నారు. అంత్య క్రియలు శుక్రవారమే జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు. నిర్మాత వేదరాజు టింబర్ మృతికి టాలీవుడ్ ఇండస్ట్రీ నివాళులు అర్పిస్తూ.. కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేస్తున్నారు.



Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756